


www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

బుధవారం 13 మార్చి 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 06 సంచిక : 357 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## మరో రెండు వందే భారత్ రైళ్లు షురూ

**సికింద్రాబాద్-విశాఖపట్నం మధ్య పరుగు**
**రైల్వే అభివృద్ధి ఘనత ప్రధానిదే: కిషన్‌రెడ్డి**



• 2లో

# మోదీ, కేసీఆర్ మధ్య చీకటి ఒప్పందం





**మా సర్కారును కూల్చే కుట్ర.. కాంగ్రెస్ జోలికొస్తే కనుగుడ్లు పీకేస్తాం**
**ప్రభుత్వాన్ని కంచె వేసి కాపాడేది ఆడబిడ్డలే**
**పదేళ్లు ఏం చేశారని మోదీకి ఓటెయ్యాలి?**
**రాష్ట్రాన్ని తాగుబోతుల సంసారం చేసిన కేసీఆర్**
**ఓడినా సిగ్గు రాలేదు.. ఇంకా వంకర బుద్ధే**
**కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేస్తాం**
**ఆ బాధ్యత నాదే.. ప్రభుత్వానికి అండగా ఉండండి**
**స్వశక్తి మహిళా సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డి**

**హైదరాబాద్, మార్చి 12 (అక్షరం న్యూస్):**
ఆడబిడ్డలంతా కలిసి గెలిపించుకున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు ప్రధాని నరేంద్రమోదీ, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుట్ర పన్నుతున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. మోదీ, కేసీఆర్ చీకట్లో ఒప్పందం చేసుకున్నారని, అందుకే బీజేపీ ఎంపీ అభ్యర్థులను ప్రకటించిన చోట బీఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించలేదని అన్నారు. ఎవరికి వారు విడివిడిగా

మిగతా 2లో..

## ఆ మూడు అవినీతి, కుటుంబ పార్టీలను ఓడించండి



**హైదరాబాద్, మార్చి 12 (అక్షరం న్యూస్):**
కాంగ్రెస్ చేసిన స్కాంల లిస్ట్ పంపిస్తానని .. అవినీతి జరిగిందా లేదా రేవంత్ చెప్పాలని ప్రశ్నించారు కేంద్ర హోం మంత్రి అమిత్ షా . ఒక్క అవినీతి ఆరోపణ కూడా లేని దేశంలో ఏకైక ప్రధాని మంత్రి నరేంద్ర మోదీ అని అన్నారు. సీఎంగా చేసినప్పుడు కూడా మోడీ పై అవినీతి ఆరోపణలు లేవని అన్నారు. పేదరిక నిర్మూలన కోసం కాంగ్రెస్ ఏమి చేయలేదని.. 80 కోట్లకు పైగా ప్రజలకు ఉచితంగా రేషన్ ఇచ్చింది మోడీ సర్కారని అమిత్ షా పేర్కొన్నారు. కేంద్రంలో ఈసారి 400 సీట్లు రావాలి.. తెలంగాణ నుంచి 12కి పైగా స్థానాలు గెలిపించాలని తెలిపారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, మజ్లిస్ ఒకవైపు బీజేపీ ఒకవైపు అని అమిత్ షా చెప్పారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన భాజపా బూత్ స్థాయి అధ్యక్షుల విజయ సంకల్ప సమ్మేళనంలో ఆయన ప్రసంగిస్తూ కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు మజ్లిస్ గుప్పిట్లో ఉన్నాయన్నారు. ఆ రెండు పార్టీలతో నిజాం పాలన విముక్త తెలంగాణ సాధ్యం కాదని అన్నారు.

మిగతా 2లో..



## రాష్ట్రంలో పరిస్థితులు చూస్తుంటే దుఃఖం వస్తుంది

### కరీంనగర్ కదనభేరిలో కేసీఆర్ భావోద్వేగం

**కరీంనగర్, మార్చి 12 (అక్షరం న్యూస్):**
రాష్ట్రంలో ఇప్పుడు ఉన్న పరిస్థితులను చూస్తే దుఃఖం వస్తుందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ఉన్నప్పుడు ఒక్క ఎకరం పొలం అయినా ఎండిందా? ప్రశ్నించారు. కేసీఆర్ ఉన్నప్పుడు పచ్చటి పొలాలు ఉండే.. 24 గంటల కరెంటు ఉండే.. ఇంతమాయిల్లమే అవన్నీ ఎందుకు మాయమైనయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి రైతాంగంపై ప్రేమ ఉంటే రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితులు వచ్చేవా అని ప్రశ్నించారు. పార్లమెంటు ఎన్నికల శంఖారావంలో భాగంగా కరీంనగర్‌లో నిర్వహించిన కదనభేరిలో మాట్లాడిన కేసీఆర్.. కాంగ్రెస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు.



మిగతా 2లో..

## ఆర్టీసీ ఆస్తులు అమ్మే ప్రసక్తే లేదు

**డిప్యూటీ సిఎం భట్టి**
**ఎట్టి పరిస్థితుల్లో అయినా కాపాడుకుంటాం..**
**మహాలక్ష్మితో ఆర్టీసీ కళకళ**
**100 శాతం ఆక్యుపెన్సీతో ముందుకు**
**22 గ్రీన్ మెట్రో బస్సులు అందుబాటులోకి**
**ఉప ముఖ్యమంత్రి భట్టితో కలిసి బస్సులు ప్రారంభించిన మంత్రి పొన్నం**
**మహాలక్ష్మిలో తొలిసారి నాన్ ఏసీ ఎలక్ట్రిక్ బస్సులు**

• 2లో



## మహిళల భద్రత కోసం 'టీ-సేఫ్'

**ప్రత్యేక యాప్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్**
**100 లేదా 112 నంబర్‌కు కాల్ చేస్తే నిమిషాల్లో పోలీస్ వాహనాలు ప్రత్యక్షం**
**ఆపదలో ఉంటే అత్యవసర సేవలు**



**హైదరాబాద్, మార్చి 12 (అక్షరం న్యూస్):**
రాష్ట్రంలో మహిళల భద్రత కోసం, ముఖ్యంగా ఒంటరిగా ప్రయాణించే మహిళల కోసం తెలంగాణ ఉమెన్ సేఫ్టీ వింగ్ ప్రత్యేకంగా రూపొందించిన 'ట్రావెల్ సేఫ్' (టీ-సేఫ్) యాప్ అద్భుతంగా ఉన్నదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశంసించారు. మంగళవారం ఆయన సచివాలయంలో టీ-సేఫ్ సేవలను ప్రారంభించి, ఈ యాప్‌ను తెలంగాణ మహిళలకు అంకితం చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. అత్యవసర పరిస్థితుల్లో టీ-సేఫ్ సేవలు ఎంతో ఉపకరిస్తాయని, సురక్షిత ప్రయాణం కోసం మహిళలు, పిల్లలు సహా ఎవరైనా ఈ సేవలను ఉపయోగించుకోవచ్చని తెలిపారు. ఎక్కడైనా ఆపద తలెత్తినప్పుడు టీ-సేఫ్ ద్వారా 100 లేదా 112 నంబర్‌కు కాల్‌చేసి 8వ నంబర్‌ను ఎంచుకుంటే నిమిషాల్లో పెట్రోలింగ్, బ్లూకోల్ట్ వాహనాలు అందుటుబాలోకి వస్తాయని, ఆపదలో చిక్కుకున్నవారు తమ లైవ్ లొకేషన్‌ను టీ-సేఫ్ యాప్ ద్వారా సన్నిహితులకు పంపొచ్చని వివరించారు. టీ-సేఫ్ సేవల కోసం ప్రత్యేకంగా 791 పెట్రోలింగ్ కార్లు, 1085 బ్లూ కోల్ట్ వాహనాలను సిద్ధం చేసినట్టు వెల్లడించారు. భవిష్యత్‌లో క్యాబ్ అగ్రిగేటర్లు, ప్రైవేట్

మిగతా 2లో..

## భద్రాద్రి, యాదాద్రి విద్యుత్ ప్రాజెక్టుల అక్రమాలపై విచారణ

### కేబినెట్ నిర్ణయం

**హైదరాబాద్, మార్చి 12 (అక్షరం న్యూస్):**
కొత్త రేషన్ కార్డుల జారీకి రేవంత్ రెడ్డి కేబినెట్ ఆమోదం తెలిపింది. అర్హులైన వారందరికీ తొందరలోనే తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని నిర్ణయించింది. రేషన్ కార్డు లేకుండా ఆరోగ్యశ్రీ అమలుకు కూడా కసరత్తు చేస్తున్నారు. సచివాలయంలో రేవంత్ అధ్యక్షతన నేడు సమావేశమైన మంత్రివర్గం పలు అంశాలపై దాదాపు రెండున్నర గంటలసేపు చర్చించింది. ఈ సందర్భంగా తెలంగాణ మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పలు నిర్ణయాలకు కేబినెట్ ఆమోద ముద్ర వేసింది.. మంత్రి వర్గ



మిగతా 2లో..

## మోదీ, కేసీఆర్ మధ్య
# చీకటి ఒప్పందం

ప్రచారం చేసుకొని కాంగ్రెసను దెబ్బతీయాలన్న అవగాహన ఆ రెండు పార్టీల మధ్య ఉందన్నారు. మంగళవారం సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన స్వశక్తి మహిళా సదస్సుకు సీఎం రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రధాని మోదీపై, కేసీఆర్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ సర్కారు జోలికి వస్తే కనుగుడ్లు పీకేస్తామని హెచ్చరించారు. ఆడబిడ్డలే కంచెవేసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కాపాడతారని అన్నారు. "కేసీఆర్ రూ.7 లక్షల కోట్ల అప్పు నా నెత్తిన పెట్టాడు. సంసారం దివాళా తీయించాడు.

రాష్ట్రాన్ని తాగుబోతుల సంసారం చేశాడు. అంతా ఆగమాగం చేసిండు. ఒక్కో చిక్కుముడి విప్పుకొంటూ వెళ్తున్నా. ఈ రోజు కేసీఆర్, కేటీఆర్, కవిత అంతా కలిసి రేవంత్‌రెడ్డిని, కాంగ్రెసను ఓడగొట్టాలంటున్నారు.. పడగొట్టాలంటున్నారు. ఏం పాపం చేశాను నేను? ఎవరిదైనా ఆస్తిని గుంజుకున్నానా? కేసీఆర్ ఫాంహౌసను ఏమైనా అడిగానా? కేసీఆర్ కుటుంబం దోచుకున్న దాంట్లో వాటా అడిగానా? కేటీఆర్‌కున్న జన్వాడ ఫాంహౌసలో వాటా అడిగానా? మీకు పథకాలిస్తామన్నాం. ఇదేమైనా తప్పా? కేసీఆర్ సీఎంగా ఉన్నంతకాలం ఆయన బిడ్డను తప్ప.. ఎవరినైనా చూసిండా? బతుకమ్మ ఆడాలన్నా, ఎంపీ కావాలన్నా, ఎమ్మెల్సీ కావాలన్నా కవితనే కావాలి. ఆయన బిడ్డ ఆయనకెంత ముద్దో.. మా అక్కచెల్లెళ్లు మాకూ అంతే ముద్దు. రైతు కుటుంబం నుంచి వచ్చిన నేను సీఎం అయితే కేసీఆర్ ఓర్వలేకపోతుండు. దొరలే ఆ కుర్చీలో కూర్చోవాల్నా? రైతుబిడ్డ కూర్చోవద్దా? ప్రజలు ఓట్లేస్తే సీఎం అయ్యాను. మీరు గెలిపించిన కాంగ్రెసను పడగొడ్తమని ఫాంహౌసలో చిందులేస్తున్నాడు. చూస్తూ ఊరుకోవాల్నా? అక్కలూ.. మీరే చెప్పండి. సలాకులు కాల్చి వాతలు పెట్టండి. ప్రభుత్వాన్ని పడగొడ్తననేటోళ్లు ఊర్లలోకి వస్తే తిరగేసి కొట్టండి. ఓటు అడగడానికి వస్తే చెయ్యి చాపమని చెప్పి వాతలు పెట్టండి" అని సీఎం అన్నారు.

పదేళ్లలో ఏం చేశారని మోదీకి ఓటేయాలి?

నరేంద్రమోదీ పదేళ్లుగా ప్రధానిగా ఉన్నారని, కానీ.. మన రైతాంగం పండించిన వరి, కందులు, మిర్చి, పసుపు.. దేనినీ కొనలేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పైగా.. రైతు వ్యతిరేక చట్టాన్ని తీసుకొచ్చారని మండిపడ్డారు. అదానీ, అంబానీ, అమెజాన్‌లకు దేశాన్ని, రైతులను తాకట్టు పెట్టారని ఆరోపించారు. లక్షలాది రైతులు ఢిల్లీలో ధర్నాలు చేస్తుంటే తుపాకీ తూటాలతో వారిని కాల్చి చంపారని ధ్వజమెత్తారు. ఈరోజు బీజేపీ వాళ్లు కూడా తమకు అవకాశామివ్వాలంటూ బయలుదేరారని, వారికి ఇంకోసారి ఎందుకు అవకాశమివ్వాలని ప్రశ్నించారు. ప్రధాని మోదీ 2022 నాటికి పేదలందరికీ ఇళ్లు ఇస్తానని చెప్పి మోసం చేశారన్నారు. స్విస్ బ్యాంకులో ఉన్న నల్లధనాన్ని తీసుకువచ్చి పేదవాడి ఖాతాలో రూ.15 లక్షల చొప్పున వేస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. అమిత్ షా తెలంగాణకు వచ్చి ఓట్లు అడుగుతున్నారని, పార్లమెంటులో తలుపులు మూసి సోనియాగాంధీ తెలంగాణను ఇచ్చారంటూ రాష్ట్ర ఏర్పాటును మోదీ అవహేళన చేశారని రేవంత్ అన్నారు. అటువంటి మోదీకి ఎందుకు ఓట్లేయాలని ప్రశ్నించారు. మోదీ, కేసీఆర్ చీకట్లో ఒప్పందం చేసుకున్నారని ఆరోపించారు. అందుకే బీజేపీ, బీఆర్ఎస్.. ఒక పార్టీ అభ్యర్థులను ప్రకటించిన చోట మరో పార్టీ ప్రకటించలేదని తెలిపారు. అధికారం పోయినా కేసీఆర్‌కు ఇంకా సిగ్గు రాలేదని, ఆయనది వంకరబుద్ధి అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కంచె వేసి కాపాడేది ఆడబిడ్డలేనని చెప్పారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో 14 ఎంపీ స్థానాలను గెలిపించాలని కోరారు.

కాంగ్రెసను నడుపుతున్నదే మహిళాశక్తి..

కాంగ్రెస్ పార్టీని నడుపుతున్నదే మహిళా శక్తి అని సీఎం రేవంత్ అన్నారు. "ఒక మహిళ నాయకత్వంలో మేము పని చేస్తున్నందుకు గర్వంగా భావిస్తున్నాం. పదేళ్లలో ఏ ఆడబిడ్డనూ కేసీఆర్ పట్టించుకోలేదు. మహిళలకు పావలా వడ్డీ రుణాలు ఇవ్వలేదు. సున్నా వడ్డీ రుణాల గురించి మాట్లాడలేదు. మహిళా సంఘాలను దివాళా తీయించాడు. ఆడబిడ్డల ఉసురు తగిలింది కాబట్టే ఆయన ఉద్యోగం పోయి ఫాంహౌసకు పోయిండు. కాంగ్రెస్ అధికారంలో ఉందంటే అది మహిళల ఆశీర్వాదం వల్లే. మేం వచ్చిన వెంటనే ఆడబిడ్డల కోసం ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం. ఈ 92 రోజుల్లో 25కోట్ల మంది మహిళలు ఉచితంగా బస్సులో ప్రయాణం చేశారు. ఉచిత ఆర్టీసీ ప్రయాణంపై కేసీఆర్, హరీశ్‌రావు, కేటీఆర్, కవిత కలిసి ఆటోడ్రైవర్లకు కిరాయిలిచ్చి ధర్నాలు చేయిస్తున్నారు. ఆడబిడ్డలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణాన్ని బంద్ చేయాలంటున్నారు. ఏం చేయాలో మీరే చెప్పండి! ఎవరైనా అడ్డం పడితే అదే ఆర్టీసీ బస్సు ఎక్కించైనా సరే ఆడబిడ్డలకు ఉచిత ప్రయాణం కల్పిస్తాం" అని రేవంత్ అన్నారు. ఆరోగ్యశ్రీని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువస్తే.. కేసీఆర్ నిర్వీర్యం చేశారని ఆరోపించారు. ఇప్పుడు తాము దానిని రూ.10 లక్షలకు పెంచామన్నారు. రూ.400 గ్యాస్ సిలిండర్‌ను మోదీ, కేసీఆర్ కలిసి రూ.1200కు పెంచారని, ఆడబిడ్డల కోసమే తాము రూ.500కే ఇస్తున్నామని తెలిపారు. తాను పాదయాత్ర చేస్తున్నప్పుడు.. భూమి ఉన్నవారికే ఫ్రీ కరెంట్ ఇస్తున్నప్పుడు పేదవారికెందుకు ఇవ్వరని అడిగారని, అందుకే గృహజ్యోతి పథకాన్ని తీసుకువచ్చామని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని ఎన్నికల కంటే ముందే నిర్ణయించామని చెప్పారు. డబ్బా ఇళ్లు వద్దు.. డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇస్తానని చెప్పి కేసీఆర్ మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఆడబిడ్డలను కోటీశ్వరులను చేస్తాం..

ఐదేళ్లలో కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేస్తామని సీఎం రేవంత్ అన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాల్లో కోటి మంది చేరాలని పిలుపునిచ్చారు. అప్పుడే తెలంగాణ అభివృద్ధి చెందుతుందన్నారు. "పరేడ్ గ్రౌండ్‌లో లక్ష మందితో సభ నిర్వహించాలని చెబితే ఇక్కడకు వచ్చి మీ శక్తేంటో చూపించారు. మహిళల నైపుణ్యమేంటో నేను చూశాను. వారి కష్టాలేంటో నాకు తెలుసు. ఆడబిడ్డలు ఉత్పత్తి చేసే వస్తువులకు మార్కెటింగ్ అవసరం.. అందుకు వ్యాపార కేంద్రాలు అవసరం. అందుకోసం రాబోయే నెల రోజుల్లో శిల్పారామం పక్కన మహిళలు తమ ఉత్పత్తులను విక్రయించుకునేందుకు ప్రత్యేకంగా వంద స్టాల్స్ ఏర్పాటు చేయిస్తాం. ఇందుకు అధికారులకు ఆదేశాలను ఇదే వేదికపై నుంచి ఇస్తున్నా. అంతర్జాతీయ స్థాయిలో ఉత్పత్తులను అమ్ముకునే విధంగా స్టాల్స్ ఉంటాయి. ఆ బాధ్యతను నేనే తీసుకుంటాను. రాబోయే రోజుల్లో పది లక్షల మంది ఆడబిడ్డలతో కవాతు చేస్తాం" అని సీఎం ప్రకటించారు. ఈ కార్యక్రమం అనంతరం మహిళా స్వయం సహాయక సంఘాలకు సీఎం చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేశారు.

సీఎం చొక్కాపై హస్తం గుర్తు!

సీఎం రేవంత్‌రెడ్డి చొక్కాపై హస్తం గుర్తు బ్యాడ్జీని ఏఐసీసీ కార్యదర్శి, మహబూబ్‌నగర్ కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి పిన్ చేశారు. మహబూబ్‌నగర్‌లో పార్టీ చేపట్టిన ప్రచార దీక్షలో భాగంగా సీఎంను ఆయన నివాసంలో మంగళవారం కలిసిన వంశీచంద్‌రెడ్డి ఆ బ్యాడ్జీని పిన్ చేశారు.

## ఆ మూడు అవినీతి, కుటుంబ పార్టీలను
# ఓడించండి

కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలు కుటుంబ పార్టీలేనని ఆరోపించారు. జవహర్ లాల్ నెహ్రూ కుటుంబ పార్టీ కాంగ్రెస్.. కేసీఆర్, కేటీఆర్ ల పార్టీ బీఆర్ఎస్ అని దుయ్యబట్టారు. ఇక ఒవైసీ కుటుంబ పార్టీ మజ్లిస్ అంటూ ధ్వజమెత్తారు.. దేశంలో అన్నివర్గాల ప్రజల పార్టీ బీజేపీ అని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు అవినీతి పార్టీలు అని మండిపడ్డారు. 2జీ స్కాం, భోఫోర్స్ కుంభకోణం ఇలా దేశంలో కాంగ్రెస్ చేయని అవినీతి లేదని పేర్కొన్నారు. తెలంగాణలో కేసీఆర్ కాళేశ్వరం మొదలు ఎన్నో అవినీతి చేశారని,.. కవితకు లిక్కర్ స్కాంలో ఆరోపణలున్నాయని తెలిపారు.

ట్రిపుల్ తలాక్ రద్దుతో ముస్లిం మహిళలకు రక్షణ కల్పించారని అమిత్ షా పేర్కొన్నారు. దేశం మోదీ పాలనలో సురక్షంగా ఉందని అన్నారు%ొ% పాకిస్తాన్ ఆటలు మోదీ సాగనివ్వలేదని అన్నారు. %జూూ% తీసుకొచ్చి మూడు దేశాల ముస్లిమేతర శరణార్థులకు సిటిజన్ షిప్ మోదీ సర్కారు ఇస్తోందని తెలిపారు. దేశ విద్రోహ శక్తులకు తప్ప %జూూ% ఎవరికి వ్యతిరేకం కాదన్నారు. %జూూ% సామాన్య శరణార్థులకు వ్యతిరేకం కాదని అన్నారు.

తెలంగాణ అభివృద్ధి కేవలం మోదీ సర్కారుతో సాధ్యం అని తెలిపారు. సోనియా గాంధీకి రాహుల్ గాంధీని పీఎం చేయాలని.. కేసీఆర్ కు కేటీఆర్ ను సీఎం చేయాలని లక్ష్యం అని ఆరోపించారు. దేశంలో బీజేపీ తప్ప అన్ని పార్టీలు కుటుంబాల కోసమేనని అన్నారు. మోదీ సర్కారు మాత్రం భారత కుటుంబ కోసం అని తెలిపారు. ప్రపంచ దేశాల్లో మోదీకి దక్కుతున్న అపూర్వ స్వాగతం మోదీది కాదని .. యావత్ భారత ప్రజలకు దక్కుతున్న గౌరవం అని పేర్కొన్నారు. 2047 నాటికి ప్రపంచంలో భారత్ ను మూడో అగ్ర దేశంగా నిలపడమే మోదీ లక్ష్యం అని అమిత్ షా తెలిపారు.

కాంగ్రెస్ నేతలు వసూళ్లకు పాల్పడుతున్నారు: కిషన్‌రెడ్డి

"మోదీ నేతృత్వంలోనే దేశం ఎంతో అభివృద్ధి చెందింది. రాష్ట్ర అభివృద్ధికి మోదీ నిధులు కేటాయించారు. కేసీఆర్ కుటుంబం తెలంగాణను దోచుకున్నది. కేసీఆర్ నియంతృత్వ పాలనతో రాష్ట్రాన్ని ఎదగనివ్వలేదు. ఈసారి రాష్ట్రంలోని 17 లోక్‌సభ సీట్లు భాజపా గెలవాలి. మజ్లీస్ పీడ తొలగాలని పాతబస్తీ వాసులు కోరుకుంటున్నారు. రాహుల్ గాంధీ, పార్లమెంట్ ఎన్నికల కోసం కాంగ్రెస్ నేతలు తెలంగాణలోని బిల్డర్లు, కాంట్రాక్టర్లు, వ్యాపారుల వద్ద డబ్బులు వసూలు చేస్తున్నారు" అని కేంద్ర మంత్రి, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఆరోపించారు.

శ్రీరాముడి వారసుడే మా ప్రధాని అభ్యర్థి: బండి సంజయ్

"శ్రీరాముడి వారసుడే మా ప్రధాని అభ్యర్థి . కాంగ్రెస్ పార్టీ ప్రధాని అభ్యర్థి ఎవరో ఇప్పటికీ చెప్పలేని పరిస్థితి. వంద రోజులు దాటిన తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి చుక్కలు కనిపిస్తాయి. ఆరు గ్యారంటీలు అమలు చేయాలంటే రూ.5లక్షల కోట్ల బడ్జెట్ కావాలి. రేషన్‌కార్డు నిబంధన పెట్టి లబ్ధిదారులకు కోత పెడుతున్నారు. రైతులకు రూ.2లక్షల రుణమాఫీ గురించి కాంగ్రెస్ నేతలు మాట్లాడటం లేదు. నిరంతరం ప్రజాసమస్యలపై పోరాడి జైలుకు వెళ్లింది భాజపా కార్యకర్తలు. మా శ్రేణులు ఎప్పుడూ కుటుంబాల గురించి ఆలోచించలేదు" అని భాజపా జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ అన్నారు.

ఎన్నికల వేళ సోషల్ మీడియా విభాగమే కీలకం%ొ

%ఎన్నికల సమయంలో సోషల్ మీడియా విభాగమే కీలకమని, 24 గంటలు అందుబాటులో ఉంటూ ప్రజలలోకి అభివృద్ధి కార్యక్రమాలు తీసుకెళ్లాలని పిలుపు ఇచ్చారు కేంద్ర హోం మంత్రి అమిత్ షా. హైదరాబాద్ లో పర్యటించేందుకు నేడు వచ్చిన ఆయన బీజేపీ సోషల్ మీడియా వారియర్స్‌తో సమావేశమయ్యారు%ొ% కేంద్ర అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలలోకి చేర్చాల్సిన బాధ్యత మీదే అంటూ వారికి దిశ నిర్దేశం చేశారు.. రాష్ట్రంలో 12 కంటే ఎక్కువ సీట్లు దక్కించుకుంటామని అమిత్‌షా ధీమా వ్యక్తం చేశారు. సోషల్ మీడియా ద్వారా ప్రతి ఇంటికీ భాజపాను తీసుకెళ్లాలని సూచించారు.

# రాష్ట్రంలో పరిస్థితులు చూస్తుంటే దుఃఖం వస్తుంది

కేసీఆర్ ఉన్నప్పుడు ఒక్క ఎకరం అయినా ఎండిందా?

కేసీఆర్ ఉన్నప్పుడు ఒక్క ఎకరం పొలం అయినా ఎండిందా? అని కేసీఆర్ ప్రశ్నించారు. మరి ఇవాళ ఏం బీమార్ వచ్చిందని అడిగారు. ఈ బీమార్ ఇట్లనే ఉండాలా? మళ్లీ తెలంగాణ ఆత్మహత్యలు రావాలా? అని ప్రజలను ప్రశ్నించారు. తాము ఏం చేసినా ఒక పథకం ప్రకారం చేశామని చెప్పారు. తెలంగాణలో వ్యవసాయ స్థిరీకరణ జరగాలని వ్యవసాయ పాలసీ పెట్టామని అన్నారు. ఎవరూ అడగకపోయినా, ఎవరూ ధర్నా చేయకపోయినా రైతుబంధు తీసుకొచ్చామని తెలిపారు. ఇండియాలోనే మొట్టమొదటిసారిగా రైతుబంధు పథకం ప్రారంభించింది తమ ప్రభుత్వమే అని పేర్కొన్నారు. రైతుల కోసం రూ.5లక్షల ప్రమాద బీమా తీసుకొచ్చామని.. కానీ ఇవాళ దాని గురించి ఏ వివరం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంటు ఎన్నికల్లో ఓటు వేసే ముందు రాష్ట్రంలోకి ఏ విధంగా పరిశ్రమలు వచ్చినయ్.. ఐటీ వచ్చింది.. రాష్ట్ర జీఎస్‌డీపీ పెరిగింది.. ఏ విధంగా తలసరి ఆదాయం పెరిగిందనేది ఆలోచన చేయాలని ప్రజలను కోరారు. కేసీఆర్ ఉన్నప్పుడు ఎట్ల పచ్చటి పొలాలు ఉండే.. ఎట్ల 24 గంటల కరెంట్ ఉండే.. ఇవాళ ఇంతమాయిల్లమే ఎట్ల మాయమైనయి.. ఎందుకు మాయమైనయ్ అనేది ఆలోచించాలని ప్రజలను కేసీఆర్ విజ్ఞప్తి చేశారు..

రెండు మూడు రోజుల్లో టీవీలో కూర్చుంటా.. కాళేశ్వరం సంగతి ఏంటో చెబుతా

ఈ అసమర్థ కాంగ్రెస్ పాలకులు బోగస్ మాటలు చెప్పి జనాలను మాయ చేశారని కేసీఆర్ అన్నారు. రైతులకు బోనస్ ఇస్తామని ఎన్నికల ముందు చెప్పారని.. మొన్న వానకాలం పంటలకు బోనస్ ఇచ్చిండ్రా, పోనీ యాసంగికి ఇస్తామని చెబుతున్నారా? అని అడిగారు. బోనస్ అనేది బోగస్ అయిపోయిందని విమర్శించారు. కాంగ్రెస్ నాయకులు అనేక విషయాల్లో అడ్డగోలుగా అబద్ధాలు చెబుతున్నారని.. ఒకేరకంగా కేసీఆర్ మీద ఏడ్చుకుంటూ పనిచేస్తున్నారని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని వంద కాంపోనెంట్లలో మేడిగడ్డ బ్యారేజి ఒక్కటని కేసీఆర్ అన్నారు. అందులో కొంత ఇసుక జారి రెండు పిల్లర్లు కుంగితే.. ఏదో ప్రళయం బద్ధలైనట్లు, దేశమే కొట్టుకుపోయినట్టు చేస్తున్నారని మండిపడ్డారు. రెండు మూడు రోజుల తర్వాత టీవీలో కూర్చుంటున్నానని.. కాళేశ్వరం సంగతి ఏంటి? ఎందుకు కట్టినమో వివరిస్తానని అన్నారు.

దుఃఖం వస్తుంది

కరీంనగర్ జిల్లాలో నీళ్లు వచ్చినయంటే అది కాళేశ్వరం పుణ్యమే అని కేసీఆర్ అన్నారు. ఏవిధంగా మిడ్ మానేరు ఎల్ఎండీ నిండి ఉంటుండే.. చెరువులు, చెక్‌డ్యాంలు మత్తళ్లు దుంకుతుండే అని తమ ప్రభుత్వం సమయంలోని పరిస్థితులను గుర్తు చేసుకున్నారు. కానీ ఇవాల్టి పరిస్థితిని చూస్తుంటే మనసుకు దుఃఖం వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తన కండ్ల ముందే ఇంత తొందరగా కరెంటు మాయం కావడం.. రైతుల కండ్లల్ల నీళ్లు పెట్టుకోవడం చూస్తుంటే బాధైతుందని అన్నారు. అనేక చోట్ల రైతులు పొలాలు కాలబెట్టడం, గొర్లు, గొడ్లను మేపడం వంటివి సోషల్ మీడియాలో చూస్తున్నామని చెప్పారు. రైతులు అట్ల నాశనమైతుంటే కూడా.. పేగులు మెడలేసుకుంటా.. పండబెట్టి తొక్కుతా అనే డైలాగులు తప్పితే.. రైతు సోదరులారా భయపడకండి అని ధైర్యం చెబుతున్నారా? అని మండిపడ్డారు. ఒక్క పన్ను ఊగితే.. 32 పండ్లు రాలగొట్టుకుంటామా?

ఒకప్పుడు ఇదే ఎస్సారెస్పీకి నీళ్లు తక్కువ పడితే.. సింగూర్ డ్యామ్ నుంచి తెచ్చి వరంగల్ దాకా పంటలు కాపాడినమని కేసీఆర్ గుర్తుచేశారు. ప్రభుత్వం అంటే అట్ల దమ్ము ధైర్యం ఉండాలని అన్నారు. రైతాంగాన్ని కాపాడాలనే ప్రేమ ఉంటే ఇవాళ రాష్ట్రంలో ఈ పరిస్థితి రాకపోవు అని అభిప్రాయపడ్డారు. ఎంతసేపు మేడిగడ్డ.. ఈగ డ్డచూపి కేసీఆర్‌ను ఏమైనా బద్నాం చేయొచ్చా అనే చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ' మన పండ్లలో ఒక పన్ను ఒదలైతది.. ఏ పన్ను ఊగుతదో ఆ పన్ను బాగు చేసుకుంటాం. అంతేకానీ 32 పండ్లు రాలగొట్టుకుంటమా?' అని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో మొత్తం 300 పైచిలుకు పిల్లర్లు ఉంటయని.. అందులో రెండు పిల్లర్లు కుంగితే మొత్తం భారతదేశమే మునిగిపోతుందన్నట్టుగా బొబ్బ చేసి.. కేసీఆర్ మీద బద్నాం పెట్టాలనే పద్ధతిలో చిల్లర రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. మార్చిలోనే గిట్ల ఉంటే ఏప్రిల్, మే నెలలో మన గతి ఏం కావాలని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే వినోద్‌కుమార్ కోరినట్లు గ్రామాల్లో చర్చ పెట్టాలని కోరారు. ఏ విషయం చూసినా కూడా ప్రభుత్వం వైఖరి సరిగ్గా లేదని మండిపడ్డారు.

బీఆర్ఎస్ అంటే అంకుశంలా ఉండాలి

ఒక అంకుశంలా బీఆర్ఎస్ ఉండాలని కేసీఆర్ అన్నారు. బీఆర్ఎస్ బలం.. తెలంగాణ బలమని అన్నారు. ఎందుకంటే బీఆర్ఎస్ తెలంగాణ దళం. తెలంగాణ గళమని చెప్పారు. 'శాసన సభలో గానీ.. పార్లమెంటులో గానీ అన్నివిధాలుగా రాష్ట్రాన్ని, కేంద్రాన్ని ఒప్పించి.. మెడలు వంచి బ్రహ్మాండంగా పనులు చేయించాలంటే బీఆర్ఎస్ ఉండాలని అన్నారు. ఎన్నికల తర్వాత గెలిచిన వాళ్లకు మూడు నెలల దాకా వాళ్లను పనిచేయనిద్దాం.. వాళ్ల వ్యవహారం ఏంటో చూద్దాం.. వాళ్లకు అధికారం వచ్చిందనే అక్కసుతో ఉండొద్దు. నాలుగు నెలల తర్వాత కార్యాచరణ మొదలుపెడదాం అని చెప్పిన. ఎన్నికల ముందు ఇప్పుడే వెళ్లి రూ.2 లక్షల రుణం తెచ్చుకోండ్రి.. డిసెంబర్ 9వ తేదీన మొత్తం రుణమాఫీ చేస్తానని చెప్పారు. కానీ చేయలేదు. అందుకే ఇవాళ బీఆర్ఎస్ నాయకులు ప్రశ్నిస్తున్నారు' అని చెప్పారు. ' తెలంగాణ బలంగా ఉండాలంటే బీఆర్ఎస్ బలంగా ఉండాలి. ప్రశ్నించేవాడు ఉండాలి. తెలంగాణ సోయి ఉన్నవాడు.. తెలంగాణ ఉద్యమం తెచ్చిన వాళ్లు.. పేగులు తెగే దాకా కొట్లాడినవాడు.. చావు అంచుదాకా వెళ్లి చావు నోట్లో తల పెట్టినోళ్లకు తెలంగాణ గురించి కడుపు నొప్పి ఉంటుంది. కాబట్టి నా మాటలను ఆలోచన చేయిండ్రి' అంటూ యావత్ తెలంగాణ ప్రజానీకాన్ని కోరారు. ఈ రోజు ప్రభుత్వం నడుస్తున్న విధానాన్ని.. తాము ఉన్నప్పుడు ఎంత గౌరవంగా ప్రభుత్వం నడిచిందో తేడా చూడాలని అన్నారు. అనేక రకాల స్కీమ్‌లు తెచ్చి.. ప్రజలను కడుపులో పెట్టుకున్నామని చెప్పారు.

# భద్రాద్రి, యాదాద్రి విద్యుత్ ప్రాజెక్టుల అక్రమాలపై విచారణ

నిర్ణయాలను రాష్ట్ర మంత్రులు శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి మీడియాకు వివరించారు. 2008 డీఎస్సీ అభ్యర్థులకు ఉద్యోగాలపై సానుకూలంగా కేబినెట్ స్పందించింది.. వారికి తగిన న్యాయం చేయాలని నిర్ణయించింది.

"ఇందిరమ్మ ఇళ్ల పథకానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. మొదటి విడతగా 4.56లక్షల ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించాం. మరికొన్ని గ్యారంటీలు అమలు చేయాలని నిర్ణయించాం. ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ సహా 16 కార్పొరేషన్ల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఓఆర్ఆర్ చుట్టూ జిల్లాల వారీగా స్వయం సహాయక సంఘాలకు మార్కెటింగ్ సౌకర్యం. 25 నుంచి 30 ఎకరాల్లో అమ్ముకునే సౌకర్యం కల్పిస్తాం. జస్టిస్ పీసీ చంద్రఘోష్ నేతృత్వంలో కాళేశ్వరంపై విచారణ. వంద రోజుల్లో విచారణ పూర్తి చేయాలని కమిటీకి సూచన. భద్రాద్రి, యాదాద్రి విద్యుత్ ప్రాజెక్టులు, విద్యుత్ కొనుగోళ్ల అంశంపై విశ్రాంత జడ్జి జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి నేతృత్వంలో విచారణకు కేబినెట్ నిర్ణయం. రెండు రోజుల్లో 93శాతం రైతు బంధు ఇవ్వాలని నిర్ణయించాం" అని వివరించారు.

## మరో రెండు
# వందే భారత్ రైళ్లు షురూ

దక్షిణ మధ్య రైల్వే పరిధిలో మరో రెండు వందే భారత్ రైళ్లకు ప్రధాని మోదీ పచ్చ జెండా ఊపారు. మంగళవారం వర్చువల్ విధానంలో వీటిని ప్రారంభించారు. విశాఖపట్నం-భువనేశ్వర్, సికింద్రాబాద్-విశాఖపట్నం మధ్య ఈ సేవలు మొదలయ్యాయి. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న మోదీ.. రూ.85 వేల కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. వాల్తేరు డివిజన్‌లో ఇప్పటి వరకు పూర్తయిన డబ్లింగ్ పనులను, మూడో లైన్ పనులను కూడా ప్రధాని జాతికి అంకితం ఇచ్చారు. విశాఖపట్నం నుంచి భువనేశ్వర్‌కు ప్రారంభించిన రైలులో విద్యార్థులు, ఇతర ప్రముఖులను పలాస వరకు తీసుకెళ్లారు. విజయనగరం, శ్రీకాకుళం స్టేషన్లలో ఈ రైలుకు స్వాగతం పలికారు. సికింద్రాబాద్ నుంచి బయలుదేరిన వందే భారత్ రైలు మంగళవారం రాత్రి విశాఖపట్నం రాగా.. అధికారులు స్వాగతం పలికారు. వాల్తేరు డీఆర్ఎం సౌరభ్ ప్రసాద్ నేతృత్వంలో ఈ కార్యక్రమాలను నిర్వహించారు. పద్మశ్రీ డాక్టర్ ఆదినారాయణరావు, పద్మశ్రీ డాక్టర్ కూటికుప్పల సూర్యారావు, ఎమ్మెల్యే గణబాబు తదితరులు పాల్గొన్నారు. 20707/20708 నంబరు కలిగిన సికింద్రాబాద్-విశాఖపట్నం-సికింద్రాబాద్ రైలు బుధవారం నుంచి రెగ్యులర్‌గా నడుస్తుందని అధికారులు వెల్లడించారు. 20841/20842 నంబరు గల భువనేశ్వర్-విశాఖపట్నం-భువనేశ్వర్ రైలు ఈ నెల 17 నుంచి రెగ్యులర్‌గా నడుస్తుందని తెలిపారు.

వర్చువల్‌గా ప్రారంభం..

అమృత్ భారత్ స్టేషన్ అభివృద్ధిలో భాగంగా ప్రధాని మోదీ వర్చువల్ విధానంలో పలు అభివృద్ధి పనులను జాతికి అంకితం ఇచ్చారు. కాచిగూడ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన రైల్వే కోచ్ రెస్టారెంట్‌ను ప్రారంభించారు. మల్కాజిగిరి, మెదక్ జిల్లా రామాయంపేట మండలం అక్కన్నపేట రైల్వే స్టేషన్లలో ఏర్పాటు చేసిన వన్ స్టేషన్.. వన్ స్టాల్‌ను ప్రారంభించారు. సికింద్రాబాద్ స్టేషన్‌లో లార్వేన్ గ్రూపు సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారతీయ ఔషధి కేంద్రాన్ని ప్రారంభించారు. సికింద్రాబాద్, కాచిగూడ, మల్కాజ్‌గిరి, మెదక్ జిల్లాలోని అక్కన్న పేట రైల్వే స్టేషన్లలో స్క్రీన్లు ఏర్పాటు చేసి ఈ కార్యక్రమాలను ప్రత్యక్ష ప్రసారం చేశారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.

రైల్వే అభివృద్ధి ఘనత మోదీదే: కిషన్ రెడ్డి

దేశంలో 9 ఏళ్ల పాలనలో రూ.85 వేల కోట్ల నిధులతో రైల్వే రంగాన్ని అభివృద్ధి చేసిన ఘనత ప్రధాని మోదీకి దక్కిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సికింద్రాబాద్ స్టేషన్‌ను రూ.720 కోట్లతో శంషాబాద్ ఎయిర్‌పోర్టు తరహాలో అభివృద్ధి చేస్తున్నామన్నారు. నాంపల్లి స్టేషన్‌ను రూ.350 కోట్లతో ఆధునీకరిస్తున్నామని తెలిపారు. త్వరలోనే చర్లపల్లి స్టేషన్ ప్రారంభోత్సవం ఉంటుందని తెలిపారు. సికింద్రాబాద్-చర్లపల్లి ఎంఎంటీఎస్ రైలును నడపనున్నట్లు వెల్లడించారు.

# మహిళల భద్రత కోసం 'టీ-సేఫ్'

రవాణా వ్యవస్థల్లో కూడా టీ-సేఫ్ సేవలను తీసుకొస్తామని చెప్పారు. కార్యక్రమంలో మంత్రులు దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖ, సీతక, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, సీఎస్ శాంతి కుమారి, డీజీపీ రవి గుప్తా, హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జితేందర్, ఉమెన్ సేఫ్టీ వింగ్ ఏడీజీ శిఖాగోయెల్, ఏడీజీలు, హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ సీపీలుపాల్గొన్నారు.

# ఆర్టీసీ ఆస్తులు అమ్మే ప్రసక్తే లేదు

హైదరాబాద్, మార్చి 12 (అక్షరం న్యూస్):

ఎట్టి పరిస్థితుల్లో ఆర్టీసీ ఆస్తులు అమ్మే ప్రసక్తే లేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. తొలి దశలో 25 ఎలక్ట్రిక్ బస్సులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన ఎరియర్ బాండ్స్ చెక్కులను మంత్రులు ఆర్టీసి ఉద్యోగులకు అందించారు.

ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. టీఎస్ఆర్టీసీకి ప్రభుత్వం సహకారం ఎప్పుడు ఉంటుందని తెలిపారు. గతంలో ఆర్టీసీ సిబ్బంది జీతాల కోసం ఇబ్బంది పడ్డారని గుర్తు చేశారు. తమ ప్రభుత్వం ఉద్యోగులు సమయానికి జీతాలు అందిస్తోందని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లోని ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి, మహాలక్ష్మీ పథకాలను అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే అమలు చేశామని అన్నారు.

మహాలక్ష్మితో కళకళలాడుతున్న బస్సులు..

మహాలక్ష్మి పేరుతో ఆర్టీసీ కళకళలాడుతున్నదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. 100 శాతం ఆక్యుపెన్సీతో ముందుకు వెళ్తున్నదని చెప్పారు. త్వరలోనే నష్టాల నుంచి బయటపడతామని, పాత బకాయిలు కూడా తీర్చుకుంటామని తెలిపారు. హైదరాబాద్ ఎన్టీఆర్ మార్గ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద టీఎస్ఆర్టీసీ ఎలక్ట్రిక్ గ్రీన్ మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులను ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. మహాలక్ష్మిలో మొదటిసారి ఎలక్ట్రిక్ నాన్ ఏసీ బస్సులు వచ్చాయన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని బస్సులను అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. ఆర్టీసీ అంటేనే పేద ప్రజలు ప్రయాణించే బస్సు అని తెలిపారు. ఆర్టీసీ సమస్యలను పరిష్కరించి సంస్థను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని వెల్లడించారు. ఆర్టీసి సిబ్బంది కష్టపడుతున్నారని చెప్పారు. ఇప్పటికే కారుణ్య నియామకాలు చేపట్టామని, త్వరలో మరిన్ని ఉద్యోగాలు భర్తీ చేయనున్నట్లు తెలిపారు.

రోడ్డెక్కిన గ్రీన్ మెట్రో

గ్రీన్ మెట్రో ఎక్స్‌ప్రెస్.. నాన్ ఏసీ ఎలక్ట్రిక్ బస్సులు మంగళవారం నుంచి రోడ్లపై పరుగులు ప్రారంభించాయి. 22 బస్సులను ఖైరతాబాద్ అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం మంత్రులు ప్రారంబించారు. గ్రేటర్‌లో మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల స్థానంలో 500 గ్రీన్ మెట్రో ఎక్స్‌ప్రెసలను అందుబాటులోకి తేనున్నట్లు ఆర్టీసీ ఉన్నతాధికారులు తెలిపారు. నాన్ ఏసీ ఎలక్ట్రిక్ బస్సులకు ఒక్కసారి చార్జింగ్ చేస్తే 220 కిలోమీటర్లు ప్రయాణించనున్నాయి. డీసీ ఫాస్ట్ చార్జింగ్ పాయింట్‌తో గంట నుంచి గంటన్నరలో ఎలక్ట్రిక్ బస్సులకు పూర్తిస్థాయిలో చార్జింగ్ చేసుకోవచ్చని అధికారులు చెబుతున్నారు. ఈబస్సుల ఆపరేషన్స్ మియాపూర్, కంటోన్మెంట్ డిపోల నుంచి నిర్వహించనున్నారు. ఏసీ ఎలక్ట్రిక్ బస్సుల తరహాలో నాన్ ఏసీ బస్సుల్లో సీటింగ్ ఉండనుంది. ఈ బస్సుల్లో కూడా మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించనున్నారు.

ఆర్టీసీ కార్మికులకు భావ ప్రకటన స్వేచ్ఛ ఉండేది కాదన్నారు. రాష్ట్రంలో సింగరేణి, ఆర్టీసీ సంస్థల్లోనే వేల సంఖ్యలో ఉద్యోగులు ఉంటారన్నారు. టీఎస్ఆర్టీసీ అభివృద్ధికి ప్రభుత్వ సహాయం అందుతూనే ఉంటుందని స్పష్టం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడుకుంటుందన్నారు. మహాలక్ష్మిగా కీర్తించే మహిళలు గౌరవంగా బస్సులో ప్రయాణిస్తున్నారన్నారు. మహిళల టికెట్ డబ్బులను ప్రభుత్వమే ఇస్తుందని తెలిపారు. ఒక కార్మికుడిలా మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ అభివృద్ధికి కృషి చేస్తున్నారని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు, గృహ జ్యోతి, మహాలక్ష్మి పథకాలను మూడు నెలల్లోనే అమలు చేశామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎండీ సజ్జనార్, ఎమ్మెల్యే దానం నాగేందర్, కార్పొరేటర్ విజయారెడ్డి పాల్గొన్నారు.



తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు ఇవే..

కొత్త రేషన్ కార్డుల జారీకి ఆమోదం బీసీ, ఎస్సీ, ఎస్టీ కులాలకు కొత్త కార్పొరేషన్లు ఏర్పాటు 2008 డీఎస్సీ అభ్యర్థులకు ఉద్యోగాలపై కసరత్తుకు నిర్ణయం4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్ల కోసం రూ.22,500 కోట్లు కేటాయింపు ఔటర్ చుట్టూ మహిళా రైతు బజార్లు కాళేశ్వరంపై న్యాయ విచారణకు కమిటీ ఏర్పాటు.. విచారణ కమిటీ చైర్మన్‌గా జస్టిస్ పినాకిని చంద్రబోస్ విద్యుత్ కొనుగోళ్లపైనా మరో కమిటీ.. చైర్మన్‌గా జస్టిస్ నరసింహారెడ్డి రెండు రోజుల్లో 93 శాతం రైతుబంధు నిధులు పంపిణీ చేయాలని నిర్ణయంభద్రాద్రి, యాదాద్రి పవర్ ప్లాంట్ అక్రమాలపై విచారణ జరపాలని నిర్ణయం

# ఈ ఏడాదిలో సింగరేణి ఆధ్వర్యంలో 1900 ఉద్యోగాల భర్తీ.

-నూతన గనుల ఏర్పాటు కోసం ప్రత్యేక కృషి.
-సింగరేణిలో బీసీ లైజన్ ఆఫీసర్ నియామకం.
-సింగరేణి ద్వారా మరో 1600 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు.
-సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రంలో
800 మెగావాట్ల ప్లాంటు కు త్వరలో శంకుస్థాపన.
-రామగుండం బీ పవర్ ప్రాజెక్టు స్థానంలో మరో 800 మెగావాట్ల ప్లాంట్..
-సింగరేణి ఆధ్వర్యంలో నిర్మాణంపై పరిశీలన.
-సింగరేణిని కాపాడి అభివృద్ధి చేసే బాధ్యత మాదే.
-సింగరేణి ప్రాంత నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనే మా ధ్యేయం.
-సింగరేణి సంపద పెంచడం..కార్మికులకు పంచడమే మా లక్ష్యం.
-హైదరాబాద్లో సింగరేణి అతిథి గృహ శంకుస్థాపన కార్యక్రమంలో..
-రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రకటన.
-గత మూడు నెలల కాలంలో రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో సింగరేణిలో అనేక సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు.:సీఎండీ ఎన్.బలరామ్.






**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి12/అక్షరం న్యూస్:**
సింగరేణి ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ముఖ్య ఉద్దేశంతో ఈ ఏడాదిలో సింగరేణి ఆధ్వర్యంలో దాదాపు 1900 ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన,ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రకటించారు.ఇందులో భాగంగా గత వారంలో 489 ఉద్యోగాల నోటిఫికేషన్లు జారీ అయ్యాయని,మరో 1352 ఉద్యోగాల భర్తీకి అతి త్వరలో నోటిఫికేషన్లు విడుదల కానున్నట్లు ఆయన ప్రకటించారు.

మంగళవారం హైదరాబాద్ బంజారా హిల్స్లో నిర్మించనున్న సింగరేణి అతిథి గృహ శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.134 ఏళ్ల చరిత్ర ఉన్న సింగరేణికి హైదరాబాద్లో గెస్ట్ హౌస్ లేకపోవడం బాధాకరమని, కార్మికులు,అధికారుల ప్రయోజనార్థం రాష్ట్ర ప్రభుత్వం వెయ్యి గజాల స్థలాన్ని కేటాయించిందని తెలిపారు. సింగరేణి ప్రాంతానికి చెందిన తనకు ఈ అతిథి గృహాన్ని ప్రారంభించే అవకాశం లభించడం నిజంగా అదృష్టంగా భావిస్తున్నానన్నారు.సింగరేణి విస్తరణ చర్యల్లో భాగంగా సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో జైపూర్ లో నిర్వహిస్తున్న ప్రస్తుత 1200 మెగావాట్ల థర్మల్ పవర్ ప్లాంట్ ప్రాంగణంలో త్వరలో 800 మెగావాట్ల సూపర్ క్రిటికల్ ప్లాంట్ ఏర్పాటుకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు.

అలాగే రామగుండంలో ఉన్న జెన్ కో ఆధ్వర్యంలో దశాబ్దాల క్రితం నిర్మించిన ప్లాంట్ ఆవరణలో 800 మెగావాట్ల ప్లాంట్ ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు తెలిపారు. సింగరేణి ఆధ్వర్యంలో ఈ ప్లాంట్ నిర్మాణం చేపట్టాలని యోచిస్తున్నట్లు వెల్లడించారు.దీంతో సింగరేణి థర్మల్ సామర్థ్యం 2800 మెగావాట్లకు చేరుతుందన్నారు.

అలాగే సింగరేణి సుస్థిర భవిష్యత్ కోసం,ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి కోసం కొత్త గనులను ఏర్పాటు చేయాలన్న దృఢ సంకల్పంతో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు.ఇందులో భాగంగా కేంద్ర బొగ్గు శాఖ మంత్రిని కలిసి తాడిచర్ల -2 గనిని సింగరేణికి కేటాయించేందుకు విజ్ఞప్తి చేయగా సానుకూల స్పందన లభించిందన్నారు.

అలాగే నైనీ గని ప్రారంభానికి ఉన్న అవాంతరాలను తొలగించేందుకు ఒడిశా ముఖ్యమంత్రితో మాట్లాడించడం జరిగిందన్నారు.సింగరేణి ఆధ్వర్యం లోని రాష్ట్రంలోని భారీ జలాశయాలపై ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్లు, ఓపెన్ కాస్ట్ లపై పవన విద్యుత్ వంటివి ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు చేస్తున్నామన్నారు.

సింగరేణి సమస్యలపై మానవీయ కోణంలో ముందుకు వెళ్తున్నామని... తాము తీసుకునే నిర్ణయాలన్నీ సింగరేణి ఉజ్వల భవిష్యత్కు బాటలు వేసేవిగానే ఉంటాయన్నారు.సింగరేణి సంపదను పెంచడమే తమ లక్ష్యమని.. అలా పెంచిన సంపదను కార్మికులకు పంచడమే ధ్యేయమని ప్రకటించారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువతను పోటీ పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు వీలుగా డాక్టర్ బీఆర్.అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లను త్వరలో ప్రారంభిస్తామని ప్రకటించారు.

రాష్ట్ర అభివృద్ధిలో సింగరేణి కీలక పాత్ర పోషిస్తుందనీ, ఈ సంస్థను అభివృద్ధి చేయడం, కొత్త ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. సింగరేణిలో ఎస్సీ, ఎస్టీ లైజన్ ఆఫీసర్లు ఉన్న మాదిరిగానే బీసీ లైజనింగ్ ఆఫీసర్ నియామకాన్ని చేపట్టేలా చర్యలు తీసుకోవాలని యాజమాన్యాన్ని ఆదేశిస్తున్నట్లు తెలిపారు.

ఈ సమావేశానికి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ స్వాగతం పలుకుతూ 134 సంవత్సరాల చరిత్ర గల సింగరేణి సంస్థకు హైదరాబాద్ లో సొంత గెస్ట్ హౌస్ లేదని, రాష్ట్ర ప్రభుత్వం వారు సొంత గెస్ట్ హౌస్ కోసం వెయ్యి గజాల స్థలాన్ని కేటాయించడమే కాక శంకుస్థాపనకు విచ్చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. గత 100 రోజుల్లో సింగరేణిలో కార్మికుల సంక్షేమానికి, సంస్థ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో అనేక కార్యక్రమాలను చేపట్టినట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో సంస్థను దేశంలోనే అగ్రగామి సంస్థగా నిలబెడతామన్నారు.

సింగరేణి ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, పరిశ్రమలు, వాణిజ్యం, శాసన సభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, హైదరాబాద్ మేయర్ శ్రీమతి విజయలక్ష్మి, కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలు వివేక్,వినోద్,మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ప్రేమ్ సాగర్ రావు,మాజీ ఎంపీ, భారత మాజీ క్రికెట్ కెప్టెన్ అజారుద్దీన్,ప్రాతినిధ్య సంఘ నాయకులు జనక్ ప్రసాద్ పాల్గొన్నారు.

## నేడు రేపు ఖమ్మం మహబూబాద్ జిల్లాలలో మంత్రి పొంగులేటి పర్యటన



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / మార్చి 12 /అక్షరం న్యూస్ :/**
తెలంగాణ రెవెన్యూ గృహనిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఈనెల 1314వ తేదీల్లో ఖమ్మం మహబూబాబాద్ జిల్లాల్లో పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మంగళవారం తెలిపారు. 13వ తేదీన పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం నాయకన్ గూడెం, గట్టు సింగారం, చేగొమ్మ చౌటపల్ల్ గ్రామాల్లో సీసీ రోడ్లకు శంఖుస్థాపన చేస్తారని తెలిపారు. డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ బంగ్లాలోని పురుషోత్తమాయగూడెంలో జరిగే గంగాభవాని దేవత విగ్రహ ప్రతిష్టా మహోత్సవంలో పాల్గొంటారని పేర్కొన్నారు. అదేవిధంగా తిరుమలాయపాలెం మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తారని తెలిపారు. ఖమ్మం రూరల్ మండలం జలగంనగర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవంలో నాయుడుపేట ఇందిరమ్మ కాలనీల్లో జరిగే పార్టీ కార్యక్రమాల్లోపల్లెగూడెం కామంచికల్ గ్రామాల్లో జరిగే ఆర్ అండ్ బీ రోడ్ల శంఖుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొంటారని అన్నారు. అనంతరం ఖమ్మం అర్బన్ బల్లెపల్లిలోని బ్లూమింగ్ మైండ్స్ పాఠశాల వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొంటారని తెలిపారు.

14వ తేదీనకూసుమంచి మండలం జీళ్లచెర్వులో సీసీ రోడ్ల ప్రారంభోత్సవంలో పాల్గొంటారన్నారు. అదేవిధంగా కూసుమంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొంటారని వెల్లడించారు. అనంతరం నేలకొండపల్లి మండలం చెన్నారంలో ఆర్ అండ్ బీ రోడ్ల శంఖుస్థాపన కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. కావున ఆయా మండలాల్లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో హాజరై మంత్రి పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

## బద్ది పోచమ్మ లాడ్జి అసోసియేషన్ నూతన కార్యవర్గం...!





రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం బద్దిపోచమ్మ వీధి ఆవరణలో మంగళవారం రోజున బద్ది పోచమ్మ లాడ్జి అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగినది ఇట్టి నూతన కార్యవర్గ సభ్యులుగా నూతనంగా గౌరవ అధ్యక్షులుగా బీ ప్రతాప రామకృష్ణ, అధ్యక్షులు గా బీ జయ్యారపు శ్రీధర్,ప్రదాన కార్యదర్శి గా బీ గూడెల్లి శ్రీనివాస్,కోశాధికారి గాబీ రేగుల శివప్రసాద్,ఉపాఅధ్యక్షులుబీ మంత్రి రమేష్, పొన్నం నర్సయ్య, కొప్పుల వెంకటేష్.కార్య వర్గ సభ్యులుబీరేగుల లక్ష్మినారాయణ,గుమ్మడి కుమార్,నల్లగట్ల మాధవ్,ఆరే రాజు,సత్యసాయి మహేందర్,రేగుల నిఖిల్ రాజా,దూస సాయి,అందె రాకేష్,బుగ్గరాపు రాజు,కందుకూరి లింగమూర్తి,కోడూరి రమేష్,మామిండ్ల పర్శరాములు,బైరి మల్లేశం,గంజి రాజిరెడ్డి, లుగాఎన్నికయ్యారు.

## జర్నలిస్ట్ పై దాడి చేసిన వారిని కటినంగా శిక్షించాలి

### సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ డిమాండ్



**పెద్దపల్లి టౌన్ మార్చి 12 అక్షరం న్యూస్**
మంచిర్యాల జిల్లా చెన్నూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దళిత జర్నలిస్ట్ కునుకుంట్ల వెంకటరాజ్ పై దాడి చేసిన వారిని కటినంగా శిక్షించాలని సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాస్తవాలను రాస్తే దాడులు చేస్తారా బెదిరిస్తరా సంపుతరా అని మండిపడ్డారు ప్రజాస్వామ్యంలో వాస్తవాలను బయటపెట్టడానికే విలేకర్లు ఉన్నారని ప్రభుత్వ బియ్యాన్ని అమ్ముకునే కాంట్రాక్టర్ లపై కట్టడి చేయాలని విలేకరులు రాస్తే దానిని కంట్రోల్ చేయాల్సింది పోయి తిరిగి దాడి చేయడం ఏమిటనీ ప్రశ్నించారు దాడి చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుతో పాటు అటెంప్ట్ టు మర్డర్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్ పెద్దపల్లి జిల్లా నాయకులు దుర్గం విశ్వనాథ్ దూత రాజు చీమల ఆనంద్ దుర్గం వెంకట నర్సయ్య తదితరులు పాల్గొన్నారు

## కరీంనగర్ కాంగ్రెస్ ఎంపీ సీటు ప్రవీణ్ రెడ్డి కే కేటాయించాలి

### కాంగ్రెస్ పార్టీ నాయకులు పచ్చునూరి కరుణాకర్



**హనుమకొండ/భీమదేవరపల్లి/మార్చి 12 (అక్షరం న్యూస్):**
రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్ రెడ్డికి కరీంనగర్ ఎంపీ టికెట్ కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు పచ్చునూరి కరుణాకర్ మంగళవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని పేర్కొన్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ములుకనూరు సహకార సంఘం అధ్యక్షులుగా సుమారు 40 ఏండ్లు రైతులకు సేవలందించిన ఆయనకు సౌమ్యుడిగా పేరుంది. గతంలో హుజురాబాద్ పాత తాలూకాలో ప్రవీణ్ రెడ్డి తండ్రి విశ్వనాథ రెడ్డి సైతం రాజకీయాల్లో కొనసాగారు. తండ్రి బాటలో కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆయన 2009 లో హుస్నాబాద్ ఎమ్మెల్యే గెలుపొంది ఎమ్మెల్యేగా ఆయన ప్రజల మన్ననలు పొందారన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సీటు కేటాయిస్తే తప్పకుండా భారీ మెజారిటీతో గెలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## విజయ సంకల్ప సమ్మేళనంకు తరలి వెళ్లిన బీజేపీ శ్రేణులు

**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), మార్చి 12:**
హైదరాబాదులో ని ఎల్బీ స్టేడియంలో జరిగే బీజేపీ విజయ సంకల్ప సమ్మేళనంకు మండలం నుండి బీజేపీ శ్రేణులు మంగళవారం అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. విజయ సంకల్ప సమ్మేళనంకు కేంద్ర హోం శాఖ మంత్రి అమి త్ షా ముఖ్య అతిథిగా హాజరవుతండగా, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అధ్యక్షత వహించనున్నారు. విజయ సంకల్ప సమ్మేళనంకు తరలి వెళ్లిన వారిలో బీజేపీ మండల అధ్యక్షుడు పుప్పాల వేణుకుమార్, జిల్లా కార్యదర్శి వల్లాల ఉపేందర్, మం. ద వెంకటేష్ యాదవ్, కావటి ముత్యాలు, కోడెల యాదగిరి, పాశం వెంకట రెడ్డి, వాసుదేవ రెడ్డి, రంజిత్. వెంకటేష్, సత్తి రెడ్డి, అఖిల్ తదితరులు ఉన్నారు.



## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ




**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్), మార్చి 12:**
మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి స్టేషన్ సభ్యులు మంగళవారం పరీక్ష ప్యాడ్లతో పాటు పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పదవ తరగతి వార్షిక పరీక్షలో పాఠశాల నుండి ప్రథమ స్థానం పొందిన వారికి బి.శౌరెడ్డి స్మారకార్థం రూ.5 వేల నగదు బహుమతీ అందజేస్తామని లయన్స్ క్లబ్ మహిళ సభ్యురాలు తెరిసా రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు శంకర్ రెడ్డి, మర్కా యాదిరెడ్డి, కూరెల్లి పెద్ద ఉపేందర్, గంద్ర శ్రీకాంత్, లక్ష్మణ్, అనిల్ కుమార్, కర్మికొండ ప్రదీప్ కుమార్, శ్రీనివాస రెడ్డి, శ్యాం శెట్టి శంకరయ్య, ఉపాధ్యాయులు నాగభూషణం, యాకయ్య తదితరులు పాల్గొన్నారు

## అభిమానంతో పులిహోర పంపిణీ చేసిన ఓదెల నరేష్.....!

### కొండ దేవన్న పుట్టినరోజు సందర్భంగా 21 యాచకులకు పులిహోర పొట్లాల పంపిణీ చేసిన వికలాంగులు నరేష్.





**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, మార్చి - 12 (అక్షరం న్యూస్):**
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణానికి చెందిన తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంగం అధ్యక్షుడు కొండ దేవయ్య పుట్టినరోజు సందర్భంగా 21 యాచకులకు పులిహోర పంపిణీ చేసిన మధ్యతరగతి కుటుంబనికి చెందిన వికలాంగుడు ఓదెల నరేష్ కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్శకుర్తి గ్రామానికి చెందిన ఒక మధ్యతరగతి కుటుంబనికి చెందిన వికలాంగుడు ఓదెల నరేష్
మంగళవారం రోజున కొండ దేవన్న పుట్టినరోజు సందర్భంగా వేములవాడ రాజన్న ఆలయంలో వృద్ధులకు వికలాంగులకు నా వంతుగా కొండ దేవన్న మీద ప్రేమ అభిమానం తో వికలాంగుడు ఓదెల నరేష్ 21మందికి పులిహోర పంపిణీ చేసి తన గొప్ప మనసును చాటుకున్నాడుకలాంగుడు నరేష్ తల్లిదండ్రులు వృద్ధులు అయినా కానీ కొండ దేవన్న పై ప్రేమ అభిమానం తో ప్రతి సంవత్సరాము దేవన్న పుట్టినరోజు సందర్భంగా ఏదో రకమైన సేవ కార్యక్రమం చేస్తూనే ఉంటాడు.

# శీనన్న నేతృత్వంలో అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

## కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి
## కాంగ్రెస్ శ్రేణుల ఇళ్లకు వెళ్లి ఆత్మీయ పలకరింపులు





**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / మార్చి 12/ అక్షరం న్యూస్:/**

కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని మంత్రి పొంగులేటి శీనన్న చొరవతో మరింత లబ్ధి చేకూరుతుందని కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన తిరుమలాయపాలెం మండలంలో ముమ్మరంగా పర్యటించారు. తొలుత కాంగ్రెస్ నాయకులు ఎడ్లపల్లి గోపాలకృష్ణ నివాసానికి వెళ్లి ఆత్మీయంగా పలకరించారు. తాటికొండ కిరణ్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి అక్కడే మధ్యాహ్న భోజనం చేశారు. ఆ తర్వాత పాతర్లపాడులో నేలమర్రి రామచంద్రు ఇంట నూతన వధూవరులను ఆశీర్వదించారు. జిల్లా నగేష్ గౌడ్ ఇంటికి వెళ్లి.. యోగక్షేమాలు తెలుసుకున్నారు. హస్నాబాద్ గ్రామంలో తిరుపతమ్మ గుడిలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. పైనంపల్లి జూపెడ కాకరకాయిలో సమావేశాలు..అనంతరం పైనంపల్లి లో కాంగ్రెస్ నేత గండ్ర గోపాలరావు నివాసంలో జూపెడలో వనవాసం నరేందర్ రెడ్డి, కాకరవాయిలో గూడూరు ఉపేందర్ నివాసాల్లో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా పొంగులేటి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను వంద శాతం అమలు చేసేలా పాలన సాగుతోందని తెలిపారు. మహిళలు రైతులు వ్యవసాయ కూలీలు, విద్యార్థులు, యువతీ యువకులకు అర్హత మేరకు లబ్ధి జరిగేలా విజయవంతంగా అడుగులు పడుతున్నాయని అన్నారు. మన మంత్రి పొంగులేటి శీనన్న ఏ సమస్య వచ్చినా.. అందరికీ అండగా నిలుస్తారని అభయమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో జెడ్పిటిసి బెల్లం శ్రీను కాంగ్రెస్ నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి చావా శివరామకృష్ణ, కొప్పుల అశోక్ గుగ్గిళ్ళ అంబేద్కర్ పోలేపొంగు సంజీవులు బత్తుల రవికుమార్ పోట్ల ప్రవీణ్ సైఫుద్దీన్ ఊర వెంకటేశ్వర్లు గుండెబోయిన ముత్తయ్య ఉప్పునూతల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న మొబైల్ని కనిపెట్టి అప్పగించిన ఎన్టిపిసి ఎస్ ఐ



**జ్యోతి నగర్ మార్చ్ 12 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

స్థానిక మాతంగికాలనీలో నివాసముండే తాళ్లపల్లి దుర్గ ప్రసాద్ తన యొక్క వన్ ప్లస్ ఫోన్ గత నెలలో ఎన్టిపిసి ఏరియాలో పోగుట్టుకోగా ఆయన చేసిన ఫిర్యాదు మేరకు ఎన్ టి పి సి పోలీస్లు సి ఈ ఐ ఆర్‌పోర్టల్ సహాయంతో ఫిర్యాది యొక్క మొబైల్ను గుర్తించి అట్టి వ్యక్తికి అప్పగించామని ఎన్టిపిసి ఎస్ఐ ఉదయ్ కిరణ్ తెలిపారు.. ఎవరైనా తమ యొక్క మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న లేక దొంగలించబడిన CEIR పోర్టల్ లో వారి యొక్క వావిరాలు నమోదు చేసుకొని లేక నేరుగా పోలీస్ స్టేషన్కి వచ్చి ఫిర్యాదు ఇవ్వగలరని ఉదయ్ కిరణ్ సూచించారు

# రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి...

## వైరా శాసనసభ్యులు మాలోతు రాందాసు నాయక్



**ఖమ్మం/ వైరా మార్చి 12 (అక్షరంన్యూస్)**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ అన్నారు. సోమవారం వైరా రిజర్వాయర్ సాగునీరు త్రాగునీరు అనుసంధానం కోసం సీతారామ ప్రాజెక్టు కాలువకు 100 కోట్లు నిధులు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తెలిపారు. ఈ పనులను ప్రారంభించేందుకు వైరా రిజర్వాయర్ ఆనకట్ట వద్ద బుధవారం రోజు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేయుచున్నారని ఎమ్మెల్యే తెలిపారు. వైరా రిజర్వాయర్కు సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను నింపటం వలన ఈ ప్రాంత రైతులకు సాగునీరు 12 మండలాలకు త్రాగునీరు అందుతుందని తెలిపారు. రిజర్వాయర్ ఆనకట్ట వద్ద శంకుస్థాపన సభ స్థలాన్ని ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ పరిశీలించి యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తిచేయాలని కోరారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా వైరా రిజర్వాయర్ను అనుసంధానం చేయడంతో నిత్యం రిజర్వాయర్ కు పూర్తిస్థాయి నీటిమట్టం ఉంటుందని తెలిపారు. ఈ ప్రాంత రైతుల కల సాకారం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా నాయకులు దాసరి డానియల్, వెంకట నర్సిరెడ్డి, బొర్రా రాజశేఖర్, మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ , కట్ల రంగారావు,కట్ల సంతోష్, పమ్మి అశోక్, మచ్చ బుజ్జి,సీతరాములు,దొడ్డ పుల్లయ్య, ఇరిగేషన్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# రంజాన్ సంధర్భంగా నిత్యావసర సరకుల పంపిణి



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ ) మార్చి 12:**

రంజాన్ మాసం ప్రారంభ మైన సందర్భంగా జనగామ గిరిగడ్డ లో మహమ్మద్ జమాల్ షరీఫ్ అడ్వకేట్ , ఏక్ మీనార్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో మంగళవారం200 మంది ముస్లింలకు నిత్యావసర సరకులు అంద జేశారు. ఈ సందర్భంగా జమాల్ శరీఫ్ మాట్లాడుతూ రంజాన్ నెల ఒక పవిత్రం మైన నెల రోజు ల పాటురంజాన్ ఉవాసలు జరుగుతాయని తెలిపారు, ముస్లింలు ఉపవాసం చాల పవిత్రమైన నెలఅన్నారు, నవాజ్ పాటు దానంఎక్కువ చేస్తారు, ఈ నెలలో ముస్లిం పేద ప్రజలకు నిత్యవసర సరుకులు పంపిని చేస్తారని తెలిపారు , ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ లీడర్ పీసీసీ మెంబెర్ శ్రీనివాస్ రెడ్డి , మాజీ కౌన్సిలర్ మేడ శ్రీను ,అడ్వకేట్ , సల్మాన్ తదితరు లు పాల్గొన్నారు

# అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

**ఖమ్మం/తల్లాడ మార్చి 12 (అక్షరంన్యూస్)**

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని తల్లాడ పోలీసులు సోమవారం తెల్లవారుజామున పట్టుకున్నారు. మల్లారం చెందిన పూనాటి రామారావు డీలర్ అనే షాపు నుండి అక్రమంగా రేషన్ బియ్యం తరలి వెళ్తుంటే విశ్వాసనీయ సమాచారం మేరకు పోలీసులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆయనతోపాటు డ్రైవర్ మరో వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కొండలరావు తెలిపారు. స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని సివిల్ సప్లై అధికారులు పంచనామా నిర్వహించారు.



# దివ్యాంగులను సదరం క్యాంపుకు తీసుకెళ్లిన సునీతమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ



**మెదక్, బ్యూరో, హత్నూర ,మార్చ్,12( అక్షరం న్యూస్):**

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోనిదివ్యాంగులకై దిక్సూచి యాత్రలో భాగంగా మంగళవారం హత్నూర మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 12 మంది దివ్యాంగులకు స్లాట్ బుక్ చేయించి సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించే సదరం క్యాంపుకు తీసుకెళ్లినట్లు సునీతమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు బి.వి.శివశంకర్ రావు మాట్లాడుతూ ఈనెల 5వ తేదీ నుండి హత్నూర మండలంలో చేపట్టిన దివ్యాంగుల సదరం క్యాంపు దరఖాస్తు స్వీకరణ కార్యక్రమానికి 38 దరఖాస్తులు వచ్చాయన్నారు.మొదటి విడతలో భాగంగా ఈరోజు మంగళవారం 12 మందికి సదరం క్యాంపుకు తీసుకెళ్లడం జరిగిందన్నారు. మిగిలిన వారిని వచ్చేనెల జరిగే సదరం క్యాంపు తీసుకెళ్తామని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రత్యేకంగా దివ్యాంగుల కొరకు సునీతమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ అండగా ఉంటుందని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మచ్చ నరేందర్ రవిసాయి కుమార్ గౌడ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రాజెక్టు లో రైల్వే గతి శక్తి కార్గో టెర్మినల్ ప్రారంభం

## వర్చువల్ ద్వారా ప్రధానమంత్రి మోడీ



**జ్యోతి నగర్ మార్చ్ 12 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

రామగుండం ఎన్టిపిసి తెలంగాణ ప్రాజెక్టులో బొగ్గు రవాణాను సులభతరంగా అందించేందుకు ఏర్పాటుచేసిన దక్షిణ మధ్య రైల్వే గతి శక్తి కార్గో టెర్మినల్ ను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ ద్వారా ప్రారంభించారు, ఎన్ టి పి సి తెలంగాణ ప్రాజెక్టు మొదటి దశకు చెందిన 16 00మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరిపే ప్రాజెక్టులో రైల్వే వ్యాగన్ల ద్వారా అందించే బొగ్గు రవాణాను మరింత వేగతరం చేసేందుకు ప్రధానమంత్రి గతి శక్తి మల్టీ మోడల్ కార్గో టెర్మినల్ను ఏర్పాటు చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మంగళవారం

చేపట్టిన దేశవ్యాప్తంగా రైల్వేకు చెందిన పలు కొత్త రైళ్లు, కార్గో టెర్మినల్ ల ను జాతికి అంకితం చేశారు. దీంతోపాటు ఎన్టిపిసి తెలంగాణ ప్రాజెక్ట్ గతి శక్తి కార్గో టర్మినల్ కూడా జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా ఎన్ టి పి సి తెలంగాణ ప్రాజెక్టులో ఉద్యోగులు అధికారులు ప్రధానమంత్రి వర్చువల్ జాతికి అంకితం చేసే కార్యక్రమాన్ని తిలకించేందుకు ప్రత్యేక ఎల్ఈడి స్క్రీన్ లతో వేదిక ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎన్టీపీసీ ఈ డి కేదారి రంజన్ పాండు తెలంగాణ ప్రాజెక్టు జిఎం జిబి సురేష్, ఏజీఎం హెచ్ఆర్ విజయ్ కుమార్ సిక్ ధర్, గుర్తింపు కార్మిక సంఘం ఇంచార్జ్ అధ్యక్షుడు విజేందర్ రెడ్డి ఇన్చార్జి ప్రధాన కార్యదర్శి కందుల స్వామి తోపాటు రైల్వే అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.



# జాతీయ ఎస్ సి కమీషన్ సభ్యులుగా బాద్యతలు స్వీకరించిన వడ్డెపల్లి రాంచందర్.





**జ్యోతి నగర్ మార్చ్ 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపతి ముర్ము ఉత్తర్వుల ద్వారా భారతరాజ్యాంగ స్వయం ప్రతి పత్తి కలిగిన జాతీయ ఎస్.సి కమీషన్ సభ్యులుగా వడ్డెపల్లి రాంచందర్ మంగళవారం పదవీ భాధ్యతలు స్వీకరించారు. డిల్లీలోని లోక్ నాయక్ భవన్ ఐదవ అంతస్థులో ఆయన కార్యకలాపాలు పదవి బాధ్యతలు చేపట్టారు. మూడేళ్ళ పాటు కొనసాగే ఈ పదవి రాష్ట్రపతి మరియు పార్లమెంటుకు అనుసంధానంగా కొనసాగనుంది. దేశం మొత్తం మీద చైర్మన్, వైస్ చైర్మన్ల తర్వాత నియమించబడే ముగ్గురు సభ్యులకు గాను ఒకరు మన తెలంగాణా రాష్ట్రం నుండే అవకాశం దక్కడం అందునా రామగుండం పారిశ్రామిక ప్రాంతనుండి అవకాశం దక్కడం పట్ల పలు పక్షాల శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎన్టిపిసి రామగుండం లో ఉద్యోగం చేస్తున్న వడ్డేపల్లి రామచందర్ గోదావరిఖని నివాసి. మూడు రోజుల క్రితం ఆయనను ఎస్సీ జాతీయ కమిషన్ సభ్యులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. పబ్లిక్ సెక్టార్ సంస్థలైన సింగరేణి, ఎన్టిపీసీ, ఆర్ఎఫ్ సి ల్ మరియు ఇతర ప్రభుత్వ సంస్థల సంఘటిత, అసంఘటిత ఉద్యోగ, కార్మిక వర్గాల సమస్యల సత్వర పరిష్కారాలు లభించనున్నది. వడ్డెపల్లి బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి ఎన్టీపీసి అడిషనల్ ఎన్బిసి మెంబర్ రామనాథ్ గణేష్, పూర్వ ఎస్ సి కమీషన్ సభ్యులు కె. రాములు, రామగుండం ప్రాంతం నుండి రావుల రాజేందర్, బాస్కర్ రెడ్డి, సాగర్ రాజు, తోటవేణు, గాలిపెల్లి తిరుపతి, వడ్డెపల్లి శంకర్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మాల మహానాడు క్యాలెండర్ ఆవిష్కరణ

**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) మార్చి 12:**

జనగామ జిల్లా మాల మహానాడు 2024 సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ మంగళవారం రఘునాథపల్లి మండల కేంద్రంలోని జడ్పీటీసీల ఫోరం జనగామ జిల్లా అధ్యక్షులు, స్థానిక జడ్పిటిసి బొల్లం (మణికంఠ)అజయ్ ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. అదేవిధంగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలోని స్థానిక ఎస్సై బొల్లం వినయ్ కుమార్, స్టేషన్ ఘనపూర్ ఎంపీపీ కందుల రేఖ గట్టయ్య చేతులమీదుగా 2024 మాల మహానాడు క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో యువజన కాంగ్రెస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు నీలం యువరాజ్, జిల్లా చైర్మన్ ఎడ్ల భాస్కర్ మాల మహానాడు నాయకులు గునిగంటి శేఖర్, గునిగంటీ నరేష్ రాసమల్ల మల్లేష్, గడెం శివ, రాసమల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలను మభ్యపెట్టే అంకెల గారడి ఊహాజనిత మున్సిపల్ బడ్జెట్

- కొత్తగూడెం ప్రజల డిమాండ్లను తీర్చే బడ్జెట్ కాదు, ఆస్తి మూరెడు ఆశ బారెడుగా మన బడ్జెట్ లా ఉంది
- సంత టెండర్లలో జరిగిన వాస్తవ ఆదాయాన్ని రాబట్టడంలో అధికార యంత్రాంగం పూర్తిగా విఫలం
- మున్సిపాలిటీలో స్క్రాప్ వేలంవేసి ఆదాయ పట్టికలో చూపలేదు 10 వ వార్డ్ కౌన్సిలర్ : మునిగడప పద్మ డిమాండ్



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మార్చి.12/ అక్షరం న్యూస్‌బీ కొత్తగూడెం మున్సిపాలిటీలో ప్రవేశపెట్టిన 2024- 25 బడ్జెట్ ప్రజలను మభ్య పెట్టే అంకెలగారెడీ , ఊహాజనిత బడ్జెట్ గా ఉన్నదని, ఇది ప్రజల ఆకాంక్షలను, డిమాండ్లను తీర్చే బడ్జెట్టు గా లేదని పదో వార్డు సిపిఐ కౌన్సిలర్ మునిగడప పద్మ ఆరోపించారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాల్లో జరిగిన బడ్జెట్ సమావేశాల్లో పాల్గొని ఆమె మాట్లాడుతూ 2023 -24 అంచనా రాబడి రూ 652 .28 లక్షలుచూపించి ,కేవలం రూ 358.30 లక్షల ఆదాయాన్ని మాత్రమే రాబట్టారని ఇది అంచనాలకు తగ్గట్టుగా మున్సిపాలిటీ ఆదాయాన్ని సమకూర్చుకోవడంలో అధికారులు, అధికార ప్రజాప్రతినిధులు విఫలమయ్యారని ఆమె ప్రశ్నించారు .గత రాష్ట్ర ప్రభుత్వం నుండి రూ 400 లక్షల రూపాయల ఆదాయాన్ని అంచనా వేసుకొని ఒక్క రూపాయి కూడా ఆదాయాన్ని రాబట్టుకోవడంలో పాలక పక్షం విఫలమైందని ఆరోపించారు .గత ఎమ్మెల్యే ,ఎంపీ, ఎమ్మెల్సీ తమ కోటాలో ఒక్క రూపాయి కూడా నిధులను కేటాయించలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు .గత రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా కొత్తగూడెం మున్సిపాలిటీ కేటాయించడంలో శ్రద్ధ చూపలేదని, కాస్త ,కూస్తో డిస్టిక్ మినరల్ ఫండ్, ఫైనాన్స్ నిధులు ,రాకపోతే ఒక్క రోడ్డు ,ఒక్క కాల్వ కూడా అభివృద్ధి జరిగి ఉండేది కాదని గుర్తు చేశారు .అలాగే పట్టణ ప్రగతి ,స్వచ్ఛభారత్ నిధులు రాకపోతే ఒక్క మున్సిపల్ జనరల్ ఫండ్ నుండే కార్మికుల జీతాలు ,వేతనాలు ఇవ్వలేని పరిస్థితి కొత్తగూడెం మున్సిపాలిటీకి ఉండేదని, పట్టణ ప్రజలపై భారం మోపకుండా, కొత్తగూడెం మున్సిపాలిటీ ఆదాయాన్ని పెంచుకోవాల్సిన అవసరం ఉన్నదని, పట్టణంలోని మేధావుల నుండి విద్యావంతుల నుండి దాతల నుండి అభిప్రాయ సేకరణ చేసి ఆదాయ మార్గాలను అన్వేషించాలని సూచించారు. అలాగే 2023 -2024 సంబంధించిన దిన సరి మార్కెట్, సంత టెండర్లలో జరిగిన వాస్తవ లావాదేవీలను ,టెండర్ల వల్ల వచ్చిన ఆదాయాన్ని గుత్తేదారుల నుండి రాబట్టడంలో అధికార యంత్రాంగం పూర్తిగా వైఫల్యం చెందారని ఆరోపించారు .అధికారులు ,ప్రజాప్రతినిధులు మున్సిపల్ అభివృద్ధి కోసం ప్రశ్నించడం మానేస్తే మున్సిపాలిటీ ఎలా అభివృద్ధి చెందుతుందని ప్రశ్నించారు. గతంలో కొత్తగూడెం మున్సిపాలిటీలో స్క్రాప్ వేలంవేసి విక్రయించి దీనికి సంబంధించిన ఆదాయాన్ని ఆదాయ పట్టికలో చూపకపోవడం అర్థమేమిటని ఆమె ప్రశ్నించారు .పచ్చదనం ,పరిశుభ్రత పేరుతో మొక్కలు నాటడానికి కోట్లాది రూపాయలు ఖర్చు చేసి మొక్కలు వేశారని, ఇప్పుడు ఆ మొక్కలు పట్టణంలో ఎక్కడెక్కడ ఎన్ని బ్రతికున్నాయో అధికారులు లెక్క చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు .మొక్కలు పెట్టే ప్రతి రూపాయి కిన్నెరసాని మంచినీళ్లకు పెట్టుంటే ఇవాళ మంచినీటి ఎద్దడి కొత్తగూడెం ప్రజలకు ఉండేది కాదని ఆమె తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్ ఏఏ రంగాలకు ఎంత ఖర్చు పెట్టారు క్లారిటీ లేకుండా గజిబిజి గందరగోళం బడ్జెట్గా ఉందే తప్ప వాస్తవ బడ్జెట్ గా లేదని ఆమె విమర్శించారు .ఈ బడ్జెట్ పై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మున్సిపల్ ఇంచార్జ్ అడిషనల్ కలెక్టర్ యం. విద్యాచందన మాట్లాడుతూ కొత్తగూడెం పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు 100 కోట్ల నిధులను సమీకరించినందుకు ప్రభుత్వంతో స్థానిక శాసనసభ్యులతో ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆమె వివరించారు .ఇంటి పన్నులకు రాయితి ఇవ్వడం ద్వారా మొండిబకాయలను వసూలు చేసుకుని అలాగే కిన్నెరసాని మంచినీటి పంపు బిల్లులను మొండి బకాయిలు ఉంటే రాయితీ ద్వారా రికవరీ చేసుకొని దానిలో మున్సిపల్ కౌన్సిలర్ల సహకారాన్ని తీసుకొని మున్సిపల్ ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు. మొత్తానికి రూ 62 .67 లక్షల ముగింపు ఆదాయాన్ని చూపించి అంచనాల సవరణ బడ్జెట్ను ఆమోదించారు. మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతామాలక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మున్సిపల్ కమిషనర్ టీ శేషాంజన స్వామి, డి ఈ రవి, మేనేజర్ సత్యనారాయణ, ఏఈలు రాము సాహితి, కౌన్సిలర్లు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాగంపేట నీటి సమస్యలపై ఎమ్మెల్యే మేడి పల్లి సత్యం కు వినతి పత్రం సమర్పించిన ఎంపీటీసీ సింగిరెడ్డి కృష్ణారెడ్డి



చొప్పదండి/ కరీంనగర్,మార్చి 12 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం రాగంపేట గ్రామంలో పర్యటనకు వచ్చిన చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం కి స్థానిక ఎంపీటీసీ, చొప్పదండి మండల ఎంపీటీసీ ఫోరమ్ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి రాగం పేట గ్రామ సాగు, త్రాగు నీటి సమస్యలు తీర్చాలని వినతి పత్రం సమర్పించారు.శనగ కుంట సమీపంలోని లక్ష లీటర్ల ఉపరితల ట్యాంక్ శిథిలావస్త కి చేరిందని నూతన టాంక్ నిర్మాణానికిఆదేశించాలని కోరారు.అదేవిధంగా రాగంపేట బీరంపల్లి వద్ద గల ఎల్లంపల్లి పైప్ లైన్ గేట్ వాల్వ్

రిపేర్ చేయించి కోమటికుంటను నీటితో నింపాలని కోరారు. లేనట్లయితే రాగం పేట లోని ఎస్ సి కాలనీ తో పాటు ఇతర బజార్లకు త్రాగు నీరు అందదని, దాని తో పాటు కోమటి కుంట కిందగల 200 ఎకరాల ఆయకట్టు కు నీరు అందదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఇందుకు శాసన సభ్యులు మేడిపల్లి సత్యం సానుకూలంగా స్పందించారని కృష్ణా రెడ్డి తెలిపారు.

# 10వ తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

- ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి
- జడ్.పి.హెచ్.ఎస్ బాలుర 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం

చొప్పదండి /కరీంనగర్, మర్చి 12 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణం లోని జెడ్పిహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాల లో పదోతరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రధానోపాధ్యాయులు వి.రాజిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాలలో ముందుకు వెళ్లాలని,అలాగే ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకొని దానికనుగుణంగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన అతిథులు మండల విద్యాధికారి అంబటి వేణుకుమార్ మాట్లాడుతూ విద్యార్థులంతా కృషిచేసి 100% ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఈ పాఠశాలకు ఎంతో ఘనమైన చరిత్ర ఉందని ఎక్కువ మంది విద్యార్థులు పది జీపీఏ సాధించాలని కోరారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకుని మహిళా ఉపాధ్యాయ సిబ్బందిని హాస్టల్ వార్డెన్ సత్యం, హాస్టల్ విద్యార్థులు ఘనంగా సత్కరించారు. చివరగా విద్యార్థిని,విద్యార్థులు సంస్కృతి కార్యక్రమాల్ని ప్రదర్శించారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పాఠశాల ఉపాధ్యాయులు రబియా బాసిరి, జలపతి, జలీల్, పుష్పలత, శారద, సత్యనారాయణతో పాటు మిగతా ఉపాధ్యాయ సిబ్బంది, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, భవిత సిబ్బంది, యం. ఆర్. సి సిబ్బంది పాల్గొన్నారు.





# ముస్లిం సోదరులకు రంజాన్ మాస ప్రారంభ శుభాకాంక్షలు

### 26 వ వార్డు హనుమాన్ బస్తీ మస్జిదే మహమ్మదియ లో ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే: కునంనేని

భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మార్చి.12/ అక్షరం న్యూస్‌బీ ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ మాస ప్రారంభ శుభాకాంక్షలు అని కొత్తగూడెం ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు తెలిపారు. కొత్తగూడెం పట్టణ 26 వ వార్డులో రంజాన్ మాస ఉపవాస దీక్షల సందర్భంగా హనుమాన్ బస్తి మహమ్మదీయ మసీదులో కాంగ్రెస్ పార్టీ పట్టణ యూత్ వర్కింగ్ ప్రసిడెంట్ మొహమ్మద్ దావుద్, మహమ్మద్ యూసుఫ్ ఖాన్, ఎండ శ్రీకాంత్, పాక ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు హాజరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కునంనేని మాట్లాడుతూ ముస్లీములకు రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనదని, ముస్లీం సోదరులు రంజాన్ మాసంలో కఠిన నియమ నిష్టలతో ఉపవాసదీక్షలు కొనసాగిస్తూ అల్లాను ప్రార్థిస్థారని, ఈ మాసంలో ప్రతి ఒక్కరూ పేద ముస్లీం కుటుంబాలు పస్తులతో ఉండకుడదనే సదుద్దేశంతో ఆర్జించిన మొత్తంలో కొంత భాగాన్ని వితరణగా ఇవ్వడం ఆనవాయితిగా వస్తుందన్నారు. అనంతరం రంజాన్ ఉపవాస దీక్షల ప్రారంభం సందర్భంగా ముస్లీంలకు శుభాకాంక్షలు తెలిపారు. నమాజ్ అనంతరం ఉపవాసదీక్షలు వీడిన 300 మందికిపై ముస్లీంలకు భోజన వసతి కల్పించారు. ఈకార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె .సాబీర్ పాషా, అబిద్, నయిమ్ ఖురేషి, కాంగ్రెస్ టిపిసిసి ఏ బ్లాక్ మెంబర్ జెబి శౌరి, ఎం డి గౌస్, షఖీల్, రాజకీయ ప్రముఖులు, బస్తీ వాసులు ప్రజా ప్రతినిధులు, పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# శివ కేశవ ఆలయం అర్చకులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై అర్చకుల నిరసన

- చొప్పదండి శివాకేశవ ఆలయ అర్చకులపై అనుచిత వ్యాఖ్యలు,
- అర్చకులు దొంగలు అని అన్న
- కొందరిపై నిరసన వ్యక్తం చేసిన అర్చకులు
- అర్చకులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని అర్చకుల డిమాండ్



చొప్పదండి/ కరీంనగర్, మార్చి 12 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చోప్పదండి శివకేశవ స్వామి ఆలయ పరంపర అనువంశిక అర్చాకులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కోందరి తీరుపై అర్చకులు, వారి కుటుంబ సభ్యులు ఆలయం ముందు నిరసన వ్యక్తం చేశారు.అనుచిత వ్యాఖ్యలు చేసిన వారికి హరిహరులు తగిన బుద్దిని ప్రసాదించాలని శివ కేశవులకు అభిషేకం చేసి స్వామి వార్లకు వినతిపత్రం అందజేశారు..అర్చకులను నిందించటం అంటే భగవంతుణ్ణి నిందించటము కంటే ప్రమాదకరమని వైదిక ధర్మం చేపుతుందని ధర్మమార్గంలో అర్చకులు నిరసన కార్యక్రమం చేపట్టారు.పదకోండు వందళ ఏళ్ళుగా చోప్పదండి శివకేశావాలయంలో జనగామ,సింహాచలం వంశస్థులు ఆలయ అర్చన పరంపరంగా చేస్తున్నారని,శివారాత్రి బ్రహ్మోత్సవాలు జరుగుతున్న సమయంలో ఆలయ జాతర ఉత్సవాలు నిర్వహణ కమిటి అభివృద్ధి కమిటీ సమావేశం ను ఆదివారం నిర్వహించారని,అందులోని కొంత మంది అర్చకులపై అనుచిత వాఖ్యలకు పాల్పడ్డారు. అర్చకులు దోంగలని ఓకరు వ్యాఖ్యానించారని,దీనిని ఏవరు కూడా దానిని ఖండించలేదని,ఆలయ అనువంశీక అర్చకులు వందల ఏళ్ళనుండీ స్వామి వారి సేవలో తరిస్తున్నారు.నిందచేసిన వారు భగవత్ సన్నదిలో బహిరంగ క్షమాపణ చేప్పాలని అనువంశిక అర్చకులు డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమానికి చొప్పదండి బ్రాహ్మణ అర్చాక సంఘం తోపాటు ఆలయ ముదిరాజ్ పల్లకి సేవ కమిటీ.నాయిబ్రాహ్మణ రజక సేవకమిటిలు మద్దతు పలికాయి.ఈ విషయంలో న్యాయపరంగా పోరాటం చేయాటానికి వేనుకాడబోమని..రేండు రోజుల్లో భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తామని అర్చాకులు తేలిపారు. ఈ కార్యక్రమంలో శివాలయం అర్చకులు జనగామ సత్యనారాయణ కేశావాలయం అర్చకులు సింహాచలం ప్రభాకరచార్యులు జిల్లా ధూపదీప నైవేద్య అర్చక సంఘం అధ్యక్షుడు నాగరాజు సంపత్ జనగామ రాఘవులు సింహాచలం మురళి సింహాచలం జగన్ సింహాచలం హరిణ్ సింహాచలం రాము సింహాచలం కన్నయ్య బలిజ మల్లికార్జున్ అర్చాక కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో ఆదర్శవంతమైన నియోజకవర్గంగా కొత్తగూడెం ను తీర్చిదిద్దుదాం

- సమిష్టి కృషితో సమస్యలని పరిష్కరించుకుందాం....
- పాల్వంచలో,కొత్తగూడెం లో ప్రారంభోత్సవం, శంకుస్థాపన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే బిజీ బిజీ
- 3 కోట్ల 36 లక్షల రూపాయల డిఎంఎఫ్టి నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే కునంనేని



భద్రాద్రి జిల్లా పాల్వంచ మార్చి.12 అక్షరం న్యూస్‌బీ అధికారులు, ప్రజలు, ప్రజా ప్రతినిధుల సమిష్టి కృషి, నిర్ణయాలతో నియోజకవర్గంలో సమస్యలన్నీ పరిష్కరించుకుందామని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని మంచికంటి నగర్, మసీదు గుట్ట, చింతల చెరువు, వెంకటేశ్వర హిల్స్ కాలనీ, బాపూజీ నగర్, నెహ్రూ నగర్, ప్రశాంత్ నగర్ కాలనీలో 3 కోట్ల 36 లక్షల రూపాయల డి ఎం ఎఫ్ టి నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధిలో ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుకున్నామని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం అందుబాటులో ఉంటానని ప్రజలకు హామీ ఇచ్చారు. అనతికాలంలోనే ప్రతి వార్డులో రహదారుల సౌకర్యం కల్పించేందుకు ప్రణాళిక రచించామని అన్నారు. తనపై నమ్మకంతో ఓట్లేసి గెలిపించిన ప్రజల సకల సౌకర్యాలు కల్పించేంతవరకు విశ్రమించనని హామీ ఇచ్చారు. పదికాలాలపాటు అభివృద్ధిపనులు నిలిచి ఉండేలా చేపట్టాలని, నిర్మాణాల్లో ఎలాంటి నాణ్యత లోపించినా ఉపేక్షించేదిలేదని, అధికారులు తరచుగా పనులు పర్యవేక్షించాలని సూచించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యత క్రమంలో రోడ్లు, డ్రైనేజిలు, కల్వర్టులు, ఇతర అభివృద్ధి నిర్మాణాలు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల మౌలిక అవసరాలైన రోడ్లు, డ్రైనేజీలు, త్రాగు నీరు, విద్యుత్ వంటి సౌకర్యాలు కల్పించేందుకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ తహసిల్దార్ వివేక్, మున్సిపల్ కమిషనర్ స్వామి, డీఎస్పీ, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాష, సిడిపిఓ, మున్సిపల్ డి ఈ, ఏ ఈ, పట్టణ ఎస్సై, ట్రాఫిక్ ఎస్ఐ, సానిటరీ ఇన్స్పెక్టర్, మిషన్ భగీరథ డి ఈ, సిపిఐ, కాంగ్రెస్ నాయకులు ఎర్రంశెట్టి ముత్తయ్య, ముత్యాల విశ్వనాథం, నాగ సీతారాములు, నూకల రంగారావు, వీశంశెట్టి పూర్ణచంద్రరావు, ఉప్పుశెట్టి రాహుల్, బండి నాగేశ్వరరావు, సుధాకర్, విశ్వేశ్వరరావు, అన్నారపు వెంకటేశ్వర్లు, శనగరపు శ్రీనివాస్, జకరయ్య, పాషా, దుర్గా మహేష్, విజయ్, మరియు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# నియోజకవర్గంలో పేదలకు కాలనీలు నిర్మించిన చరిత్ర సీపీదే

- పేదల సొంతింటికల సాకారం చేస్తా
- ప్రజాపాలన ధరఖాస్తుదారులందరికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరికి కృషి
- పాత కొత్తగూడెం లబ్దిదారులకు ఇండ్ల స్థలాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే : కునంనేని






భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /మార్చి.12/ అక్షరం న్యూస్ : పేదకుటుంబాలు కోరుకునే సొంతింటి కళను సాకారం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. పట్టణంలోని పాత కొత్తగూడెంలో 807మంది పేద కుటుంబాలకు ఒక్కొక్కరికి 75గజాల ఇండ్ల స్థలాలను మంగళవారం లబ్దిదారులకు అందజేసారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ పేదలు తమకు సొంతిల్లు కావాలని కోరుకుంటారని, దాన్ని నెరవేర్చే భాద్యత ప్రజా ప్రతినిధులుగా తమపై ఉంటుందని అన్నారు. నియోజకవర్గంలో పేదలకు ఇండ్ల స్థలాల కోసం పోరాడి అనేక కాలనీలు నిర్మించిన చరిత్ర సిపిఐదేనన్నారు. ప్రాజెక్టులు, హైవే రోడ్లు ఇతర ప్రభుత్వ నిర్మాణాల్లో ఇండ్లు కోల్పోయి నిర్వాసితులవుతున్న పేదలకు అండగా నిలబడి ప్రత్యామ్నాయ స్థలాలు, పరిహారంకోసం పోరాడి సాధించిపెట్టామని అన్నారు. ఇందిరమ్మ గృహాలకు అనేకమంది పెదలు ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్నారని, ప్రతి దరఖాస్తుకు అధికారులు, ప్రభుత్వం న్యాయం చేయాలనీ కోరారు. పేదలకోసం పాతకొత్తగూడెంలో కేటాయించిన స్థలంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసేందుకు కృషిచేస్తానని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి, డిఎస్పి రహమాన్, ఎమ్మార్వో పుల్లయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మున్సిపల్ కమిషనర్ శేశాంజనేయ స్వామి, పలువురు వార్డు కౌన్సిలర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి నిర్మూలనకు వైద్య సిబ్బంది సమిష్టిగ కృషి చేయాలి



భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ మార్చి.12/ అక్షరం న్యూస్బీ జిల్లాలో క్షయ వ్యాధి నిర్మూలనకు వైద్య సిబ్బంది సమిష్టిగా కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా.జేవీఎల్. శిరీష వైద్యాధికారులను సూచించారు . జాతీయ టీబి నిర్ములన కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ జేవిఎల్ .శిరీష జిల్లా వైద్యాధికారులతో కలెక్టరేట్ నందు గా డిఎం. హెచ్. ఓ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యాధికారులతో మాట్లాడుతూ.....టీబీ వ్యాధిని గుర్తించేందుకు ప్రజెంటివ్ ట్రీట్మెంట్, నోటిఫికేషన్ ,డిబిటి, టిబి.పిపి.టి, మరియు కాంటాక్ట్ టెస్టుల ను పెంచాలని , మన జిల్లా యొక్క టీబి నిర్ములన రేటును 89 నుండి 90 కి పైగా పెంచాలని , అదేవిధంగా క్షయ వ్యాధి నిర్మూలనకు మన జిల్లాలోని వైద్య సిబ్బంది అందరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని టీబి సూపర్వైజర్లు, ఎస్.టి.ఎస్ లు, ల్యాబ్ టెక్నీషియన్లు పాల్గొనడం జరిగినది.

# భద్రాచలం ట్రాఫిక్ పోలీసులకు హెల్మెట్లు మరియు కళ్ళజోళ్ళు పంపిణీ



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ మార్చి 12 /అక్షరం న్యూస్ : ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు భద్రాచలం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వివిధ హోదాల్లో విధులు నిర్వహిస్తున్న 20 మంది పోలీస్ సిబ్బంది కి మంగళవారం భద్రాచలం ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్ టౌన్ సిఐ సంజీవరావు చేతులమీదుగా హెల్మెట్లు , కళ్ళజోడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం భద్రాచలం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో నిర్వహించగా, కార్యక్రమాన్ని ఉద్దేశించి టౌన్ సీఐ సంజీవరావు మాట్లాడుతూ ద్విచక్ర వాహనం నడిపే సమయంలో ప్రతి ఒక్కరూ హెల్మెట్లు విధిగా ఉపయోగించాలని మరియు అందరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని సూచించారు. అదే విధంగాపోలీసుల్ని ఉదాహరణకు తీసుకొని ప్రజలు కూడా ద్విచక్రాన్ని నడిపే సమయంలో హెల్మెట్లు ఉపయోగిస్తారని ఆయన తెలిపారు. వేసవి కాలంలో రోడ్డు పై విధులు నిర్వహించే ట్రాఫిక్ పోలీసులకు ఇబ్బంది లేకుండా విధుల సమయంలో వేడి నుండి తప్పించుకోవడానికి కూలింగ్ గ్లాస్ లను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్ ను సిఐ సంజీవ రావు అభినందించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్ మాట్లాడుతూ టు వీలర్ నడిపే సమయంలో ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించండి ఒక అలవాటుగా చేసుకోవాలని ప్రజలను కోరారు.

# ఘనంగా ప్రారంభమైన ఆదివాసి కొండరెడ్ల సంఘం జాతీయ మహాసభలు



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ మార్చి 12/ అక్షరం న్యూస్ : పట్టణం లో , సమ్మక్క – సారక్క ఫంక్షన్ హాల్ నందు ఆదివాసి కొండరెడ్ల సంఘం జాతీయ మహాసభలు ఘనంగా ప్రారంభం అయ్యాయి . మందుగా రాజ్యాంగ నిర్మాత అంబేత్కర్, ఆదివాసి అమర వీరులు గంటం దొర , గాం దొర , అల్లూరి సీతారామరాజు , కొమరం భీం గార్లకు పూలమాలలువేసి నివాళులు అర్పించటం జరిగింది . సంఘం జండాను సీనియర్ నాయకురాలు వేట్ల సీతమ్మ అవిష్కరించారు . అనంతరం ముర్ల కనకారెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో సంఘం వ్యవస్తాపక గౌరవ అధ్యక్షులు ముర్ల రమేష్ రెడ్డి మాట్లడుతూ ... అడుగడుగునా .ఆదివాసులకు అన్యాయం జరుగుతుంది . అనేక ఉద్యమాలు , పోరాటాలు చేస్తున్నా పాలకులు పట్టించుకోకపోవటం చాలా బాదాకరం అన్నారు . చట్ట సభలలో ప్రాథినిత్యం వహిస్తున్న ఆదివాసి ప్రజాప్రతినిధులు సైతం ఆదివాసుల పక్షాన నిలబటంలేదు అన్నారు . ప్రధానంగా అంతరించిపోతున్న కొండరెడ్డి జాతిని రక్షించటానికి నిర్ధిష్టమైన ప్రణాళిక రూపిందించటంలేదు అన్నారు . ఇప్పటికైనా ప్రభుత్వాలు ఆదివాసుల అస్తిత్వాన్ని కాపాడటంకోసం చిత్తశుద్ధితో పాలకులు పనిచేయాలని కోరారు .ఈ కార్యక్రమంలో సూత్రు రామరావు రెడ్డి , కథల రామిరెడ్డి , గురుగుంట్ల బాబురెడ్డి , ముర్ల జగపతిరెడ్డి , సూత్రు లక్ష్మణ్ రెడ్డి , కెచ్చెల గంగిరెడ్డి , కెచ్చెల భవాని తదితరులు పాల్గొన్నారు .

# రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన మున్నూరు కాపు సంఘం



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /మార్చి 12 /అక్షరం న్యూస్ : క్యాబినెట్ మీటింగ్లో రాష్ట్ర ప్రభుత్వం మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటుకు ఆమోదం తెలపడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఉన్న మున్నూరు కాపుల అందరి తరపున రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవన్న పటేల్ సారధ్యంలో మున్నూరు కాపు రాష్ట్ర కార్యవర్గం రాష్ట్రం మొత్తం తిరిగి ,మున్నూరు కాపుల సమస్యలపై అధ్యయనం చేసి రాష్ట్రం ప్రభుత్వానికి నివేదిక అందజేశారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలోని స్థానిక శాసనసభ్యులు మంత్రులు కలిసి అనేక దపాలుగా వినతి పత్రాలు అందించి, మున్నూరు కాపు కార్పొరేషన్ సాధించడంలో కొండ దేవయ్య పటేల్ విజయం సాధించారాని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మున్నూరు కాపు సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ పిన్నింటి రాజశేఖర్ పేర్కొన్నారు. రాష్ట్రంలోని మున్నూరు కాపు సంఘం సభ్యులందరూ మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిరికి ,బీసీ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ కి ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్ కి అలాగే సహచర క్యాబినెట్ మంత్రులకు మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటులో చొరవ చూపిన ,ఏర్పాటు చేయడానికి మున్నూరు కాపుల తరపున పోరాడినటువంటి మున్నూరు కాపు సోదర సోదరీమణులందరికీ పేరుపేరునా రాష్ట్ర కార్యవర్గం తరపున ధన్యవాదాలు శుభాకాంక్షలు తెలియజేస్తూ, బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు, అనంతరం మిఠాయిలు పంచి రేవంత్ ప్రభుత్వానికి అభినందలు తెలిపారు.

# మతాల మధ్య చిచ్చుపెట్టే సీసీఏ బిల్లును వెనక్కి తీసుకోవాలి

**ఎం బి నర్సారెడ్డి సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ మార్చి 12/ అక్షరం న్యూస్ : కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఎన్నికల ఎత్తుగడలో భాగంగా రెండు మూడు రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందని తెలిసి కేవలం ఓట్లు దండుకోవటం కోసం సిఏఏ బిల్లును వెంటనే అమలు జరపాలని నిర్ణయించడం దురదృష్టకర విషయం అని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి అన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ 2014 డిసెంబర్ 31 తరువాత వచ్చిన వారికి అంతకుముందు నివాసం ఉన్నవారికి కేవలం ఒక మతం వారిని కాకుండా వేరే మతాల వారికి పౌరసత్వం కొనసాగించమని చెప్పటం చాలా దురదృష్టకరం ,మన దేశంలో ఉన్నటువంటి అనేకమంది చదువు పేరుతో, ఉద్యోగాల,పేరుతో వ్యాపారాల పేరుతో, అనేక దేశాలకు వెళ్లి ఆయా దేశాలలో స్థిర నివాసం ఏర్పరచుకొని అక్కడ స్థిరపడుతున్న వారికి ఆయా దేశాలలో ఆ దేశం యొక్క పౌరసత్వాన్ని ఇస్తున్నప్పుడు మనదేశంలో దానికి భిన్నంగా కొనసాగించటం ఎటువంటి న్యాయం అక్కడ ఉన్నటువంటి లక్షల కోట్ల మంది యొక్క భవితవ్యం ఏమిటని సిపిఎం పార్టీగా ప్రశ్నిస్తున్నాం ఇటువంటి ఎన్నికల జిమ్మిక్కులు మానుకొని మోడీ ప్రభుత్వం ఇప్పటికైనా ఈ సీఏఏ బిల్లును అమలు జరపకుండా వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము రాబోయే ఎన్నికల్లో ప్రజలు ఈ బిల్లును వ్యతిరేకిస్తూ బిజెపి కి గట్టిగా గుణపాఠం చెప్తారని తెలియజేస్తున్నాం మన భారత రాజ్యాంగ%శీ% ప్రకారం అందరికీ సమాన హక్కు సమానమైన అవకాశాలు ఉంటాయని ఇది లౌకికవాద దేశమని దానికి అనుగుణంగా రాజ్యాంగానికికట్టుబడి పరిపాలన కొనసాగించాలని బిజెపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేనియెడల సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు కొనసాగిస్తామని ఏంబి నర్సారెడ్డి హెచ్చరించారు హెచ్చరించారు.

# “పోరిక బలరాం నాయక్ నీ భద్రాచలం నియోజకవర్గ ప్రజలు అత్యధిక మెజారిటీతో గెలిపించాలి...

**ఎన్.ఎస్.యు.ఐ నియోజకవర్గం అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్....**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ మార్చి 12 /అక్షరం న్యూస్ : దేశంలో పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎన్నికల బరిలో ఉన్న మాజీ కేంద్ర మంత్రివర్యులు పోరిక బలరాం నాయక్ ని భద్రాచలం నియోజకవర్గం ప్రజలు కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటు వేసి ఆయనకు భారీ మెజారిటీ ఇచ్చి, ఆయన విజయంలో నియోజకవర్గ ప్రజలు కీలక భూమిక పోషించాలని కోరారు.. 2009 పార్లమెంటు ఎన్నికల్లో ఎంపీగా విజయం సాధించిన పోరిక బలరాం నాయక్ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో కేంద్ర మంత్రిగా బాధ్యతలు నిర్వహించి, భద్రాచలం నియోజకవర్గనికి కేంద్రం నుంచి అధిక మొత్తంలో నిధులు తీసుకొని వచ్చి నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేశారని.....

మరల ఇప్పుడు మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్న గిరిజన ముద్దుబిడ్డ పోరిక బలరాం నాయక్ ని గెలిపించుకొని నియోజకవర్గ అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు అవ్వాలని ఆయన ఈ ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు.

# వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలి

**-మెస్ ఛార్జీలు వెంటనే విడుదల చేయాలి**

**-బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ కంచర్ల రవి గౌడ్**



రాజన్న సిరిసిల్ల/ సిరిసిల్ల అర్బన్/ మార్చ్ 12 (అక్షరం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వెనుకబడిన తరగతుల వసతి గృహాన్ని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ కంచర్ల రవి గౌడ్ సందర్శించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మెనూ ప్రకారం ప్రతి వసతి గృహాల్లో భోజనాన్ని అందించాలని పెరిగిన మెస్ చార్జీలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఉదయం వారితో బ్రేక్ ఫాస్ట్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి విద్యార్థి సంఘం సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి ఇల్లందుల ప్రకాష్, నాయకులు మట్టే శ్రీనివాస్, బిసి విద్యార్థి సంఘం హాస్టల్ కమిటీ మెంబర్స్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉత్తమ సి ఎఫ్ ఓ అవార్డు స్వీకరించిన ఎన్టిపిసి డైరెక్టర్ ఫైనాన్స్



జ్యోతి నగర్ మార్చి 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్టిపిసి లిమిటెడ్ డైరెక్టర్ ఫైనాన్స్జైకుమార్ శ్రీనివాసన్, , కార్పొరేట్ గవర్నెన్స్ (లార్జ్ ఎంటర్ప్రైజెస్)లో ఎక్సలెన్స్ కోసం ఉత్తమ సి ఎఫ్ ఓ అవార్డుకు ఎంపికయ్యారు. సోమవారం ముంబైలో జరిగిన ప్రతిష్టాత్మక వేడుకలో ది ఎకనామిక్ టైమ్స్ ఈ అవార్డును ప్రదానం చేసింది. ఈ అవార్డును క్వాంటమ్ గ్రూప్ ఛైర్మన్ అజయ్ నానావతి ,. ఈ టి సి ఎఫ్ ఓ ఎడిటర్-ఇన్-చీఫ్ అమోల్ డెతే ప్రదానం చేశారు. సెబి మాజీ చీఫ్ ఎం దామోదరన్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల స్వతంత్ర జ్యూరీ, ఆవిష్కరణలను ఉదహరించడం మరియు ఉత్తమ కార్పొరేట్ పాలన పద్ధతులను అవలంబించడం ద్వారా కార్పొరేట్ గవర్నెన్స్ రంగంలో ఆయన చేసిన అత్యుత్తమ కృషిని గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేసింది.

# అక్రమ నిర్మాణం సక్రమమైనప్పుడు
# అధికారుల వాటా ఎంత.?

- బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో అక్రమ నిర్మాణాల జోరు
- అక్రమ నిర్మాణాలను సక్రమం చేసేందుకు రాజకీయ నాయకుల ముడుపులు
- కిస్మాత్ పూర్ లో ఈ నిర్మాణం రెండుసార్లు కూల్చివేత చేపట్టిన అధికారులు మరి ఇప్పుడు ఎందుకు మౌనం వహించడంతో భారీగా అధికారులకు ముడుపులు ముట్టాయని స్థానికులు చర్చించుకుంటున్నారు.
- కీలకంగా వ్యవహరిస్తున్నఅధికారులు, ప్రజా ప్రతినిధులు
- కాసుల కక్కుర్తితో దాసోహం అంటున్న వైనం
- సామాన్యుల నిర్మాణాలకు నియమ నిబంధనలు
- బిల్డర్ల నిర్మాణాలకు పూర్తిగా సహకరిస్తున్న దుస్థితి
- తీసుకున్న అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు
- ఇదీ కార్పోరేషన్‌లో అధికారుల, ప్రజా ప్రతినిధుల పని తీరు





రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 12/ అక్షరం న్యూస్ : అక్రమాలకు అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు, ప్రజాప్రతినిధులు కుమ్మక్కై అందినకాడికి దండుకుంటూ అక్రమాలను ప్రోత్సహిస్తున్నారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. అయినా పట్టించుకోవడంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు పూర్తిగా విఫలమవుతున్నారు. అక్రమ నిర్మాణాలను కూల్చివేసేందుకు అధికారులు ఏవైనా చర్యలు తీసుకున్నా ప్రజా ప్రతినిధులు ఏదో ఓ రకంగా అడ్డు తగులుతున్నారు. టౌన్ ప్లానింగ్ విభాగం అధికారుల అలసత్వం అక్రమార్కులకు వరంలా మారింది. మున్సిపాలిటీ పరిధిలో అక్రమాలకు టౌన్‌ప్లానింగ్ విభాగం అధికారుల నిర్లక్ష్యం అద్దం పడుతోంది. రాజకీయ ఒత్తిళ్లతో అక్రమ నిర్మాణాలు, అతిక్రమణలపై దృష్టిసారించాలంటేనే కొన్ని చోట్ల బెంబేలెత్తుతున్నారు. దీంతో ఎలాంటి సెట్ బ్యాక్‌లు లేకుండానే నిర్మాణాలు చేయడం, మాస్టర్ ప్లాన్ నిబంధనల ఉల్లంఘనలు షరా మామూలు వ్యవహారంగా తయారయ్యాయి. అక్రమ నిర్మాణాల జోరు జి ప్లస్ వన్ పర్మిషన్లు తీసుకొని సెల్లార్ జి ప్లస్ ఫైవ్ బిల్డింగ్ నిర్మాణాలు చేపడుతున్నారు. అక్రమ నిర్మాణాలు చేపడుతున్న పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. ప్రధానంగా కార్పొరేషన్ కిస్మత్పూర్ ఎస్బిఐ బ్యాంక్ రోడ్డు గతంలో రెండుసార్లు హెచ్ఎండి అధికారులు మున్సిపల్ అధికారులు కూల్చివేతలు చేపట్టారు. మరల నిర్మాణాలను యధావిధిగా కొనసాగిస్తున్నారు. ఈ నిర్మాణాల వెనుక బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, ప్రజా ప్రతినిధులు సహకరిస్తుండటంతో అక్రమ నిర్మాణాలు చేపట్టే వారికి వరంలా మారింది. దీంతో స్థానికంగా నిర్మాణాలపై చర్యలు తీసుకోవడం లేదని స్థానిక ప్రజలు విమర్శిస్తున్నారు. ఒక వేళ అక్రమ నిర్మాణాలను గుర్తించినా వాటిని కూల్చివేయకుండా కేవలం నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. నిర్మాణదారులపై చర్యలు చేపట్టకపోవడంపై అధికారుల వైఖరిని స్థానిక ప్రజలు తప్పుపడుతున్నారు. ఇప్పటికైనా కార్పోరేషన్‌లో చేపడుతున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని అధికారులను స్థానికులు కోరుతున్నారు.

## ముడుపుల కోసమా..?

కార్పోరేషన్‌లో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలకు సహకరించడం కేవలం ముడుపుల కోసమంటూ ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక్కో బహుళ అంతస్తు నిర్మాణానికి లక్షల్లో ముడుపులు అందుతున్నాయి. ఇంకెముంది కార్పోరేషన్‌లో అధికారులు అక్రమ నిర్మాణాలకు పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తున్నారు. నిర్మాణం మొదలైనప్పటి నుంచి పూర్తి చేసుకొని గృహ ప్రవేశం అయ్యే వరకు అండదండగా ఉంటున్నారు. అధికారుల కాసుల కక్కుర్తి స్థానికంగా అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించేలా ఉన్నాయని స్థానికులు మండిపడుతున్నారు.

# కృతజ్ఞత సభకు తరలిన ఉద్యమకారులు



ఓదెల/పెద్దపల్లి మార్చి 11(అక్షరం న్యూస్ )

తెలంగాణ ఉద్యమకారులు మంగళవారం హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ తలపెట్టిన తెలంగాణ ఉద్యమకారుల కృతజ్ఞత సభకు జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున తరలి వెళ్లారు... ఈ సందర్భంగా పలువురు ఉద్యమకారులు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం 13 సంవత్సరాలు ఉద్యమం చేశామని...రాష్ట్రం వస్తే తమ బతుకులు మారుతాయి అని ఎన్నడు వినతిరిగి చూడకుండా ఉద్యమాన్ని ముందుకు నడిపామని తెలిపారు.మన ప్రజా ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఉద్యమకారులను గుర్తింపు ఇస్తామని 250 గజాల ఇంటి సలం మరియు పెన్షన్ ఇస్తామని చెప్పడం పట్ల తమకు నాయం చేస్తారని ఆశిస్తున్నామని అన్నారు. 250 గజాల ఇంటి స్థలం ఇస్తామని చెప్పడం వల్ల హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు ప్రజా ప్రభుత్వానికి మంత్రులకు , ఎమ్మెల్యేలకు కృతజ్ఞత సభలో కృతజ్ఞతలు తెలిపారు...

తెలంగాణ ఉద్యమంలో చాలామంది పేద , మధ్యతరగతి ఉద్యమకారులు ఉన్నారని...రాష్ట్రం కోసం ఎన్నో వనరులు వేచి చేసామని చాలా ఆర్థికంగా నష్టపోయామని కనీసం ఇప్పుడైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమను ప్రజా ప్రభుత్వంలో గుర్తించి ఉద్యమకారుల సంక్షేమ బోర్డ్ ఏర్పాటు చేయాలని కోరారు... కార్యక్రమంలో జిల్లా ఉద్యమకారులు మరియు ఓదెల మండల తెలంగాణ ఉద్యమకారులు పలకల నరసింహారెడ్డి ఉప్పల సదయ అనుకూరి పురుషోత్తం రెడ్డి హాలో, ఉద్యమకారులు పాల్గొన్నారు...

## మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ పార్టీ కి సీఎం రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు సుదర్శన్ ముదిరాజ్



ఓదెల/ పెద్దపల్లి మార్చి 11(అక్షరం న్యూస్) ఓదెల మండల ముదిరాజ్ సోదరుల తరఫున సీఎం ఎనుముల రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన పని సుదర్శన్ ముదిరాజ్ ఈ సందర్భంగా మండలంలోని విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో 60 లక్షల జనాభా ఉన్న ముదిరాజ్ కులాస్తులకు ఎన్ని సంవత్సరాలు ఏ ఒక్క నాయకులు పట్టించుకున్న పాపాన పోలేదని ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తొలిసారిగా ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. పార్టీలు మారుతున్నయి నాయకులు మారుతున్నారు కానీ ముదిరాజులను పట్టించుకున్న పాపాన పోలేదు.ముదిరాజులను కేవలం ఓట్లు వేసే యంత్రాలుగానే వాడుకున్నారు బీసీ వర్గంలో ముదిరాజ్ సామాజిక వర్గమే చాలా పెద్దది దాదాపు 60 లక్షల జనాభా ఉన్న ఇప్పటివరకు ప్రభుత్వం తరఫున ఎలాంటి పథకాలకు నోచుకోలేదు ఇప్పటివరకు మా వర్గాన్ని గుర్తించిన పాపనా పోలేదు ముదిరాజ్ లకు ఇప్పటివరకు సరైన గుర్తింపు లేదు ఇప్పుడున్న కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి . ప్రత్యేక చొరవ తీసుకొని ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు ఓదెల మండల ముదిరాజ్ లా తరఫున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాము అని అన్నారు అదేవిధంగా ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడమే కాకుండా ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని చెరువుకుంటల ఆధునికరణ చేసి నీటి ఎద్దడి లేకుండా అదే విధంగా ముదిరాజుల జీవనుపాతికి తోడ్పడాలని ఆకాంక్షిస్తున్నామని వెంటనే సీఎం రేవంత్ రెడ్డి చెరువుకుంటలపై ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు

## ఎన్ టి పి సి మేడిపల్లి చౌరస్తా గ్రీన్ బెల్ట్ భూముల్లో అక్రమ కట్టడాల తొలగింపు





జ్యోతి నగర్ మార్చి 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్ టి పి సి మేడిపల్లి చౌరస్తా నుండి ముబారక్ నగర్ వరకు గ్రీన్ బెల్ట్ గా గుర్తించిన స్థలంలో అక్రమంగా నిర్మించిన కట్టడాలను రామగుండం నగర పాలక సంస్థ అసిస్టెంట్ సిటీ ప్లానర్ వి బి శ్రీనివాస రావు ఆద్వర్యంలో పట్టణ ప్రణాళికా విభాగం సిబ్బంది జె సి బి యంత్రం సహాయంతో మంగళవారం తొలగించారు. రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ సి . హెచ్. శ్రీ కాంత్ అనధికార కట్టడాల తొలగింపు పనులను పరిశీలించారు. ఈ కట్టడాల వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని కమిషనర్ తెలిపారు. కొంతమంది తామే కూలగొట్టుకుంటామని చెప్పడంతో గడువు ఇచ్చారు . నరాషాలపల్లి రోడ్డు నుంచి రాజీవ్ రహదారి పక్కన మేడిపల్లి సెంటర్ వరకు గ్రీన్ బెల్ట్ భూములు ఉన్నాయి ఈ భూముల్లో ఇప్పటివరకు ఇప్పటికే అక్రమ కట్టడాలు వెలిశాయి. ఎఫ్ సి ఐ క్రాస్ రోడ్ లో కూడా ఎన్ టి పి సి స్థలాల్లోకి కొన్ని భవనాలు ఆక్రమించాయి.

## నేడు ఖమ్మం రూరల్ మండలంలో మంత్రి పొంగులేటి పర్యటనను విజయవంతం చేయండి

### కామంచికల్ మాజీ సర్పంచ్ యాదాల లింగయ్య హైమావతి



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / మార్చి 12 /అక్షరం న్యూస్ :/

నేడు ఖమ్మం రూరల్ మండలంలో రాష్ట్ర రెవెన్యూ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటిస్తారని కామంచికల్ మాజీ సర్పంచ్ యాదాల హైమావతి కాంగ్రెస్ మండల నాయకులు పొంగులేటి వీరాభిమాని యాదాల లింగయ్య తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని అన్నారు. పాలేరు నియోజకవర్గంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సారథ్యంలో మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు 100 శాతం అమలు చేసేలా పాలన సాగుతుందని అన్నారు. మన మంత్రి పొంగులేటి శీనన్న ఏ సమస్య వచ్చినా అందరికీ అండగా నిలుస్తారని తెలిపారు. కావున కాంగ్రెస్ కార్యకర్తలు శీనన్న అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు.

## ఆర్థిక సంవత్సరానికి సంబంధించి డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ ఫీజులను అపరాధ రుసుం లేకుండా చెల్లించండి.

### ఆర్ఎంసి కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్



గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 12/అక్షరం న్యూస్:

2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబందించి డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ ఫీజులను మార్చి 31,2024 లోగా అపరాధ రుసుము లేకుండా చెల్లించవచ్చని రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ సి.హెచ్. శ్రీకాంత్ తెలిపారు.రామగుండం నగర పాలక సంస్థ 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబందించి డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ ఫీజు లక్ష్యం రూ 44 లక్షలు కాగా ఇందులో 89 శాతం వసూలయిందని , ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేనాటికి వంద శాతం లక్ష్యాన్ని సాధిస్తామని పేర్కొన్నారు. రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని వ్యాపార సంస్థలు డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ ఫీజు వెంటనే చెల్లించి నగర పాలక సంస్థకు సహకరించాలని ఆయన కోరారు . 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబందించి ఇంకా డి ఆండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ రుసుము చెల్లించని వ్యాపార సంస్థల నిర్వాహకులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. కాగా 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ 99, 596/- ట్రేడ్ లైసెన్స్ ఫీజు చెల్లించి నగర పాలక సంస్థకు సహకరించిన విశాల్ మెగామార్ట్ నిర్వాహకులను కమిషనర్ అభినందించారు. హెల్త్ అసిస్టెంట్ కిరణ్ ఆద్వర్యంలో మున్సిపల్ సిబ్బంది విశాల్ మెగామార్ట్ నిర్వాహకులకు మంగళవారం ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ ధృవీకరణ పత్రం అందజేశారు.

# వరుసగా నాలుగో సారి టీయూడబ్ల్యూజే జేహెచ్143 అధ్యక్షులు అబ్దుల్ రహీం



రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/ మార్చ్ 12 (అక్షరం న్యూస్)

గంభీరావుపేట మండలం టి యు డబ్ల్యు జే హెచ్ 143 అధ్యక్షులుగా అబ్దుల్ రహీం వరుసగా నాలుగవసారి ఏకగ్రీవంగా తోటి రిపోర్టర్లు ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా అబ్దుల్ రహీం మాట్లాడుతూ మాతో పాటు రిపోర్టర్లుగా పనిచేస్తున్నటువంటి నా స్నేహితులకు వెన్నుదన్నుగా ఎల్లవేళలా సేవానందిస్తూ సమాజానికి అధికారులకు ప్రజలకు నాయకులకు ప్రజలకు వారిదిగా ఉండి నాతోపాటు నా గ్రూప్ తరపున ప్రజలందరికీ మేమంటూ ఉన్నామని నిరూపిస్తూ ఉంటున్నామని తెలిపారు ఈ విధంగా నాలుగో సారి ఎన్నుకోబడి నటువంటి తోటి పాత్రికేయ మిత్రులకు ధన్యవాదములు తెలిపారు అధ్యక్షులకు గ్రూప్ సభ్యులు కృతజ్ఞతలు తెలుపుతూ శాలువాతో సన్మానించి పూల బొకేతో అధ్యక్షుడిగా పలకరించడం జరిగినది.

## నేరేడుచర్ల వనిత క్లబ్ నూతన కార్యవర్గం....







సూర్యాపేట/నేరేడుచర్ల /మార్చ్ 12(అక్షరం న్యూస్):-

నేరేడుచర్ల వాసవి వనిత క్లబ్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు, వనిత క్లబ్ అధ్యక్షురాలుగా గెల్లీ లక్ష్మీప్రసన్న, ప్రధాన కార్యదర్శిగా చెరుకు కవిత, కోశాధికారిగా గరిణెజ్యోతి లు ఎన్నికైనట్లు వాసవి క్లబ్ వైస్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి ప్రకటించారు, ఈ సందర్భంగా ఎన్నికైన పి ఎస్ టి లు మాట్లాడుతూ వనిత క్లబ్ ద్వారా సమాజంలోని అన్ని వర్గాల వారికి సేవలందించడానికి కృషి చేస్తామని తమ ఎన్నికకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు,వనిత క్లబ్ కు ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గరిణె అరుణ, జిల్లా అధికారులురాచకొండ శ్రీనివాసరావు, కందిబండ వాసంతి,జోన్ చైర్మన్లు కొత్త లక్ష్మణ్ వీరవల్లి శ్రీలతలతో పాటు స్థానిక వాసవి వనిత క్లబ్బుల సభ్యులు హర్షం వ్యక్తం చేశారు

# సందీప్ కిషన్‌తో త్రినాధరావు సినిమా



మార్చ్ 12 (అక్షరం న్యూస్)

విభిన్నమైన కథనాలు ఎంచుకుంటూ సినిమాలు చేస్తున్నారు టాలీవుడ్ యంగ్ హీరో సందీప్ కిషన్ ఇటీవల 'ఊరుపేరు భైరవకోన' చిత్రంతో ప్రేక్షకులను పలకరించాడు. సందీప్ తన 30వ సినిమాను ప్రకటించారు. 'ఎస్‌కె30' వర్కింగ్ టైటిల్‌ను ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'ధమాకా' మూవీతో మంచి హిట్ అందుకున్న దర్శకుడు త్రినాథరావు నక్కిన ఈ చిత్రాన్ని తెరకెక్కించనున్నారు. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్, హాస్య మూవీస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ చిత్రానికి ప్రసన్న కుమార్ బెజవాడ కథ, మాటలు అందిస్తున్నారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు త్వరలో వెల్లడికానున్నాయి. వినోదాత్మక చిత్రంగా తెరకెక్కిస్తారని టాక్ వినిపిస్తుంది. మరోవైపు సందీప్ కోలీవుడ్‌లోనూ సినిమాలు చేస్తున్నారు. ఇటీవల విడుదలైన తమిళ మూవీ 'కెప్టెన్ మిల్లర్'లో కీలక పాత్ర పోషించారు. ప్రస్తుతం 'రాయన్' చిత్రంలో నటిస్తున్నారు. ఈ రెండు సినిమాల్లోనూ ధనుష్ కథానాయకుడు. తండ్రి, కుమారుడు మధ్య జరిగే ఒక కథని వినోదాత్మకంగా రాసుకున్నారు. ముందుగా ఆ కథని శ్రీవిష్ణు, రావు రమేష్ చెయ్యాల్సి వుంది అని తెలిసింది. అయితే 'సామజవరగమన' సినిమా విడుదలవడం, అందులో శ్రీవిష్ణు, నరేష్ ఇద్దరూ కూడా తండ్రీ కొడుకులుగా చెయ్యడం ఆ సినిమా విజయవంతం అవ్వటం తెలిసిన విషయమే. అందుకని శ్రీవిష్ణు మళ్ళీ తండ్రీకొడుకుల కథ, ఇది కూడా వినోదాత్మకంగా ఉండటంతో వెంటనే అలాంటిదే ఎందుకు చెయ్యడం అని అతను ప్రసన్నకుమార్ కథని చెయ్యలేదు అని తెలిసింది. ప్రసన్నకుమార్ మరో శ్రీవిష్ణు చెయ్యను అనగానే, అతని స్థానంలో ఇంకొక నటుడు కోసం చూస్తూ ఈకథని తనకి సన్నితులైన వారికి చెప్పారు. ఆ వ్యక్తి ఈ కథని చిరంజీవి కుమార్తె సుష్మిత కి వినిపించారు, ఆమె వెంటనే కథ బాగుంది అని తన తండ్రి చిరంజీవితో ఈ సినిమా చెయ్యాలని భావించింది. ప్రసన్న కుమార్‌ని పిలిపించి చిరంజీవికి కథ చెప్పించింది అని, చిరంజీవికి బాగా నచ్చిందని ఒక వార్త అప్పట్లో హల్ చల్ చేసింది. అప్పుడే ఈ సినిమాకి కళ్యాణ్ కృష్ణ దర్శకుడు అనుకున్నారన్న వార్త కూడా వైరల్ అయింది. ఆ కథకి సిద్ధు జొన్నలగడ్డ చిరంజీవి కుమారుడుగా ఇందులో నటించనున్నాడు అన్న వార్త కూడా అప్పట్లో వైరల్ అయిన సంగతి అందరికి తెలిసిన విషయమే. ఏమైందేమో ఏమో సిద్ధు తనకి వేరే సినిమాలతో చాలా బిజీగా ఉండటంతో ఈ చిరంజీవి సినిమా చెయ్యడానికి అవలేదు. చిరంజీవి కూడా ముందుగా ఫాంటసీ సినిమా అయిన 'విశ్వంభర' చేద్దాం అని దర్శకుడు మల్లిడి వసిష్ఠతో చేస్తున్నారు. దానికితోడు సిద్ధు ప్లేస్ లో వేరే నటుల పేర్లు వినిపించినా, ఎందుకో చిరంజీవి ఈ ప్రాజెక్ట్ మీద అంతగా దృష్టి పెట్టలేదు. ఆలా చిరంజీవి తన కుమార్తెతో ప్రకటించిన ఈ సినిమా పక్కకి వెళ్ళిపోయింది. ఇప్పుడు మళ్ళీ అదే కథ తిరిగి తిరిగి సందీప్ కిషన్ దగ్గరికి వచ్చినట్టుగా తెలుస్తోంది. తాజాగా సందీప్ కిషన్, నక్కిన త్రినాథ రావు దర్శకత్వంలో ఎస్కె 30 అంటూ ఒక సినిమాని అధికారికంగా ప్రకటించారు. దీనికి బెజవాడ ప్రసన్న కుమార్ కథ ఇవ్వగా, రాజేష్ దందా నిర్మాత.

# ఆనంద్ సినిమా పవన్ కోసం రాసిందట



మార్చ్ 12 (అక్షరం న్యూస్)

ఫలానా హీరోను దృష్టిలో పెట్టుకుని దర్శక, రచయితలు కథను రెడీ చేసుకోగా పలు కారణాల వల్ల అందులో వేరే హీరో నటించడం చిత్ర పరిశ్రమలో అప్పుడప్పుడూ జరుగుతుంటుంది. ఇలా వచ్చిన కొన్ని సినిమాలు ఊహించని విజయం అందుకున్నాయి, మరికొన్ని పరాజయం పొందాయి. ఈ జాబితాలో నిలిచిన ఓ హిట్ చిత్రం గురించి ఆసక్తికర విషయం తెలుసుకుందాం. ఆ మూవీ మరేదో కాదు 'ఆనంద్: మంచి కాఫీలాంటి సినిమా' చదువు పూర్తి కాగానే అమెరికా వెళ్లిన శేఖర్ కమ్ముల సినిమాపై ఆసక్తితో ఉద్యోగానికి రాజీనామా చేసి, ఫిల్మ్ మేకింగ్ కోర్సులో చేరిన సంగతి తెలిసిందే. తన అనుభవాన్ని రంగరించి రాసుకున్న తొలి స్క్రిప్ట్ 'డాలర్ డ్రీమ్స్'. తెలుగు, ఇంగ్లిష్‌లో రూపొందిన ఆ సినిమా కమర్షియల్‌గా హిట్ కాలేదుగానీ 'బెస్ట్ డెబ్యూ డైరెక్టర్'గా శేఖర్‌కు జాతీయ అవార్డు అందించింది. వసూళ్లపరంగాను విజయం సొంతం చేసుకోవాలనే కసితో తదుపరి ప్రయత్నంగా 'ఆనంద్' స్టోరీని రాసుకున్నారు. పవన్ కల్యాణ్ (ఖజీలిజీని ఐజీ÷ూజీని)ను దృష్టిలో పెట్టుకునే ఈ కథను సిద్ధం చేశానని, కానీ ఆయన్ను సంప్రదించలేదని శేఖర్ ఓ సందర్భంలో తెలిపారు. ఎందుకు మీట్ అవలేదనే విషయాన్ని ప్రస్తావించలేదు. అలా పవన్‌ను ఊహించుకుని రాసుకున్న ఆ స్టోరీలో.. అప్పటికి మూడు సినిమాల అనుభవం ఉన్న రాజా 'ఆనంద్'గా నటించి మంచి క్రేజ్ తెచ్చుకున్నారు. హీరోయిన్‌గా ముందుగా అసిన్, సదాను అనుకున్నా చివరకు ఆ అవకాశం కమలినీ ముఖర్జీకి దక్కింది. చిరంజీవి నటించిన 'శంకర్‌దాదా ఎంబీబీఎస్' రిలీజ్ డేట్‌నే 'ఆనంద్' టీమ్ కూడా ఫిక్స్ చేసుకోవడం అప్పట్లో హాట్ టాపిక్. 2004 అక్టోబరు 15న బాక్సాఫీసు ముందుకొచ్చిన ఈ రెండు చిత్రాలు మంచి విజయాన్ని అందుకున్నాయి. మరోవైపు, పవన్‌పై ఉన్న అభిమానంతో ఆయనతో సినిమా చేసేందుకు శేఖర్ ఆసక్తి చూపిస్తున్నారని, 'లీడర్ 2'ను పవన్ హీరోగా తెరకెక్కించే ఆలోచనలో ఉన్నారంటూ గతంలో జోరుగా ప్రచారం సాగింది.




# దేవి చిత్రానికి 25 ఏళ్లు

మార్చ్ 12 (అక్షరం న్యూస్)

కోడి రామకృష్ణ దర్శకత్వంలో తెరకెక్కిన సోషియో ఫాంటసీ చిత్రం 'దేవి'. అప్పట్లో సంచలనం సృష్టించిన ఈ సినిమా విడుదలై 25 ఏళ్లు పూర్తయింది. నటి ప్రేమ ప్రధానపాత్రలో నటించిన ఈ మూవీ గురించి ఆమె కొన్ని ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. షూటింగ్ సమయంలో జరిగిన సంఘటనను ఇటీవల ఓ ఇంటర్వ్యూలో గుర్తుచేసుకున్నారు. లేడీ ఓరియెంటెడ్ సినిమాలు తక్కువగా వస్తున్న రోజుల్లో తీసిన చిత్రం 'దేవి'. మంచి విజయాన్ని సాధించింది. ఆ స్థాయిలో విజయం సాధించడానికి ప్రధాన కారణం కోడి రామకృష్ణ గారే. సన్నివేశం బాగా వచ్చే వరకూ 50టేక్‌లు అయినా తీస్తారు. రాత్రిపగలూ పని చేశాం. డైలాగులు బాగా ప్రాక్టీస్ చేయించేవారు. దేవత ఎలా మాట్లాడుతుందో అలాగే మాట్లాడమని చెప్పేవారు. ఆ గెటప్ వేశాక హావభావాలు వాటంతటఅవే వచ్చేస్తాయి. 'ఇలాంటి పాముల సినిమాలు ఎవరు చూస్తార'ని అనుకున్నాం. చిత్రీకరణ మొత్తం అయ్యాక చూసి నేనే ఆశ్చర్యపోయాను. షూటింగ్ సమయంలో ఒక వ్యక్తిని నిజంగానే పాము కాటేసింది. అతనిని ఆసుపత్రికి తీసుకెళ్లినా లాభం లేకుండా పోయింది. ఆ బాధతో మేం రెండు రోజులు షూటింగ్ ఆపేశాం. ÷-లకైమాక్స్ తీసేటప్పుడు కూడా మంచులో చాలా ఇబ్బందులు పడ్డాం' అని చెప్పారు. తన సినీ కెరీర్ గురించి మాట్లాడుతూ.. 'ఎయిర్‌హోస్టెస్ కావాలనేది నా కల. అయితే, మా అమ్మకు నన్ను ఓ నటిగా చూడాలని ఉండేది. ఆ విషయంలో మా ఇద్దరికీ గొడవ అవుతుండేది. ఆమె కలను ఎందుకు నెరవేర్చకూడదనిపించి మొదటిసారి 'సవ్యసాచి' అనే కన్నడ సినిమాలో నటించా. నటిగా తొలి ప్రయత్నంలోనే పరాజయం అందుకున్నా. అయినా 'ఓం'లో అవకాశం వచ్చింది. ఆ సినిమా సూపర్‌హిట్. నాకు వరుస అవకాశాలు వచ్చాయి. 'ధర్మచక్రం'తో తెలుగులోకి ప్రవేశించా. 'జగదేక వీరుడు అతిలోక సుందరి', 'క్షణ క్షణం' లాంటి సినిమాలు చేయలేకపోయాననే బాధ ఉంది. కెమెరా ముందు కనిపించడం కోసం ఏదో ఒక పాత్రను పోషించడం నాకు ఇష్టం లేదు. వైవిధ్యమైన పాత్రల్లో నటించాలని ఉందని ప్రేమ వెల్లడించారు.

# డిమాండ్‌లో ఉన్న నటి మృణాల్ ఠాకూర్



మార్చ్ 12 (అక్షరం న్యూస్)

ప్రస్తుతం మృణాళ్‌ఠాకూర్ టైమ్ నడుస్తున్నది. సీతారామం, హాయ్ నాన్న విజయాలతో మంచి దూకుడు మీద ఉన్నది ఈ అందాలభామ. ఈ మహారాష్ట్ర అందానికి మరో అద్భుతమైన అవకాశం వరించిందని ఫిల్మ్‌నగర్ టాక్. త్వరలో ప్రభాస్‌కి జోడీగా కనిపించనున్నదట మృణాళ్‌ఠాకూర్. వివరాల్లోకెళ్తే.. ప్రభాస్ కథానాయకుడిగా దర్శకుడు హను రాఘవపూడి త్వరలో ఓ పీరియాడికల్ డ్రామా తెరకెక్కించనున్నారు.

పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కనున్న ఈ సినిమాకు సంబంధించిన ప్రీప్రొడక్షన్ వర్క్ కూడా ఇప్పటికే మొదలైంది. ఈ సినిమాలో కథానాయికగా మృణాల్‌ని ఎంపిక చేశారన్న వార్త సాంఘిక మాధ్యమాల్లో బాగా వైరల్ అవుతున్నది. అయితే, దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన మాత్రం ఇంకా రాలేదు. అదే నిజమైతే మృణాళ్ రొ÷-టటె విరిగి నేతిలో పడ్డట్టే. ప్రస్తుతం మృణాళ్ 'ఫ్యామిలీస్టార్'లో కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే.

## సకాలంలో రైస్ మిల్లర్లు రైస్‌ను బిడ్డర్లకు అప్పగించాలి

- అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్



**పెద్దపల్లి, ప్రతినిధి మార్చి -12 అక్షరం న్యూస్:** 2022-23 యాసంగి సీజన్ కు సంబంధించిన ధాన్యాన్ని రైస్ మిల్లర్లు సకాలంలో బిడ్డర్లకు అప్పగించాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ తెలిపారు. మంగళవారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ,లి రాష్ట్ర ప్రభుత్వం గత యాసంగికి సంబంధించిన 2.06 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని బిడ్డర్లకు వేలంలో కేటాయించి, ఈ ధాన్యాన్ని జిల్లాలోని 132 రైస్ మిల్లర్లకు కేటాయించా మన్నారు. రైస్ మిల్లర్లకు కేటాయించిన ధాన్యాన్ని సకాలంలో బిడ్డర్లకు అప్పగించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఖరీఫ్ 2023-24 కు సంబంధించిన సీఎంఆర్ డెలివరీ కూడా మొదలుపెట్టాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి ఏ.ప్రేమ్ కుమార్, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, రైస్ మిల్లర్లు, తదితరులు పాల్గొన్నారు.

## రాఘవపూర్‌లో ప్యాసెంజర్ రైళ్లను ఆపాలని వినతి



**పెద్దపల్లి రూరల్ మార్చి 12 అక్షరం న్యూస్:** పెద్దపల్లి మండలం లోని రాఘవ పూర్ రైల్వే స్టేషన్ లో సింగరేణి, రామగిరి ప్యాసెంజర్ రైళ్లను నిలుపాలని రామగుండం రైల్వే ఏరియా ఆఫీసర్ కృష్ణ మోహన్ కి అందుగులాపల్లి గ్రామస్థులు వినతిపత్రం అందించారు. కరోనా నాటి నుండి పాసెంజర్ రైళ్ళను నిలిపుదల చేసారని వెంటనే పునరుద్దరించాలని వినతి లో కోరారు. ఈ కార్యక్రమం లో ఎంపిటిసీ పందిళ్ల లక్ష్మన్, మాజీ సర్పంచ్ కారే శారదా - శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యులు ఎండి గౌస్, మాజీ ఎంపిటిసి చీకటి సరోజన చంద్రయ్య,మాజీ సర్పంచ్ గుండా లక్ష్మి నారాయణ, నాయకులు ఎంచర్ల అంజయ్య సిద్ద గట్టయ్య, అప్పల హరీష్, ఇట్యాల సతీష్, అరె కుమార్, సిద్ద రవి, దామా రాజు, బొక్కల రవీందర్, కారే సది ఉన్నారు.

## విజయ సంకల్ప సమ్మేళనానికి బయలుదేరిన నర్సంపేట నియోజకవర్గ నాయకులు

- చేరికల కమిటీ కన్వీనర్ డాక్టర్ రానా ప్రతాపరెడ్డి



**వరంగల్ జిల్లా/ నర్సంపేట డివిజన్ మార్చ్12 అక్షరం న్యూస్:** హైదరాబాద్ %వాదీ% స్టేడియంలో జరిగే బూత్ అధ్యక్షుల విజయ సంకల్ప సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్ర హోం శాఖ మంత్రి వర్యులు అమిత్ షా విచ్చేయనున్న కార్యక్రమానికి నర్సంపేట నియోజకవర్గ చేరికల కమిటీ కన్వీనర్ డా౹౹ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో నర్సంపేట నియోజకవర్గ అన్ని మండలాల భారతీయ జనతా పార్టీ శ్రేణులు,సీనియర్ నాయకులు యువకులు భారీగా బయలుదేరారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ కో కన్వీనర్ రామచంద్ర రెడ్డి ,నర్సంపేట పట్టణ అధ్యక్షులు శీలం రాంబాబు, ఖానాపురం మండల అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్,నల్లబెల్లి మండల అధ్యక్షులు బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి దుగ్గొండి మండల అధ్యక్షులు నేదురు రాజేందర్ నెక్కొండ మండల అధ్యక్షులు సొంటిరెడ్డి వేణు గోపాల్ రెడ్డి,చేన్నారావుపేట మండల అధ్యక్షులు సంగెం శంకర్, నర్సంపేట మండల అధ్యక్షులు గంగిడి మహేందర్ రెడ్డి పట్టణ కౌన్సిలర్స్ జున్రు రాజు యాదవ్, లునావత్ కవిత - వీరన్న, బోడ గోల్యామండల ఇంచార్జ్ లు ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల స్వేచ్ఛను హరిస్తున్న బిజెపి

- ప్రజాస్వామ్య వ్యవస్థను అపహాస్యం చేస్తున్న బిజెపి నాయకులు
- రానున్న ఎన్నికల్లో ప్రజల చేతుల్లో గుణపాఠం తప్పదు



**హనుమకొండ/భీమదేవరపల్లి/మార్చి 12 (అక్షరం న్యూస్):** కేంద్రంలో బిజెపి తిరిగి అధికారంలోకి వస్తే రాజ్యాంగ పీఠికలో లౌకిక అనే పదం తొలగిస్తామని బిజెపి ఎంపీ అనంత కుమార్ హెగ్డే చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ అంబేద్కర్ సంఘం నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. మంగళవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరు అంబేద్కర్ చౌరస్తాలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం మండల శాఖ ఆధ్వర్యంలో హెగ్డే దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఎంపి పై దేశద్రోహం చట్టం కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేసారు. నరేంద్ర మోడీ నైతిక బాధ్యత వహించి చట్టపరంగా శిక్షించాలన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం పార్లమెంటరీ వ్యవస్థ ప్రజాస్వామ్యం లౌకికవాదం వర్ధిల్లుతూ ప్రపంచ ప్రజాస్వామ్య దేశాల్లో అగ్రస్థానంలో భారత్ వర్ధిల్లుతుందన్నారు. రాజ్యాంగ పీఠికలోని లౌకికవాదం తొలగిస్తామన్న హెగ్డే భారత ప్రజల సంస్కృతి స్వేచ్ఛ సమానత్వం దెబ్బతీసే కుట్రలు బిజెపి, ఆరెస్సెస్, బజరంగ్ దళ్ చాప కింద నీరులా కుట్రలు చేస్తున్న వైనాన్ని ప్రజాస్వామ్యవాదులు గమనించాలన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో బిజెపిని గద్దెదింపడానికి కంకణ బద్ధులు కావాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం భీమదేవరపల్లి మండల కన్వీనర్లు బొల్లంపల్లి రాజు, ఎల్తూరి ప్రేమ్ రాజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం, దళిత సంఘాల సీనియర్ నాయకులు డ్యాగల సారయ్య, తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా కార్యదర్శి తాల్లపెల్లి జగన్, అంబేద్కర్ మండల కో కన్వీనర్లు కొమ్ముల రవీందర్, దాట్ల రాజు, జేరిపోతుల ఐలయ్య, దళిత నాయకులు తాడూరి చిరంజీవి, కండె సుధాకర్, గడిపె చంటి, సుతారీ రాజమౌళి, దాట్ల రాజు కుమార్, రేణిగుంట్ల ప్రసాద్, అంబాల తిరుపతి, చిట్కూరీ అశోక్, వేముల జగదీష్, ఎదులాపురం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు కృషి చేయాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- మరింత సమర్థవంతంగా పేరెంట్, టీచర్స్ మీటింగ్
- వేసవి సెలవుల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సమ్మర్ క్యాంప్ ఏర్పాటుకు ప్రణాళిక రూపకల్పన
- పిల్లల కోసం పీటీఎం నిర్వహణ అంశంపై నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, ప్రతినిధి మార్చి -12 అక్షరం న్యూస్:** విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని, దీని సాధన కోసం పాఠశాలల్లో పేరెంట్, టీచర్స్ మీటింగ్ సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పాఠశాలలోని విద్యార్థుల కోసం పీటిఎం (పేరెంట్ టీచర్స్ మీటింగ్) కార్యక్రమం నిర్వహణపై ఉపాధ్యాయులకు కల్పిస్తున్న శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి ప్రభుత్వ పాఠశాల విద్యలో మంచి మార్పులు సాధించే దిశగా గత 9 నెలలుగా ప్రత్యేక కార్యాచరణను అమలు చేస్తున్నామని, విద్యా శాఖలోని ఉపాధ్యాయులు చేసిన కృషి ఫలితంగా ప్రస్తుతం పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం 90 శాతానికి చేరుకుందని అన్నారు. విద్యార్థులకు బోధిస్తున్న పాఠ్యాంశాల టీఎల్ఎం, బోధన పద్ధతులపై ప్రత్యేక దృష్టి సారించి అత్యుత్తమ బోధన పద్ధతులను అవలంబిస్తున్నామని అన్నారు. పిల్లల విద్యా ప్రమాణాలు సైతం మెరుగవుతున్నా యని కలెక్టర్ తెలిపారు. పిల్లలకు పాఠ్యాంశాలు అర్థమయ్యేలా నేర్పించాలని, పాఠ్యాంశాల పట్ల పిల్లల్లో ఆసక్తిని పెంపొందించేలా, వారు సొంతంగా ఆ విషయాలను తెలుసుకుని, నేర్చుకునె విధంగా క్యూరియాసిటీ కల్పించాలని, ప్రస్తుత సమాజంలో విద్య నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, కేవలం పాఠ్యాంశాలకు మాత్రమే పరిమితం కాదని, దీనిని దృష్టిలో ఉంచుకొని పేరెంట్, టీచర్స్ మీటింగ్ ను సమర్థవంతంగా వినియోగించి పిల్లలకు సంపూర్ణ విద్య అందేలా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. పిల్లల కోసం పీటీఎం (పేరెంట్ టీచర్స్ మీటింగ్) ప్రతి నెలా ప్రభుత్వ పాఠశాలల్లో విధిగా నిర్వహించాలని, విద్యార్థుల తల్లిదండ్రులను ఉపాధ్యాయులు స్వయంగా పిటిఎం సమావేశాలకు ఆహ్వానించాలని, పీటీఎం సమావేశాల సందర్భంగా పాఠశాలను అలంకరించాలని, పండగ వాతావరణంలో పీటిఎం సమావేశాలు నిర్వహించాలని అన్నారు. పీటిఎం సమావేశంలో విద్యార్థులకు ఉన్న టాలెంట్, నైపుణ్యాలను వారి తల్లిదండ్రుల ముందు ప్రదర్శించాలని, పేరెంట్స్ తో ప్రతి విద్యార్థి గురించి ప్రత్యేకంగా చర్చించాలని, ప్రతి ఇళ్ళు పిల్లలకు మొదటి పాఠశాల అవుతుందని, ఇంటి వద్ద పిల్లలకు చదువుకునేలా మంచి వాతావరణం కల్పించాలని తల్లిదండ్రులకు తెలియ జేయాలని అన్నారు. ప్రస్తుత సమాజంలో ఉన్న ఆర్థిక అంతరాయాలు విద్యతో మాత్రమే తగ్గుతాయని, ఒక పిల్లవాడు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకుంటే వారి కుటుంబ స్థితిగతులు మారతాయని, ప్రస్తుత విద్యార్థుల మంచి భవిష్యత్తు కోసం మనమంతా గట్టి పునాది వేసేందుకు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నిరంతరాయంగా విద్య అందించాలనే ఉద్దేశంతో రాబోయే వేసవి కాలంలో జిల్లాలోని పలు ప్రాంతాల్లో ప్రత్యేక సమ్మర్ క్యాంపులు ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని, ప్రత్యేక సమ్మర్ క్యాంపుల ద్వారా పిల్లలకు కొత్త, కొత్త అంశాలు నేర్పించడం జరుగుతుందని అన్నారు.అనంతరం తెలంగాణ ఎడ్యుకేషన్ లీడర్షిప్ కలెక్టివ్ (టి.ఈ.ఎల్.సి) బృందం హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో మరింత సమర్థవంతంగా పేరెంట్, టీచర్స్ మీటింగ్ నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలపై ఉపాధ్యాయులకు శిక్షణ అందించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, పాఠశాల అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పి.ఎం. షేక్, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌బిఐ ప్రజల బ్యాంకా?బిజెపి ప్రభుత్వా బ్యాంకా?

- సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వై.యాకయ్య.
- ఎలక్టోరల్ బాండ్ల వివరాలను వెంటనే బహిర్గత చేయాలని డిమాండ్.




**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 12/అక్షరం న్యూస్:** రాజ్యాంగ విరుద్ధమైన ఎలక్టోరల్ బాండ్లను సుప్రీం కోర్టు తక్షణమే బహిర్గతం చేయాలన్న గౌరవ న్యాయస్థానం మాటను ఎస్ బి ఐ బ్యాంక్ ధిక్కరించడాన్ని నిరసిస్తూ సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం రోజు గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణలోని ఎస్ బి ఐ బ్యాంకు ముందు సిపిఎం పార్టీ పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని జిల్లా కార్యదర్శి వై యాకయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ బి ఐ ప్రజల బ్యాంక్ అని బిజెపి ప్రభుత్వాన్ని కాదని వారు గుర్తు చేశారు.అన్ని ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలను గుప్పెట్లో పెట్టుకున్న బిజెపి ప్రభుత్వం ఇప్పుడు బ్యాంకులను కూడా పెట్టుకుంది అన్నారు.బిజెపి ప్రభుత్వం అవినీతి అక్రమా సంపాదన కాపాడేందుకే ఎస్ బి ఐ పని చేస్తుందా అని వారు ప్రశ్నించారు.బిజెపి ప్రభుత్వానికి అనేక సంస్థలతో పాటు వివిధ మార్గాలలో వచ్చిన ఎలక్టోరల్ బాండ్ల వివరాల లెక్కలను తెలియజేయా లని గౌరవ సుప్రీంకోర్టు న్యాయస్థానం ఎస్ బి ఐ బ్యాంక్ కు ఆదేశాలు జారీ చేసిన ఇప్పటి వరకు వాటిని బహిర్గతం చేయకపోవడం వెనుక అంతర్యమే మిటని వారు ఈ సందర్భంగా ప్రశ్నించారు.పల్లె నుండి పట్టణం వరకు అంతా బిజెపి ప్రభుత్వ హయాంలోనే డిజిటల్ ఇండియాగా చేసామని గొప్పలు చెప్పుకుంటున్న బిజెపి ప్రభుత్వంలో సుప్రీంకోర్టు అడిగిన వివరాలకు క్షణాల్లో కంప్యూటర్ నుండి కోర్టుకు సమర్పించవచ్చు కానీ బ్యాంకు చైర్మన్ గౌరవ న్యాయ స్థానాన్ని నాలుగు నెలల సమయం అడగటాన్ని వారు తప్పుపట్టారు.కాబట్టి ఎస్ బి ఐ బ్యాంక్ వారు బిజెపి ప్రభుత్వంతో లాలూచి పడటం మానేసి వెంటనే ఎలక్టోరల్ బాండ్లను బహిర్గతం చేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా కూడా ఆందోళన ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కుమారస్వామి,మహేశ్వరి,నాయకులు లక్ష్మారెడ్డి, సాగర్, రాజ్ కుమార్, సురేష్, క్రాంతి, భాగ్య, పీర్ మహమ్మద్ ,లావణ్య, మహేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# 50 ఏళ్లుగా ప్రజలకు ఎన్నో సేవలు స్వచ్ఛంద కార్యక్రమాలు

- ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ ముద్దసాని ప్రమోద్ కుమార్ రెడ్డి.
- లయన్స్ క్లబ్ సేవలకు 2024-25 సంవత్సర లయన్స్ క్లబ్ రామగుండం నూతన కమిటీ ఎన్నిక.



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 12/అక్షరం న్యూస్:** లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం 2024 - 25 సంవత్సర నూతన కమిటీ ని మాజీ డిస్టిక్ గవర్నర్ ముద్దసాని ప్రమోద్ కుమార్ రెడ్డి లయన్స్ భవన్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రకటించారు. గత 50 ఏళ్లుగా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో పలు సామాజిక స్వచ్ఛంద సేవలు నిర్వహించామని, ఉచిత కంటి ఆపరేషన్లు,కృత్రిమ అవయవాల ప్రధానం ,పేదవారికి అన్నదానము,నేత్ర,దేహదానాలపై ప్రజలను చైతన్యవంతం చేస్తున్నామని ప్రమోద్ కుమార్ రెడ్డి తెలిపారు. లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మిడ్ డే మీల్స్ మీల్స్ అండ్ వీల్స్ ద్వారా మార్కెట్ ఏరియాలో హనుమాన్ దేవాలయాల వద్ద షిరిడి సాయి టెంపుల్ వద్ద నాలుగు రోజులు గోదావరిఖని బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని రోజుకు 200 మంది నిరుపేదలకు అన్నదానం చేస్తున్నామని అన్నారు అదేవిధంగా బాడీ ఫ్రీజర్లు ఆరు ఉన్నాయని వాటిని తక్కువ ధరకే అదే ప్రాతిపదికల అందజేస్తున్నామని ఆరు ప్రాంతాల్లో మీన్స్ అండ్ వీల్స్ కార్యక్రమంలో అన్నదానం చేస్తున్నామని అన్నారు రేకుర్తి కంటి హాస్పిటల్కు ప్రతి సంవత్సరం ఉచిత కంటే శిబిరాలు నిర్వహించి కంటి ఆపరేషన్ ఉన్నవారికి రేకుర్తి కంటి దావఖాన ద్వారా కంటి శస్త్ర చికిత్సలు చేస్తున్నామని అన్నారు. సేవా స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహిస్తూ రామగుండం లయన్స్ క్లబ్ అన్ని లయన్స్ క్లబ్ ల కంటే ముందుండి మంచి పేరు ప్రఖ్యాతలు ఉన్నాయని అన్నారు.

ఈ సంవత్సరం మరిన్ని సామాజిక సేవ కార్యక్రమాలు చేసేందుకు లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం అధ్యక్షులుగా పి మల్లికార్జున్,సెక్రటరీగా వడ్లకొండ ఎల్లప్ప, కోశాధికారిగా పాకాల గోవర్ధన్ రెడ్డి తో పాటు పలువురు వివిధ కమిటీలకు ఎన్నుకున్నామని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో లయన్స్ కె.రాజేందర్,బంక రామస్వామి,గుగ్గిళ్ళ రవీంద్రాచారి, రాజేష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం నూతన అధ్యక్ష కార్యదర్శులుగా పి.మల్లికార్జున్,వడ్లకొండ ఎల్లప్ప



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 12/అక్షరం న్యూస్:** లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం 2024-25 సంవత్సరం నూతన కమిటీ నీ ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా పి మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శిగా వడ్లకొండ ఎల్లప్ప, కోశాధికారిగా గోవర్ధన్ రెడ్డి లతోపాటు కార్యవర్గాన్ని ఎన్నిక చేసినట్లు ఫాస్టెస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ ముద్దసాని ప్రమోద్ కుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం గోదావరిఖని రామగుండం లయన్స్ క్లబ్ భవనంలో జరిగిన సమావేశంలో నూతన కమిటీని ప్రకటించారు.లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం అధ్యక్షులుగా ఎన్నికైన పి మల్లికార్జున్ మాట్లాడుతూ రామగుండం లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు గా కొనసాగిన వారిని,డిస్టిక్ గవర్నర్ ప్రమోద్ కుమార్ రెడ్డి లను వారు చేసిన స్వచ్ఛంద సేవా కార్యక్రమాలకు స్ఫూర్తిగా ఆదర్శంగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడుస్తూ ప్రజలకు పేదవారికి మరింత ఉన్నతమైన సామాజిక స్వచ్ఛంద సేవలను అందించేందుకు ముందుంటామని అన్నారు.తమపై విశ్వాసంతో తమను లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి కోశాధికారులుగా ప్రకటించిన లయన్ ప్రమోద్ కుమార్ రెడ్డి కి,లయన్స్ రాజేందర్, బంకరామస్వామి,గుగ్గిళ్ళ రవీందర్ చారి,రాజేష్ శర్మ లకు వారు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన మల్లికార్జున్ ఎల్లప్ప గోవర్ధన్ రెడ్డి లను లయన్స్ ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

## వర్చువల్ మీటింగ్ ద్వారా పి.ఎం ప్రారంభోత్సవ కార్యక్రమాలని వీక్షించిన కందుల సంధ్యారాణి



**జ్యోతి నగర్ మార్చ్ 12 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్:** తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ స్టేషన్ కు బొగ్గు సరఫరా నిమిత్తం నిర్మించిన టెర్మినల్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం రామగుండం రైల్వే స్టేషన్లో బిజెపి నేత కందుల సంధ్యారాణి తదితరులు వీక్షించారు. ఇటీవలే వికసిత్ భారత్ లో భాగంగా పలు రైల్వేస్టేషన్ల పునరుద్ధరణ కార్యక్రమాన్ని భారత ప్రధాని నరేంద్ర మోడీ చేపట్టడం జరిగింది. పునరుద్దరించిన 500 రైల్వే ప్రాజెక్టులని నేడు మహారాష్ట్ర నుండి పి.ఎం నరేంద్ర మోడి ప్రారంభించడం జరిగింది. ఇట్టి రైల్వే స్టేషన్స్ ప్రారంబోత్సవ కార్యక్రమాలని రామగుండం రైల్వే స్టేషన్ లో రైల్వే అధికారులు లైవ్ కార్యక్రమాన్ని ఎర్పాటు చెయ్యగా,ఈ కార్యక్రమానికి బిజేపి నాయకులు కందుల సంధ్యారాణి హజరై, లైవ్ ద్వారా ప్రధానమంత్రి మోడీ ప్రారంభోత్సవ కార్యక్రమాలని వీక్షించారు. కార్యక్రమ అనంతరం రైల్వే అధికారులు కార్యక్రమానికి విచ్చేసిన కందుల సంధ్యారాణి గారిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డివిజినల్ కమర్షయల్ మేనేజర్ బస్వరాజు,డివిజినల్ రైల్వే మేనేజర్ శ్రీ బ్రతేష్ కుమార్,చీఫ్ కమర్షయల్ ఇన్స్ పెక్టర్ సంతోష్ కుమార్,బుకింగ్ స్టాఫ్ వాణి,ఆల్ డివిజినల్ ఆఫీసర్స్,కార్పొరేటర్ కన్నూరి సతీష్, బిజేపి నాయకులు గాండ్ల దర్మపురి,సతీష్,తోట కుమార స్వామి,పైతరి రాజు,సురేష్,వినయ్, చిలువేరు కుమార్,సైదులు,పిడుగు విజయ్,పవన్ సింగ్,క్రాంతి తదితరులు పాల్గోన్నారు.

## కుమారుడి పెళ్లికి రావాలని రేణుకా చౌదరికి నామ ఆహ్వానం..



**ఖమ్మం /తల్లాడ మార్చి 12 (అక్షరంన్యూస్):** ఈ నెల 15వ తేదీన బాపట్లలో జరగనున్న తన కుమారుడు నామ భవ్య తేజ - శేష మన్షో జ్యోతి వివాహా మహెూత్సవానికి కుటుంబ సమేతంగా హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించి, ఆశీస్సులు అందించాలని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు మంగళవారం హైదరాబాద్ లోని స్వగృహంలో రేణుకా చౌదరిని మర్యాద పూర్వకంగా కలసి, వివాహా పత్రికను అందజేసి, ఆహ్వానించారు. నామ వెంట ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మానుకొండ రాధాకిశోర్ కూడా ఉన్నారు.

### రేణుకా చౌదరికి శుభాకాంక్షలు..

ఇటీవల రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికైన రేణుకా చౌదరిని హైదరాబాద్ లోని స్వగృహంలో మంగళవారం ఎంపీ నామ నాగేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలసి హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమెకు బొకే అందజేసి, అభినందనలు తెలిపారు.

## సాంబారు గిన్నెలో పడిన చిన్నారికి మెరుగైన చికిత్స అందించండి..

- కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి
- ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సందర్శన



**ఖమ్మం/ తల్లాడ మార్చి 12 (అక్షరంన్యూస్):** ఖమ్మం :ఇటీవల ప్రమాదవశాత్తు వేడి సాంబారు గిన్నెలో పడిపోయి తీవ్రంగా గాయపడిన పెరిక సింగారం గ్రామానికి చెందిన అడపాల మనోహర్ ను కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి మంగళవారం పరామర్శించారు. ఖమ్మంలోని ప్రభుత్వ ప్రధానాస్పత్రిలో చికిత్స పొందుతున్న ఈ బాలుడితో మాట్లాడి ధైర్యం చెప్పారు. మెరుగైన చికిత్స అందించాలని వైద్యులను కోరారు. అనంతరం ఆస్పత్రి మెడికల్ సూపరింటె%శీ%డెంట్ ఎల్.కిరణ్ కుమార్ ను కలిసి..వివరాలు తెలుసుకున్నారు. ఆస్పత్రి లోపల అంతా పరిశుభ్రంగా వుంచారని అభినందించారు. ఇలాంటి శ్రద్ధ నే కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు, నాయకులు దుంపల రవి, మంకెన వాసు తదితరులు పాల్గొన్నారు.

## నేడు, ఎల్లుండి ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో మంత్రి పొంగులేటి పర్యటన..



**ఖమ్మం/తల్లాడ మార్చి 12( అక్షరంన్యూస్)**

**ఖమ్మం :** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఈనెల 13,14వ తేదీల్లో ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. 13వ తేదీన పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం నాయకన్ గూడెం, గట్టు సింగారం, చేగొమ్మ, చౌటప్పల్ గ్రామాల్లో సీసీ రోడ్లకు శంఖుస్థాపన చేస్తారని తెలిపారు. డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ బంగ్లాలోని పురుషోత్తమాయ గూడెంలో జరిగే గంగాభవాని దేవత విగ్రహా ప్రతిష్టా మహెూత్సవంలో పాల్గొంటారని పేర్కొన్నారు. అదేవిధంగా తిరుమలాయపాలెం మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తారని తెలిపారు. ఖమ్మం రూరల్ మండలం జలగంనగర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవంలో, నాయుడుపేట, ఇందిరమ్మ కాలనీల్లో జరిగే పార్టీ కార్యక్రమాల్లో, పల్లెగూడెం, కామంచికల్ గ్రామాల్లో జరిగే ఆర్ అండ్ బీ రోడ్ల శంఖుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొంటారన్నారు. అనంతరం ఖమ్మం అర్బన్ బల్లెపల్లిలోని బ్లూమింగ్ మైండ్స్ పాఠశాల వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొంటారని తెలిపారు. 14వ తేదీన... కూసుమంచి మండలం జీళ్లచెర్వులో సీసీ రోడ్ల ప్రారంభోత్సవంలో పాల్గొంటారన్నారు. అదేవిధంగా కూసుమంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొంటారని వెల్లడించారు. అనంతరం నేలకొండపల్లి మండలం చెన్నారంలో ఆర్ అండ్ బీ రోడ్ల శంఖుస్థాపన, కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. కావున ఆయా మండలాల్లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై మంత్రి పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

# నిర్దేశించిన షెడ్యూల్ మేరకు పకడ్బందీగా పోషణ పక్షం అమలు



- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- 9 మార్చి నుంచి మార్చి 23 వరకు పోషణ పక్షం
- చిరుధాన్యాల వినియోగం పెంచేలా విస్తృత ప్రచారం కల్పించాలి
- పోషణ్ బీ, పడాయి బీ అంశంపై అవగాహన కల్పన
- ఇంటింటికి వెళ్లి పిల్లల గ్రోత్ మానిటర్ చేయాలి
- పోషణ పక్షం పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి, ప్రతినిధి మార్చి - 12 అక్షరం న్యూస్:** నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం పోషణ పక్షం కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పోషణ పక్షం పోస్టర్ ను అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మార్చి 9 నుంచి మార్చి 23 వరకు పోషణ పక్షం క్రింద నిర్దేశించిన కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. మనకు కొర్రలు, అరికెలు, ఊదలు, సామలు, అండు కొర్రేలు మొదలగు ఐదు రకాల చిరు ధాన్యాలు అందుబాటులో ఉంటాయని, ప్రజలలో చిరుధాన్యాల వినియోగం వల్ల కలిగే లాభాల పట్ల విస్తృత ప్రచారం కల్పించాలని, చిరుధాన్యాలలో ఉండే పోషక విలువలు పూర్తిస్థాయిలో వివరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో ఉన్న కిశోర బాలికలు, గర్భిణీలు, బాలింతలు, 5 ఏళ్ల లోపు పిల్లలకు పౌష్టికాహార లోపం లేకుండా చేయడమే పోషణ అభియాన్ లక్ష్యమని అన్నారు. ఈ సంవత్సరం పోషణ్ పక్షం కార్యక్రమాన్ని లిపోషణ్ బీ పడాయి బీ, సాంప్రదాయ ఆహార పద్ధతులపై అవగాహన, గర్భిణీల, చిన్న పిల్లల ఆరోగ్యమే ప్రధాన ఎజెండాగా నిర్వహిస్తున్నామని అన్నారు. ఆటల ద్వారా పోషకాహారంపై ప్రచారం చేయాలని, రక్తహీనత తగ్గించేందుకు గిరిజన గ్రామాల్లో చిరుధాన్యాలు, స్థానిక ఆహారం, సాంప్రదాయ ఆహారంపై అవగాహన కల్పించాలని, చిరు ధాన్యాలతో తయారు చేసిన సాంప్రదాయ వంటకాల పోటీలను నిర్వహించాలని, గర్భిణీల కోసం ఆరోగ్యకరమైన ఆహార పద్ధతులు నియమాల ప్రచారం చేయాలని, గర్భిణీల సంరక్షణ కోసం మగ వారికి గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, తల్లిపాలు ఇవ్వడంపై గృహ సందర్శన చేసి వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి సి.హెచ్. మధుమోహన్, మంథని రెవెన్యూ డివిజన్ అధికారి హనుమా నాయక్, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, పోషణ్ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ అనిల్ కుమార్, డిసిపిఓ కమలాకర్, పోషన్ అభియాన్ బ్లాక్ కో-ఆర్డినేటర్ హసీబ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దారు లేక ప్రజల ఇక్కట్లు..





- ప్రజలకు కాళీ కుర్చీ దర్శనం.
- అధికారి రాక కోసం ప్రజలు పడిగాపులు.
- సమస్యలు వినే వారే కరువయ్యారు.
- పట్టించుకోని కిందిస్థాయి అధికారులు.
- ఆవేదన చెందుతున్న ప్రజలు.

**ములుగు/నూగూరు వెంకటాపురం/మార్చి 12/ అక్షరం న్యూస్:** తహశీల్దార్ లేకపోతే ప్రజా సమస్యలను వినే వారే కార్యాలయంలో కరువయ్యారు.అధికారి రాక గురించి సమాచారాన్ని ఇచ్చే వారు కనిపించడం లేదు.వివిధ రకాల ధ్రువీకరణ పత్రాల కోసం,పెండిగ్ లోఉన్న భూసమస్యల పరిష్కారం కొరకు,తహసీల్దార్ కార్యాలయానికి వస్తున్న ప్రజలకు కాళీ కుర్చీ దర్శనమిస్తోంది.ఇది అను నిత్యం పునరావృత మౌతుందని విమర్శలు వినిపిస్తున్నాయి.తహశీల్దార్ అందుబాటులో లేకపోవడంతో ప్రజలు నానా ఇబ్బందులకు గుర వుతున్నారు.ప్రజల విజ్ఞప్తులను స్వీకరించ దానికి కిందిస్థాయి అధికారులు సుముఖత చూపడం లేదని ప్రజలు ఆవేదన చెందుతు న్నారు.అధికారి రాక గురించి కార్యాలయంలో పనిచేస్తున్న అధికారులను అడగగా మాకే తెలియదు అంటూ నిర్లక్ష్యంగా ప్రజలకు సమాధానం చెప్పడం గమనార్హం.మధ్యాహ్నం ఒంటిగంట సమయానికి తహశీల్దార్ రాకపోయేసరికి అధికారి ఎప్పుడొస్తారో తెలియక..ఆయన రాక కోసం మందు వేసవిలో కార్యాలయ ఆవరణలోని చెట్ల కింద ప్రజలు పడిగాపులు కాస్తున్నారు.అధికారి వ్యక్తిగత కారణాల రీత్యా,లేదా ప్రజా ప్రయోజనాల రీత్యా...విధి నిర్వహణలో బయటకు వెళితే బాధ్యతగా వ్యవహరించాల్సిన క్రింది స్థాయి అధికారులు తమకేమీ పట్టనట్లుగా ఉండటాన్ని ప్రజలు తప్పుపడుతున్నారు.చోటా,మోటా, నాయకులు కార్యాలయానికి వస్తే కుర్చీలు వేసి వారితో కబుర్లు చెప్పుకుంటూ...కిందిస్థాయి అధికారులు,కాలయాపన చేస్తూ..ప్రజలను పట్టించుకోవడంలేదని,అధికారుల తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.తహశీల్దార్ అందుబాటులో లేనప్పుడు కిందిస్థాయి అధికారులు బాధ్యతగా వ్యవహరించి,ప్రజల విజ్ఞప్తులను స్వీకరించాలి.తమ పని కాద న్నట్లుగా వృత్తి ధర్మాన్ని విస్మరిస్తు..వ్యవహరిస్తున్న అధికారుల తీరును ప్రజలు విమర్శిస్తున్నారు.మూడు నెలల కాలంలో ముగ్గురు తహశీల్దారులు మారడంతో సమస్యలు పరిష్కారం కావడం లేదనే చెప్పాలి. అధికారులు పట్టుమని పది రోజులు ఉండ కుండా బదిలీపై వెళుతుండడంతో పాలనపై పట్టు తప్పినట్లు అయిందని అభిప్రాయం వ్యక్తం అవుతుంది.ఎక్కడి సమస్యలు అక్కడే నెలకొన్నాయి.వెంకటాపురం మండలం ఏజెన్సీ ప్రాంతం కావడంతో అనేక సమస్యలు అపరిష్కృ తంగా నెలకొని ఉన్నాయి.శాశ్వతంగా ఎక్కువ కాలం పని చేసే తహశీల్దారుని నియమించి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని..కార్యాలయంలోని అధికారులు,ప్రజలకు జవాబుదారీ తనంగా పని చేసే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ ను ప్రజలు కోరుతున్నారు.

## గ్రీన్ బెల్ట్ స్థలంలో అక్రమంగా నిర్మించిన కట్టడాలను కూల్చివేసిన రామగుండం కార్పొరేషన్ శాఖ





**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి 12/అక్షరం న్యూస్:** రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ఎన్ టి పి సి మేడిపల్లి చౌరస్తా నుండి ముబారక్ నగర్ వరకు గ్రీన్ బెల్ట్ గా గుర్తించిన స్థలంలో అక్రమంగా నిర్మించిన కట్టడాలను రామగుండం నగర పాలక సంస్థ అసిస్టెంట్ సిటీ ప్లానర్ వి బి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో పట్టణ ప్రణాళికా విభాగం సిబ్బంది జె సి బి యంత్రం సహాయంతో మంగళవారం తొలగించారు. రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ సి .హెచ్. శ్రీ కాంత్ అనధికార కట్టడాల తొలగింపు పనులను పరిశీలించారు.

# సింగరేణి అతిథి గృహ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్







**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి12/అక్షరం న్యూస్:** దాదాపు 1000 గజాలలో 5 అంతస్తులతో 25 వేల చదరపు అడుగులతో 50 కోట్ల రూపాయలతో హైదరాబాద్ లో అత్యంత ఖరీదైన జూబ్లీహిల్స్ లో నిర్మించనున్నారు.సిఎండి బలరాం నాయక్ ఐఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,మంత్రులు శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్, కోల్ బెల్ట్ ఎమ్మెల్యే లు మాక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ప్రేమ్ సాగర్ రావ్,వివేక్ వెంకటస్వామి,వినోద్, ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకులు ధర్మపురి,త్యాగరాజు,వికాస్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పరామర్శిస్తూ.. ఓదారుస్తూ..





**- కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ముమ్మర పర్యటన...**
**- కూసుమంచిలో హఫీజ్ ఉద్దీన్ ఇంట రంజాన్ దీక్షా పరులతో ముచ్చట..**

**ఖమ్మం/ తల్లాడ మార్చి 12 (అక్షరంన్యూస్):** కూసుమంచి: కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి కూసుమంచి మండలం లో మంగళవారం ముమ్మరంగా పర్యటించారు. అనారోగ్యంతో బాధపడుతున్న పలువురి ఇళ్లకు వెళ్లి పరామర్శించి.. ఆర్థిక సాయం అందించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. నాయకన్ గూడెంలో కంచర్ల ఉప్పమ్మ, ముదిరెడ్డి గోపాల్ రెడ్డి, బొబ్బా అచ్చమ్మ, బయ్య నాగలక్ష్మి, ఎస్కే యాకూబ్ బీ లను పరామర్శించారు. ఆ తర్వాత గట్టుసింగారం, జుజుల్ రావుపేట గ్రామాల్లో పలువురి ఇళ్లకు వెళ్లి యోగ క్షేమాలు తెలుసుకున్నారు. సత్యనారాయణ రాజు, దాట్ల వెంకన్న, పడిశాల సక్కుబాయి, వెంకటి, నాగమ్మ, శ్రీరాముల నీలమ్మ



ల ఆరోగ్య పరిస్థితిని అడిగారు. అనంతరం లింగారం తండా లో వడిత్యవెంకటరాం ను పరామర్శించారు. ఎవరూ అధైర్య పడోద్దని.. అండగా ఉంటామని అభయమిచ్చారు.

రాజీవ్ గాంధీకి నివాళి..ముస్లింలతో మాటామంతీ..
కూసుమంచి లోని ప్రధాన రహదారి వెంట దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు హఫీజుద్దీన్ నివాసానికి వెళ్లారు. రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా.. తొలి రోజా (ఉపవాసం) దీక్షను చేపట్టగా శు భాకాంక్షలు తెలిపారు. మసీద్ కమిటీ పెద్దలు, ముస్లింలతో ముచ్చటించారు. ఎలాంటి ఆటంకాలు లేకుండా.. ప్రశాంతంగా ఉపవాస మాసం గడవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు, నాయకులు లింగారెడ్డి భీష్మాచారి, సూర్యనారాయణ రెడ్డి, పెంద్ర అంజయ్య, బెల్లంపల్లి లక్ష్మీకాంతమ్మ, రవీందర్, కంచర్ల నరేందర్ రెడ్డి, ఇందుర్తి వెంకటరెడ్డి, సుధీర్ రెడ్డి , శ్రీనివాసరెడ్డి, మల్సూరు, కనతారు నాగయ్య, నాగండ్ల నరసింహారావు, ముదిరెడ్డి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 74 పోస్టులు ఏ ప్రాతిపాదికన నియమించారు?

**- ఖని మెడికల్ కళాశాలలో ఉద్యోగం కావాలంటే మెరిట్, అనుభవం చదువు అవసరం లేదు కేవలం అధికార పార్టీ నేతలు, ప్రిన్సిపల్ అండ దండలు ఉంటె చాలు.**
**- ఒక ఉద్యోగానికి అన్ని రకాలా అర్హత 90% ఉంటే ఉద్యోగం రాదు.**
**- 70% ఉన్నవారికి ఉద్యోగం ఇస్తున్నారు**
**- అర్హులైన వారికి ఉద్యోగాలు ఇవ్వకుండా అర్హత లేని వారికి ఉద్యోగాలు ఇస్తున్నారా?**
**- 74 పోస్టులు ఏ ప్రాతిపాదికన నియమించారు వాటి పై శ్వేత పత్రం విడుదల చేయండి.**
**- ప్రభుత్వ ఆస్పత్రి, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ దా లేక అధికార పార్టీ వారిదా?**



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి12/అక్షరం న్యూస్:** రామగుండం మెడికల్ కళాశాలలో మొదటి నుండి ఉద్యోగాల విషయంలో స్థానిక నిరుద్యోగులకు అన్ని రకాలుగా నష్టపోతున్నారని రాజకీయ జోక్యం పెరుగుతుందని అసలైన అర్హులైన నిరుద్యోగులకు ప్రభుత్వ ఆస్పత్రిలో కాని మెడికల్ కళాశాలలో స్థానికులకు ఉద్యోగాలు రాకుండా ప్రిన్సిపల్ చేస్తున్నారని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం మద్దెల దినేష్ మాట్లాడుతూ 29-09-2023 నాడు వారధి పేరుతో ఔట్ సోర్సింగ్ ద్వారా దాదాపు వివిధ రకాల 74 ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చారని వాటిని 07-10-2023 వరకు వారధి సొసైటీ ద్వారా జిల్లా కార్యాలయంలో ధరకాస్తు చేసుకోవాలని ప్రకటన విడుదల చేశారు.తదనంతరం ప్రిన్సిపల్ ప్రోత్బలంతో వారధి ద్వారా ఎంపికైనటువంటి అభ్యర్థులు అనేక అవకతవకలు జరిగాయని వాటిని స్థానిక జిల్లా కలెక్టర్,శాసనసభ్యులు నిలిపివేయడం జరిగిందని,తర్వాత ఎలాంటి నోటిఫికేషన్ లేక ఇప్పుడు కొత్తగా దాదాపు 74 పోస్టులను ఏ ప్రాతిపాదికన ప్రకారం ఖాళీగా ఉన్న పోస్టులను నిరుద్యోగులతో నియమించారని అధికార పార్టీ నేతల అండదండలతో,ప్రిన్సిపల్ ప్రోత్సాహంతోనేకొంతమంది మరికొంత మందిని అర్హత లేకున్నా సంబంధించిన పోస్టులకు అనుభవం లేకున్నా వారికి అధికారపార్టీకి అనుకూలంగా ఉన్నవారికి దాదాపు మంత్రి పేరు మీద 20 మంది రావడం,మరికొన్ని స్థానిక ఎమ్మెల్యే, ప్రిన్సిపల్ నియమించుకోవడం దీని వల్ల నిజమైన అర్హులకు ఉద్యోగాలు రాకుండా చేసిన ఘనత మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ ది అని మండిపడ్డారు. గతంలో వారధి ద్వారా ఎంపికైనటువంటి నిజమైన అన్ని అర్హతలు ఉన్న అభ్యర్థులకు ఫోన్లు చేసి త్వరలో మీకు ఉద్యోగం వస్తదని చెప్పి ఇప్పుడు కనీసం వారికి ఫోన్లు గాని మెసేజ్లు గాని ఏది చెప్పకుండా కొత్త అభ్యర్థులను ఎంపిక చేయడం పట్ల పాత అభ్యర్థులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు వీటన్నింటికీ ప్రిన్సిపల్ పూర్తి బాధ్యత వహించాలని నిరుద్యో స్థానిక నిరుద్యోగులతో చెలగాటమాడుతున్నారని అసలు ఈ 72 పోస్టులను ఏ విధంగా నియమించారని ఉదాహరణకు అన్ని రకాల అనుభవం ఉండి చదువుండి అర్హత ఉన్నటువంటి 90 శాతం అర్హత ఉన్న వారికి కాకుండా 70 శాతం ఉన్నవారికి ఏవిధంగా ఉద్యోగాలు ఇస్తారని ప్రశ్నించారు.ఒక ముఖ్య ప్రజాప్రతినిధికి ఎలైన్ సంస్థ నిర్వాహకులు దగ్గర కావడంతో ఇష్టానుసారంగా అవకతవకలు చేస్తున్నట్లు సమాచారం అన్నారు.ఏది ఏమైనా ఆసుపత్రికి కొన్ని దుష్టశక్తులు శనిలా దాపరించాయని అవినీతికి పాల్పడుతున్నటువంటి వారిని వెంటనే విచారణ చేసి సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు.స్థానిక నిరుద్యోగులను మోసం చేస్తూ వారికి ఉద్యోగాలు రాకుండా అడ్డుకుంటున్న వారికి అన్ని రకాలుగా ప్రజలే బుద్ధి చెప్తారని,స్థానిక ప్రిన్సిపల్ ని సస్పెండ్ చేయాలని హెచ్చరించారు.

# సుదీర్ఘ సంఘర్షణలో గెలిచిన న్యాయం





DU PROF GN SAIBABA FINALLY ACQUITTED AFTER LOSING...
3,588 DAYS
Nagpur bench of Bombay High Court holds that the prosecution has failed to prove that ailing wheelchair-bound professor, arrested 10 years ago, had any links with banned Maoists » P10
BY FAIZAN KHAN
MAY 9, 2014 The day Prof G N Saibaba was arrested from his Delhi home
AUGUST 1, 2020 Day Saibaba's mother died, without fulfilling her final wish of seeing him one last time, as he was denied bail
OCTOBER 14, 2022 Day the Bombay High Court acquitted him the first time
APRIL 19, 2023 Day the Supreme Court overturned his acquittal, extending his incarceration
ILLUSTRATION: UDAY MOHITE

**- ప్రొఫెసర్ సాయిబాబు' నిర్దోషిగా తీర్పు.**

**సుల్తానాబాద్,/అక్షరం ప్రతినిధి:** ఓ వ్యక్తి శక్తి గా మారి అధికారాన్ని ప్రశ్నిస్తే ఎంతటి వెధన ను అనుభవించాల్సి వస్తుందో,జీవితం ఎంత దుర్భరంగా మారుతుందో,ఈ కథనం చదివితే మీకే అర్థం అవుద్ది. కొందరి జీవితాలను చిది మేయాలని, కుతంత్రాలు చేస్తే ,కొంత కాలానికి చెరగని చరిత్ర గా ఎదిగి మనల్ని ప్రశ్నిస్తూనే ఉంటాయి. సమాజ పౌరుడిగా, ప్రశ్నిచే గొంతుకగా ప్రొఫెసర్ సాయిబాబా చేసిన త్యాగం,అనుభవించిన వెధనకు కళ్ళు సుడిగుండాలవుతాయి.ఆంధ్ర ప్రదేశ్ తూర్పు గోదావరి జిల్లా కు చెందిన గోకర కొండ సాయిబాబా,ఓ నిరుపేద రైతు కుటుంభం లో జన్మించారు,పోలియో కారణంగా ఐదేళ్ల వయసులో కాళ్ళు చచ్చుబడి పోయాయి, కేవలం కుర్చీకె పరిమితంగా జీవితం మారిపోయింది. సాయి బాబా మానసికంగా చాలా చురుకైన వారు, అందుకే తన వైకల్యాన్ని లెక్క చేయకుండా అధ్యాపకుల సహాయంతో అమలాపురంలో డిగ్రీ వరకు చదువు పూర్తి చేసి,యునివర్సిటి ఆఫ్ హైదరాబాద్,సెంట్రల్ యునివర్సిటిలో విదేశీ భాషల్లో పై చదువులు చదివి డిల్లీ లోని రామ్ లాల్ ఆనంద్ కాలేజీలో ఇంగ్లిష్ భోదన చేస్తూ తన పి.హెచ్.డి.పూర్తి చేశారు. ప్రొఫెసర్ సాయిబాబా వామ పక్ష భావజాలంతో మానవ హక్కుల పై గళమెత్తారు. విద్యార్థుల్లో ప్రభుత్వాన్ని,పాలన విధానాన్ని ప్రశ్నించే విధంగా వారిని తయారు చేయడం మొదలెట్టారు. ప్రొఫెసర్ సాయిబాబా మంచి సాహిత్య కారులు,ఎన్నో పుస్తకాలు రాశారు, మరెన్నో పేరుపొందిన రచనలను తెలుగు భాష లోకి అనువదించారు.ఆల్ ఇండియా రెసిస్టెన్స్ పీపుల్ ఫోరం అనే సంస్థ లో కార్యదర్శి గా భాద్యతలు చేపట్టి పీడిత,అణగారిన వర్గాల,హక్కుల కోసం పోరాటం మొదలు పెట్టారు.ఇదిలా సాగుతుండగా ఒకానొక రోజు ప్రభుత్వ దర్యాప్తు సంస్థ కు చెందిన కొందరు అధికారులు సాయిబాబా ఇంటి ను సోదా చేశారు, వామ పక్ష భావజాల పుస్తకాలు దొరకడం తో అర్బన్ నక్సల్ అనే అనుమానం తో అరెస్టు చేసి జైలులో పెట్టారు, ఆ తర్వాత చట్ట పర మైన విచారణ మొదలయ్యింది. దాదాపుగా ఎనిమిదిన్నర యేళ్ళు 'అండా సెల్' లో గడిపారు, 'అండా సెల్' అంటే గుడ్డు ఆకారంలో 10 అడుగుల గది. ఎత్తైన గోడల తో నిర్మించబడిన ఓ ఇరుకైన పై కప్పు లేని జైలు. వెలుతురు ఉండదు,పై కప్పు ఉండదు,దోమలు,ఈగల తో పాటు ఎండా కాలం లో వేడి చలి కాలం లో చలి, వర్షాకాలంలో వర్షం ఇలా అన్నింటిని సహిస్తూ ఒంటరిగా ఉండాల్సిందే, దేశానికి ప్రమాదకర వ్యక్తులను, తీవ్రవాదులను, నక్సలైట్లను ఇలాంటి జైల్లో ఉంచుతారు.ఇక్కడ జీవితం నరకం కంటే హీనంగా ఉంటుంది. తన పైన మోపిన అభియోగాల పై తన వాదనలు వినిపిస్తూ ఎనిమిదిన్నర యేళ్ళు సంఘర్షించారు. దేశంపై యుద్ధం చేస్తున్నారని, మావోయిస్టులతో సంబంధాలు ఉన్నాయని 2014లో 90శాతం వైకల్యంతో వీల్‌చైర్‌కు పరిమితమైన సాయిబాబా, మరో ఐదుగురిని మహారాష్ట్ర పోలీసులు అరెస్టు చేయగా, కేసు విచారణను జాతీయ దర్యాప్తు సంస్థ చేపట్టింది. 2017లో గడ్చిరోలి సెషన్స్ కోర్టు నిందితులందరికీ జీవిత ఖైదు విధించింది. అప్పటి నుంచి సాయిబాబా జైల్లో శిక్ష అనుభవిస్తున్నారు.ప్రభుత్వం, కోర్టు,మధ్య జరిగిన ఈ న్యాయ పోరాటం ఎన్నో సార్లు ఎన్నోమలుపులు తిరిగింది .చివరికి బాంబే హైకోర్టు, సాయిబాబా సహ మిగతా నిందితులను నిర్దోషులుగా ప్రకటిస్తూ తీర్పు వెలువరించింది. దీంతో ' ఎనిమిదిన్నర ఏళ్ల పోరాటం ఫలించి సాయిబాబా జైలు నుంచి విడుదల అయ్యారు.ఇప్పుడొక కొత్త జీవితం కోసం నడుం బిగిస్తున్నారు.ఇక్కడ మనమంతా ఆలోచించాల్సిన విషయం ఒక్కటుంది. చట్ట లొసుగులను అడ్డం పెట్టుకుని రాజకీయ నాయకుల తో పాటు, కొంట్రాక్టర్లు, చిన్న చితకా నాయకులు గా చెలామణి అయ్యే వారు దొరికిన వారికి దొర్కికినంత అన్నట్లుగా దోచేస్తున్నారు.నకిలీ మందులు,డ్రగ్స్,చివరికి తినే తిండి కూడ స్వచ్ఛత లేకుండా ప్రజల జీవితాల తో చెలగాట మాడుతున్నా ఏ చట్టం, కూడ పనికి రాకుండా పోయింది.కేవలం ప్రశ్నించడం నేరంగా పరిగణించి, దేశ భద్రత కు ముప్పుగా భావించి కఠిన కేసుల్లో బుక్ చేసి జీవితాలను చిదిమేయడం ఒక ఉన్మాద చర్య,ఇదెంత మాత్రం సమంజసం కాదు.ఇలాంటి వారెందరో సంవత్సరాల తరబడి జైల్లో మగ్గి చివరకు నిర్దోషులు గా విడుదలయ్యారు, వంద మంది దొషులు తప్పించుకున్నా ఒక నిర్దోషికు శిక్ష పడకూడదు అనే మన న్యాయ వ్యవస్థ ఇలాంటి తప్పిదాలతో నవ్వుల పాలవుతుంది. విద్యావంతులు,మేధావులు,ఈ రకమైన చర్యలను ఖండిచాలి, ప్రత్యాన్మయ చట్టాలు ఉనికి లోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా బండి మాధవరావు...




**ఖమ్మం/ తల్లాడ మార్చి 12 (అక్షరంన్యూస్):** తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ పాత కమిటీని రద్దు చేస్తూ మంగళవారం నూతన జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ ను నియమిస్తూ అధికారికంగా ప్రకటించగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా ఖమ్మంకు చెందిన బండి మాధరావును నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ పెట్టం నవీన్ అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ బండి మాధవరావు మాట్లాడుతూ... తనపై అపార నమ్మకంతో ఎంతో ఉన్నతమైన బాధ్యతలను అప్పగించిన రాష్ట్ర సోషల్ మీడియా చైర్మన్ మన్నే సతీష్ కి, కోఆర్డినేటర్ పెట్టం నవీన్ కి, ఖమ్మం పార్లమెంట్ ఇన్చార్జ్ గీత ఐనాలకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ... తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కకి, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి, ఖమ్మం పార్లమెంట్ ఇంచార్జ్ కోమటిరెడ్డి వెంకటరెడ్డికి, ఖమ్మం జిల్లా డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్ కి, నగర కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ.జావేద్ కి, నాయకులందరికీ పేరు పేరునా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న డిసిసిబి చైర్మన్ దొండపాటి..




**ఖమ్మం/తల్లాడ మార్చి 12 (అక్షరంన్యూస్):** డిసిసిబి చైర్మన్ ఖమ్మంపాడు సొసైటీ చైర్మన్ సీనియర్ నాయకులు దొండపాటి వెంకటేశ్వరరావు మంగళవారం ఖమ్మం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్ మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా దొండపాటికి కాంగ్రెస్ కండువా కప్పి వారు కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.

## మద్యానికి అలవాటు పడి యువకుడు ఆత్మహత్య



**జ్యోతి నగర్ మార్చ్ 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** ఎన్ టి పి సి న్యూ పోరట్ పల్లి కి చెందిన బుట్టి వేణ 33 సోమవారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరిపోసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఎన్టిపిసి ఎస్ఐ ఉదయ్ కిరణ్ తెలిపారు. ఎస్సై చెప్పిన వివరాల ప్రకారం అతడికి వివాహమై ఇద్దరు కూతుళ్లు అక్షర 11 సంవత్సరాలు ఐశ్వర్య ఆరు సంవత్సరాలు మరియు ఒక కొడుకు హర్షవర్ధన్ మూడు సంవత్సరాలు సంతానం కలదు వేణు గత కొన్ని సంవత్సరాలుగా మద్యానికి బానిసై ఏ పని చేయకుండా తిరుగుతూ తేదీ 11 3 2024 రోజున మధ్యాహ్నం 03:09 గంటలకు మద్యం తాగి లేబర్ క్యాంప్ వద్ద ఉండగా అతని భార్య స్వర్ణలత తీసుకువచ్చి మేర కాలనీలో వాళ్ళు కిరాయికి ఉండే ఇంటిలో పడుకోబెట్టి దగ్గరలోనే న్యూ పోరాట్ పల్లి లో ఉండే తన అత్తగారింటికి వెళ్లి తిరిగి సాయంత్రం 4:30 గంటల సమయానికి ఇంటికి వచ్చేసరికి వేణు తువ్వాళాలతో ఫ్యాన్ కి ఉరివేసుకొని వేలాడుతుండగా వెంటనే ఉరి నుండి దించి ఆసుపత్రికి తీసుకెళ్లేసరికి అప్పటికే చనిపోయినట్లుగా డాక్టర్లు నిర్ధారించారు మృతుడి తండ్రి బుట్టి భీమయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని వివరించారు.

## మృతుని కుటుంబానికి కానిస్టేబుళ్ల ఆర్థిక సహాయం...



**ఖమ్మం/తల్లాడ మార్చి 12 (అక్షరంన్యూస్):** 2000 బ్యాచ్ కి చెందిన భూక్య లోకేచంద్ ఈ ఏడాది ఫిబ్రవరి 4 న అనారోగ్యంతో మరణించాడు. తోటి బ్యాచ్ కానిస్టేబుళ్లు మరియు పోలీస్ అధికారులు మృతిచెందిన కానిస్టేబుల్ కుటుంబానికి అండగా నిలబడి తమవంతు సహాయంగా 2,27,000 రూపాయల చెక్ ను మంగళవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతులు మీదగా లోక్‌చంద్ సతీమణి జ్యోతి కి చెక్కును అందజేశారు.

## నేడు మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలి...

**- వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్**



**ఖమ్మం/ వైరా మార్చి 12 (అక్షరంన్యూస్):** సీతారామ ప్రాజెక్ట్ నీళ్ళు వైరా రిజర్వాయర్ లోకి తీసుకొచ్చేందుకు నేడు శంకుస్థాపన కార్యక్రమంకు రానున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు కెప్టెన్ ఉత్తంకుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటనలో విజయవంతం చేయాలని వైరా శాసనసభ్యులు మాలోతు రామదాసు నాయక్ పిలుపునిచ్చారు. సోమవారం రాయలం విలేకరులతో మాట్లాడుతూ వైరా రిజర్వాయర్ కుడి కాలువ లాకుల వద్ద సాయంత్రం 3 గంటలకు శంకుస్థాపన కార్యక్రమం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమానికి వైరా నియోజకవర్గ ఆయకట్టు రైతాంగం కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు అనుబంధ సంఘాల అధ్యక్షులు కార్యకర్తలు అభిమానులు సకాలంలో విచ్చేసి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ వైరా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి, కొణిజర్ల మండలం కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డే నారాయణ రావు, ఏన్కూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు స్వరం నరేంద్ర, వైరా సొసైటీ ఛైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా పట్టణ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, టిపిసిసి సభ్యులు కట్ల రంగారావు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, దాసరి దానియేలు, వైరా నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, మచ్చ వేంకటేశ్వరరావు, పనితి శ్రీను, తనికెళ్ళ ఎంపీటీసీ గుండ్ల కోటేశ్వరరావు, వైరా మున్సిపాలిటీ కౌన్సిలర్స్ బత్తుల గీత, గుడిపుడి సురేష్, కట్ల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ధరణి పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిశీలించాలి

- జనగామ ఆర్డీవో కొమురయ్య



**జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), మార్చి 12:** ధరణి స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాంలో భాగంగా రైతుల నుండి వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించి సమస్యలను పరిష్కారించాలని జనగామ ఆర్డీవో కొమురయ్య రెవెన్యూ అధికారులను ఆదేశించారు. రఘునాథపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన మంగళవారం సందర్శించి ధరణి స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాంలో బాధితుల నుండి వచ్చిన దరఖాస్తుల పరిశీలన కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆర్డీవో కొమురయ్య మాట్లాడుతూ ధరణి స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాంను ఈ నెల 14 నుండి 17 వరకు ప్రభుత్వం పెంచడం జరిగిందని, పెండింగ్ దరఖాస్తులను గడువు లోపు పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని అన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ పి.యుగేందర్. డిటీ సదానందం, ఆర్ లు బలరాం, శ్రీనివాస్ తదితర పాల్గొన్నారు.

## తాగునీటి బోరుకు మరమ్మతులు చేయించిన ఆలయ డైరెక్టర్ దగ్గుల నాగిరెడ్డి...



**ఖమ్మం/ తల్లాడ మార్చి 12 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలంలోని గొల్లగూడెం గ్రామ సమీపంలోని ప్రధాన రహదారి పక్కన ఉన్న తాగునీటి బో నీలాద్రి దేవస్థానం డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దగ్గుల నాగిరెడ్డి సోమవారం మరమ్మత్తులు చేయించారు. బోరు చుట్టు నీరు నిల్వ ఉండటంతో దోమలు, ఈగలు స్వైర విహారం చేస్తున్నాయి. నిత్యం ఈ బోరు నుండి తల్లాడలోని గొల్లగూడెం రూట్లో ఉన్న కాలనీ ప్రజలతోపాటు గొల్లగూడెం గ్రామస్తులు తాగునీరును వాడుతూ ఉంటారు. ఈ నేపద్యంలో ఆ బోరు చుట్టూ పిచ్చి మొక్కలు, నిల్వ ఉన్న నీరు ఆగిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని నాగిరెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన ఆయన పొక్లెయిన్ సహాయంతో మరమ్మతులు చేయించారు. ఆయనతోపాటు కాంగ్రెస్ పార్టీ గొల్లపూడి నాయకులు బీరెడ్డి ముత్తారెడ్డి ఆ పనులను దగ్గర నుండి చేయించారు. ఈ సందర్భంగా స్థానికులు వారికి అభినందనలు తెలిపారు.

## పరామర్శిస్తూ ఓదారుస్తూ.. కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ముమ్మర పర్యటన



**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / మార్చి 12 /అక్షరం న్యూస్ :** కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి కూసుమంచి మండలం లో మంగళవారం ముమ్మరంగా పర్యటించారు. అనారోగ్యంతో బాధపడుతున్న పలువురి ఇళ్లకు వెళ్లి పరామర్శించి.. ఆర్థిక సాయం అందించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. నాయకన్ గూడెంలో కంచర్ల ఉప్పమ్మ, ముదిరెడ్డి గోపాల్ రెడ్డి బొబ్బా అచ్చమ్మ, బయ్య నాగలక్ష్మి, యాకూబ్ బీ లను పరామర్శించారు. ఆ తర్వాత గట్టుసింగారం జుజుల్ రావుపేట గ్రామాల్లో పలువురి ఇళ్లకు వెళ్లి యోగ క్షేమాలు తెలుసుకున్నారు. సత్యనారాయణ రాజు దాట్ల వెంకన్న, పడిశాల సక్కుబాయి వెంకటి నాగమ్మ శ్రీరాముల నీలమ్మ ల ఆరోగ్య పరిస్థితిని అడిగారు. అనంతరం లింగారం తండా లో వడిత్యవెంకటరాం ను పరామర్శించారు. ఎవరూ అధైర్య పడోద్దని.. అండగా ఉంటామని అభయమిచ్చారు.

**.రాజీవ్ గాంధీకి నివాళి..ముస్లింలతో మాటామంతీ...**

కూసుమంచి లోని ప్రధాన రహదారి వెంట దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు హాఫీజుద్దీన్ నివాసానికి వెళ్లారు. రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా.. తొలి రోజా ఉపవాసం దీక్షను చేపట్టగా శుభాకాంక్షలు తెలిపారు. మసీద్ కమిటీ పెద్దలు ముస్లింలతో ముచ్చటించారు. ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రశాంతంగా ఉపవాస మాసం గడవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు నాయకులు లింగారెడ్డి భీష్మాచారి సూర్యనారాయణ రెడ్డి పెంద్ర అంజయ్య, బెల్లంపల్లి లక్ష్మీకాంతమ్మ, రవీందర్ కంచర్ల నరేందర్ రెడ్డి, ఇందుర్తి వెంకటరెడ్డి సుధీర్ రెడ్డి శ్రీనివాసరెడ్డి మల్సూరు, కనతారు నాగయ్య నాగండ్ల నరసింహారావు ముదిరెడ్డి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపిన కళాకారులు...

- మేము అడగగానే మా ప్రదర్శనలు నిర్విఘ్నంగా జరిపినందుకు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపిన కళాకారులు



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, మార్చ్ - 12 (అక్షరం న్యూస్):** వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ని జిల్లా సాంస్కృతిక కళా సంస్థల సమాఖ్య,వేములవాడ నృత్య కళానికేతన్ సేవాసంస్థ కళాకారులు మంగళవారం ఉదయం ఎమ్మెల్యే కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా మహాశివరాత్రి వేడుకల్లో భాగంగా నిర్వహించిన శివార్చన సాంస్కృతిక కార్యక్రమంలో శివసాక్షాత్కారం అనే నాటకప్రదర్శన మరియు మహిళా కళాకారుల కోలాట ప్రదర్శనకు అవకాశం కల్పించిన ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి కళాకారులందరూ ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపి సత్కరించనైనది ఈ కార్యక్రమంలో కళాసంస్థల వ్యవస్థాపక అధ్యక్షులు కళాతపస్వి యెల్ల పోశెట్టి, గౌరవ అధ్యక్షులు బొడ్డు రాములు, జిల్లా అధ్యక్షులు సావనపల్లి శ్రీనివాస్, జిల్లాప్రధాన కార్యదర్శి వారాల దేవయ్య,సేవాసంస్థ అధ్యక్షులు మానువాడ లక్ష్మీనారాయణ,సేవాసంస్థ ప్రధానకార్య దర్శి వెంపటి సంతోష్ కుమార్, పడిగెల స్వప్న, కల్లెడ నర్సవ్వ,యెల్ల లత, పందిరి విజయ,పల్లికొండ రుక్మిణి పల్లికొండ సుమలత,పల్లికొండ లక్ష్మి, పల్లికొండ పద్మ తదితర కళాకారులు పాల్గొన్నారు.

# పర్యావరణహితమైన ఎలక్ట్రిక్ నాన్ ఏసీ బస్సులు వచ్చేశాయ్..






**ఖమ్మం/ తల్లాడ మార్చి 12 (అక్షరంన్యూస్):** తెలంగాణ ఆర్టీసీ తొలిసారిగా ఎలక్ట్రిక్ గ్రీన్ మెట్రో ఎక్స్ ప్రెస్ నాన్ ఏసీ బస్సులను వాడకంలోకి తెచ్చింది. మహాలక్ష్మి పథకం వర్తించే ఈ బస్సులను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క , రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ , రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఇవాళ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ ఆర్ టి సి ఎండీ వీసీ సజ్జనర్ , ఐపీఎస్, ఇతర ఆర్టీసీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.





# సిఈఆర్ క్లబ్‌లో వ్యాయామశాలను ప్రారంబించిన ఆర్.జి.1జిఎం





**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/మార్చి12/అక్షరం న్యూస్:** రామగుండం ఏరియా 1 జవహార్ లాల్ నెహ్రు స్టేడియం పక్కన,సిఈఆర్ క్లబ్ లో నూతన వ్యాయామ శాలను జిఎం చింతల శ్రీనివాస్ చేతుల మీదుగా రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. జిఎం మాట్లాడుతూ సింగరేణి సంస్థ కార్మికుల సంక్షేమం,వైద్య,ఆరోగ్యం కోసం ఎంతో ఖర్చు చేస్తుందని ఇందులో భాగంగా మంగళవారం సుమారు 7 లక్షల వ్యయంతో అధునాతన జిఎం ఐటమ్స్ ( ట్రేడ్ మిల్,ఎక్సర్ సైజ్ సైకిల్స్,లెగ్ ప్రెస్ మిషిన్,బెంచ్,పవర్ మిషిన్, చిన్నింగ్ అండ్ బార్) యంత్రాలతో నూతన జిమ్ ను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు.

ఈ అవకాశాన్ని ఉద్యోగులు తప్పక వినియోగుంచు కొని చక్కటి ఆరోగ్యం పెంపొందించు కోవాలని జిఎం కోరారు.వ్యాయామం అనేది శారీరక దృఢత్వం, ఆరోగ్యం కోసం చేసే శారీరక ప్రక్రియ.వ్యాయామం ఎక్కువగా కండరాలను,రక్త ప్రసరణ వ్యవస్థను మెరుగు పరచడానికి, క్రీడలలో మంచి ప్రావీణ్యత సాధించడానికి, అధిక బరువు తగ్గించుకోవడానికి, మానసిక ఉల్లాసం కొరకు చేస్తారు. క్రమం తప్పకుండా చేసే వ్యాయామం చేయడం వలన మన శరీరపు వ్యాధినిరోధక శక్తి పెంపొందుతుంది, గుండెకు సంబంధించిన వ్యాధులు, స్థూలకాయం, మధుమేహం వంటి వ్యాధులు రాకుండా నిరోధిస్తుంది. కొన్ని రకాల మానసిక వ్యాధుల వారికి ఇది తోడ్పడుతుంది. శారీరక అందాన్ని పెంపొందించడం ద్వారా ఆత్మవిశ్వాసాన్ని కలుగచేస్తుంది. తద్వారా మానసిక ఒత్తిడుల నుంచి కూడా దూరం చేస్తుంది.బాల్యంలోనే వచ్చే ఊబకాయం లాంటి సమస్యలకు వ్యాయామం చక్కటి పరిష్కారం.వ్యాయామం సంపూర్ణ ఆరోగ్యానికి చాల అవసరం. మన శరీరపు బరువును నియంత్రించడానికి, కండరాలను దృఢంగా శక్తివంతంగా ఉంచడానికి, ఎముకలను బలంగా చేయడానికి, వ్యాధి నిరోధక శక్తిని వృద్ధి చెందడానికి తోడ్పడుతుంది. దైనందిక వ్యాయామం వలన అధిక రక్తపోటు,స్థూలకాయం,గుండె జబ్బులు,మధుమేహం, నిద్రలేమి,మానసిక రోగాల వంటి దీర్ఘకాలిక వ్యాధులు రాకుండా నివారించవచ్చునని జిఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జిఎం రాంమోహన్, పర్సనల్ ఏజీఎం లక్ష్మి నారాయణ, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరి అరెల్లి పోషం,కార్పోరేటర్లు 11,31 డివిజన్ పెద్దెల్లి తేజస్విని,అడ్డాల స్వరూపా,సివిల్ ఎజిఎం నాగేశ్వర్ రావు సీనియర్ పి.ఒ అండ్ హనరబుల్ సెక్రటరి బంగారు సారంగపాణి, రాజం, ప్రభాకర్, స్పోర్ట్స్ సూపర్ వైజర్ రమేష్, స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ రాజయ్య, సత్యనారాయణ, జాన్ కెనడి, పాషా ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మతోన్మాద ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం

- మహిళలపై జరుగుతున్న అన్ని రకాల దాడులను ప్రతిఘటిద్దాం
- పిఓడబ్ల్యు రాష్టనాయకురాలుకోడిపుంజుల లక్ష్మి...




**జ్యోతి నగర్ మార్చ్ 12 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** అంతర్జాతీయ మహిళా పోరాటం దినం స్ఫూర్తితో దేశంలో మోడీ అనుసరిస్తున్న మతోన్మాద ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా ఎ,న్టి,పి,సి లో పి ఓ డబ్ల్యు ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కోడిపుంజుల లక్ష్మి మాట్లాడుతూ.... మహిళ హక్కుల కోసం అంతర్జాతీయ శ్రామిక మహిళ హక్కుల పోరాట దినంను స్ఫూర్తిగా తీసుకొని శ్రామిక మహిళలందరూ పోరాటాలకు సిద్ధపడాలని పిలుపును ఇచ్చారు. నేడు సమాజంలో అన్ని వర్గాల స్త్రీల పట్ల ఇంట బయట తీవ్ర వివక్షత,పురుష దురహంకార దాడులు కొనసాగుతూ పురుషాధిపత్యం రాజ్య మేలుతున్నది అని భారతదేశంతో సహా అన్ని దేశాలలో మతాలకు అతీతంగా ఇంటి లోపల ,ఇంటి బయట ఫ్యాక్టరీలలో, ఆఫీసులో, రైళ్లలో బస్సులలో, రోడ్డు పైన స్త్రీని ఒక వ్యాపార వస్తువుగా పెట్టుబడిదారి వ్యవస్థ సమాజం పరిగణిస్తున్నదని ఆమె అన్నారు .దేశంలో పేద దళిత ఆదివాసి మైనార్టీ.స్త్రీలపై దోపిడీ, అణిచివేత లైంగిక ,దాడులు , వరకట్న దురాచారాలు, ప్రేమ పేరుతో జరిగే దాడులు ,దౌర్జన్యాలు రోజు, రోజు పెరిగిపోతున్నాయాన్నారు. అన్నీరకాల హింసలకు వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. దోపిడీ అణిచివేతల మూలాలు వ్యక్తిగత ఆస్తి మరియు పితృస్వామ్య వ్యవస్థ ఏర్పడడం లోనే ఉన్నాయని, సనాతన ధర్మం పేరుతో మళ్ళీ వంచనకు గురించేస్తున్నారు అన్నారు. మహిళాలను మరింత అణిచివేతకు, దోపిడీకి గురించేయ్యడానికి మతోన్మాధులు కుట్రచేస్తురన్నారు అన్నారు. అందుకే స్త్రీ హక్కుల ఉద్యమం ,పితృస్వామ్యం రద్దు ,మరియు వ్యక్తిగత ఆస్తిరస్తు అనే జంట లక్ష్యాలను కలిగి ఉండి ఉద్యమాలను నిర్వహించవలసిన అవసరం ఎంతైనా ఉంది. వివిధ రంగాలలో పనిచేస్తున్న మహిళా కార్మికులకు భద్రతకై సమానత్వం కై మనువాదాన్ని,మతోన్మాదాన్ని పెంచి పోషిస్తూ బలోపేతం చేస్తు, కార్మిక ,రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడాలని. పి ఓ డబ్లు.ఈ సందర్భంగా పిలుపునిస్తోందని ఆమె పేర్కొన్నారు. మహిళలు హక్కల కోసం పోరాటం అవసరం ఉంది అన్నారు

ఈ కార్యక్రమంలో, ప్రగతిశీల మహిళా సంఘం నాయకురాలు స్వరూప, సంధ్య, స్వరూప,జయ,తదితరులు పాల్గొన్నారు.

# మహిళా శక్తి విధాన ఆవిష్కరణ కార్యక్రమానికి తరలి వెళ్లిన మహిళలు





**జనగామ జిల్లా/రఘునాదపల్లి,/( అక్షరం న్యూస్ ) మార్చి 12:** సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొనే గ్రామీణ, పట్టణ మహిళల ఆర్థిక, సామాజిక అభ్యున్నతి కోసం మంగళవారం జరిగే మహిళా శక్తి విధాన ఆవిష్కరణ కార్యక్రమానికి ఎంపిపి మేకల వరలక్ష్మి ఆధ్వర్యంలో రెండు బస్సులలో మహిళలు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఎంపిపి మేకల వరలక్ష్మితో పాటు మహిళలు నూతనంగా నిర్మించిన భువనగిరి వెంకటేశ్వర స్వామి ఆలయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఏకదాటిగా 20 సంవత్సరాల పాటు అధికారంలో కొనసాగాలని ప్రత్యేక పూజలు చేశారు.

కార్యక్రమంలో ఎంపిడివో శ్రీనివాసులు, ఐకెపి ఏపిఎం సారయ్య, డిసివో రాజేందర్ రెడ్డి, ఎంపిటీసీ పేర్నె ఉష, రీనావతి, యశోద, పద్మ, లక్ష్మి, రేణుక రాజమణి, రజిత, సోమలక్ష్మి, కవిత, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.